17-2Pg1exHMNWJQE.qxd:17-2Pg1exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-2-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 16 పేజీలు: 14 వెల: 6.50


హిందూ సమాజం ఐక్యంగా ఉండాలి: భగవత్ 5లో

అమెరికా మద్దతు లేకుంటే మనుగడ కష్టమే

# వచ్చేస్తోంది.. ఐపిఎల్ 2025



మార్చి 22 నుంచి మే 25దాకా 65 రోజుల్లో 74 మ్యాచ్‌లు

హైదరాబాద్‌లో ఏడు, వైజాగ్‌లో రెండు మ్యాచ్‌లు

షెడ్యూల్ విడుదల చేసిన ఐపిఎల్

**ముంబయి, ఫిబ్రవరి 16:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ 2025 18వ ఎడిషన్ పూర్తిస్థాయి షెడ్యూలు విడుదలచేసారు. మార్చి 22నుంచి మే 25వరకూ ఐపిఎల్ 2025 సీజన్ క్రికెట్ అభిమానులను అలరిస్తోంది. మొత్తం74 మ్యాచ్‌లు 65 రోజులపాటు జరుగుతాయని ఐపిఎల్ కమిటీ ప్రకటించింది. తొలిమ్యాచ్ మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కత్తా నైట్‌రైడర్, రాయల్ ఛాలెంజర్స్ మధ్య ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభం అవుతుంది. అలాగేమార్చి 23న ఉప్పల్ వేదికగా హైదరాబాద్ రాజస్థాన్ జట్లమధ్య పోరు ఉంటుంది. విశాఖలోని అంతర్జాతీయ క్రికెట్ మైదానానికి రెండు మ్యాచ్‌లు కేటాయిస్తూ ఐపిఎల్ కమిటీ నిర్ణయించింది. మార్చి 24న ఢిల్లీ, లక్నో, మార్చి 30న ఢిల్లీ హైదరాబాద్ జట్లమ్యాచ్‌లు ఈస్టేడియంలో జరుగుతాయి. కొత్తవేదికల్లోకూడా మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఐపిఎల్ 2025 సీజన్‌లో గతంలోవలే 10 వేదికల్లో జరుగుతాయి. అలాగే ఈసారి ఐపిఎల్ మ్యాచ్‌లకు >>2

# కొత్త బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం

- జలవనరుల శాఖనుంచి రూ. 26,977 కోట్ల ప్రతిపాదనలు
- కార్యాలయాల్లో ఫైళ్ల క్లియరెన్స్ వేగం పెంచాలి
- వాట్సప్ గవర్నెన్స్‌కు అన్ని శాఖల సహకారం అవసరం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** బడ్జెట్‌లో అన్నిరంగాలకు పూర్తి ప్రాధాన్యతను కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని దృష్టిలో ఉంచుకుని,రాష్ట్ర ఫైనాన్స్ పరిస్థితులను బేరీజు వేసుకుని నూతన ఆర్థిక ప్రణాళిక ఉంటుందన్నారు.ఆ మేరకు ఆయన మీడియాతో ఇష్టాగోష్టిలో వెల్లడించారు.బడ్జెట్‌లో నిధులు అధికంగా కేటాయించాలని జలవనరుల శాఖ నుంచి వత్తిడి ఉందన్నారు.పోలవరంతో సహా నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పనుల కోసం ఒత్తిడి పెరుగుతోంది. ఇందుకు సంబంధించి ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిల నుండి 1,785 పనులను తక్షణమే చేపట్టాలని కోరుతూ అధికారులకు లేఖలు అందినట్లు సమాచారం ఉందన్నారు.. వీటిని పూర్తి చేయడానికి రూ.26,977 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారన్నారు.

ఇటీవల ఈ ప్రతిపాదనలను జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి తమ దృష్టికి కూడా తీసుకుని వచ్చారన్నారు. అందువలన పూర్తిస్థాయిలో పరిశీలించేందుకు మంత్రుల కమిటీని వేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మంత్రులకు సహకరించేందుకు కార్యదర్శులతో మరో కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ కమిటీలు తమ దృష్టికి వచ్చిన వినతుల్లో తక్షణం చేయాల్సిన పనులు ఏమిటన్న అంశాన్ని పరిశీలించనున్నాయని తెలిపారు. జిల్లాలు, నియోజక వర్గాల ప్రాధాన్యతలో ఏ పనులు చేపట్టాలనేది కార్యదర్శుల కమిటీ సిఫార్సు చేస్తుందన్నారు. ప్రతిపాదనల్లో ఒంగోలు సిఇ పరిధిలో రెండు పనులకు రూ.40 కోట్లు అవసరం అవుతాయని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెకు(ఎన్ఎస్‌పి) కాలువల కింద 16 పనులకు రూ.94 కోట్లు, కర్నూలు సిఇ పరిధిలో 10 పనులకు రూ.4,997 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనలు ప్రభుత్వానికి అధికారులు సమర్పించారు.

మైనర్ ఇరిగేషన్(ఎంఐ) పరిధిలో 131 పనులకు రూ.3,764 కోట్లు, కృష్ణా డెల్టా సిస్టమ్స్ పరిధిలో 664 పనులకు రూ.6,405 కోట్లు, గోదావరి డెల్టా సిస్టమ్స్ పరిధిలో 867 పనులకు రూ.4,297 కోట్లు అవసరం ఉంటుందని ప్రతిపాదనలు ఇచ్చారు. నార్త్ కోస్ట్ పరిధిలో 16 పనులకు రూ.2.4 కోట్లు, కడప సిఇ పరిధిలో మూడు పనులకు రూ.41 కోట్లు, అనంతపురం పరిధిలో 20 పనులకు రూ.5,761 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనలు వచ్చాయి. తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలో 56 పనులకు రూ.1,571 కోట్లు మొత్తంగా రూ.26,977 కోట్లు అవసరం ఉంటుందన్నది అధికారులు అంచనా! ఆర్థికశాఖ మాత్రం తక్షణ అవసరాలకు మాత్రమే నిధులను సర్దుబాటు చేస్తామని చెప్పినట్లు సమాచారం.ఇదే విషయాన్ని సిఎం చంద్రబాబు పరోక్షంగా >>2

# దళితుల సంక్షేమమే లక్ష్యం

## వారి హక్కులు హరించిన గత ప్రభుత్వం

### దళిత యువకుని కిడ్నాప్ చేసిన వల్లభనేని సాక్ష్యాలతో దొరికాడు..

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోండి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** దళితుల సంక్షేమాన్ని గత ప్రభుత్వ విస్మరించడంతో పాటుగా,వారిపై అక్రమదాడులు చేయించిందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మాజీ సిఎం జగన్ దళితులపట్ల నిర్లక్ష్యంతో వ్యవహరించారన్నారు.అరాచకాలను ప్రశ్నించిన, దళితులపై జగన్ పార్టీ నాయకులు అక్రమ కేసులు పెట్టి, చట్టవిరుద్ధంగా వారిపై దాడులు చేసారన్నారు. అక్కడితో ఆగకుండా వారిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేసారన్నారు. దళితుల హక్కుల గురించి, సంక్షేమగురించి మాట్లాడే హక్కు జగన్‌కు ఎక్కడిదన్నారు. వల్లభనేని వంశీ ఒక దళిత యువకుడిని కిడ్నాప్ చేసి,చిత్రహింసలకు గురిచేసాడన్నారు.ఈ ఘటనలో వంశీకి అండగా జగన్ నిలవడం పలు అనుమానాలకు ఆస్కారం ఇస్తుందన్నారు. పక్కా సాక్షాలతో వంశీ దొరికాడని దీనికి జగన్ ఏం బదులు చెబుతాడన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో సిఎం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కార్యకర్తల సంక్షేమంపై ప్రధానంగా చర్చించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు.

ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికే పెనుముప్పు అని సిఎం పునరుద్ఘాటించారు.. రాష్ట్రంలో గత 5 ఏళ్ల ప్రజాస్వామ్యం ఖూనీ చేసిన వారు ఇప్పుడు కొత్త దారులు వెతుక్కుంటున్నారని అన్నారు. ఒక అబద్ధాన్ని పదే పదేచెప్పి నిజమని నమ్మించాలన్నది వారి తాపత్రయమని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు వారు వెనుకాడరని స్పష్టం చేసారు.

నా దళితులు నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలని వెల్లడించారు. ఆటవిక రాజ్యంలోనే దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరుగుతాయని మనది ప్రజాస్వామ్యం, ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సమర్థంగా నడుస్తుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్ని సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ మెజారిటీతో ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌లను గెలిపించాలని తెలిపారు. పార్టీ కార్యకర్తల సంక్షేమంపై సిఎం ఆరా తీశారు. ఇప్పటి వరకూ కార్యకర్తల సంక్షేమానికి ఎంత ఖర్చు పెట్టిందీ, చెల్లించాల్సినవి ఇంకెన్ని ఉన్నాయనే అంశాలను చర్చించారు.

బిసిలపై దాడులు, హత్యలు చేసిన వారిపై విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ అంశాన్ని తమ మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. సబ్ కమిటీ నివేదిక రాగానే బిసి రక్షణ చట్టాన్ని అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 2014- 19 మధ్య నాటి టిడిపి ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13కాపు భవనాలను మంజూరు >>2



18 మంది మృతికి కారణమైన న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లోని తొక్కిసలాట దృశ్యం - '5' లో

# న్యూఢిల్లీ ఘటనతో.. యుపి, బీహార్, ఎంపి రైల్వే స్టేషన్లకు అలర్ట్

## రద్దీ క్రమబద్ధీకరణకు చర్యలు

**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 16:** మహాకుంభ్‌మేళాకు వచ్చేభక్తుల తొక్కిసలాటతో 18 మంది మృతిచెందిన సంఘటనతో యూపిలోని మహాకుంభ్ నగర్‌కు వచ్చేయాత్రీకుల భద్రతకు రైల్వేశాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. మహాకుంభ్ నగర్‌కు వచ్చే యాత్రీకుల వాహనాలను దూరప్రాంతాల్లోనే నిలిపివేస్తున్నారు. బలసాన్, బైర్వానా, సోట్టియాగ్, దర్భంగాల సమీపంలో భారీరద్దీ ఏర్పడింది. 15 నిమిషాల జర్నీకి మూడు గంటలుపడుతోంది. మహాకుంభ్‌కు వచ్చే మధ్యప్రదేశ్ రేవా వాహనాలు ప్రయాగరాజ్‌కు వస్తున్నవి కూడా 24 గంటల సమయం పడుతోంది. ఇదిలా ఉంటే న్యూఢిల్లీ స్టేషన్‌లో >>2



కృష్ణవేణి నాటి చిత్రం ఇప్పటి చిత్రం

# అలనాటి మేటినటి కృష్ణవేణి కన్నుమూత

**తడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలుగు ప్రజల ఆరాధ్యదైవం నందమూరి తారకరామారావుకు మొట్టమొదటి పారితోషికం తన చేతులు మీదుగా అందించిన చిత్తజల్లు కృష్ణవేణి శత వసంతాలు పూర్తి చేసుకున్న తర్వాత ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో వయోభారంతో >>2

# వస్త్ర ఎగుమతుల లక్ష్యం రూ.9 లక్షల కోట్లు

## భారత్ టెక్స్ సభలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** వస్త్రపరిశ్రమ ఎగుమతులు పెంచడమే లక్ష్యంగా కేంద్రం కార్యాచరణ అమలు చేస్తోందని, ఈరంగంలో వార్షిక ఎగుమతులను 2030 కంటే ముందే రూ.9 లక్షల కోట్ల లక్ష్యం సాధించగలమని ప్రధాని నరేంద్రమోడీ ధీమా వ్యక్తంచేసారు. రాజధానిలో ఈనెల 14నుంచి 17వరకూ జరుగుతున్న భారత్ టెక్స్ కార్యక్రమంలో ఆయన ఆదివారం పాల్గొని మాట్లాడారు. టెక్స్‌టైల్స్ రంగానికి బ్యాంకులు సహకారం అందించాలని దీనివల్ల ఉపాధి పెంచేందుకు సహకరించాలనికోరారు. ప్రపంచంలోనే ఆరో అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా >>2

# 'నెయ్యి' టెండర్లలో 'రింగ్ మాస్టర్'లు ఎవరు?

## ఇద్దరు ముఖ్యులకు నోటీసులు జారీ

### కేసు నేడు కొత్తమలుపు తిరిగే అవకాశం, మరికొందరు అరెస్టు?



**తిరుమల, ఫిబ్రవరి 16ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారిలడ్డూల తయారీకి అవసరమైన నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకుని చివరకు కల్తీనెయ్యి పంపిన కేసు విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కల్తీనెయ్యి పాపంలో ఎవరున్నారనే అంశంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టిన సిబిఐ సిట్ అధికారులు ఇప్పటికే పాత్రధారులైన ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తర ప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒ అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలను అరెస్టుచేయడం, ఐదురోజులు కస్టడీకి తీసుకోవడం తెలిసిందే.వీరిని తిరుపతి అలిపిరిలోని పాత ఎస్వీబిసి కార్యాలయం ప్రాంగణం భవనంలోని పైఅంతస్థులో ప్రత్యేక గదుల్లో ఉంచి వేర్వేరుగా సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురలీరాంభా ప్రశ్నలతో కూడిన విచారణ చేపట్టారు. విచారణలో చాలావరకు పొంతనలేని సమాధానాలు ఇవ్వడం, తమకు గుర్తులేదు, అప్పట్లో ఎవరో చెప్పారు, మేం నెయ్యిపంపాము అనే వివరాలు ఇవ్వడంతో సిబిఐ సిట్ అధికారులు ఖంగుతినే పరిస్థితి నెలకొంది. >>2

# వేసవిలో విద్యుత్ కోతలుండవు..

## - సిఎస్ విజయానంద్

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ దృష్ట్యా నాణ్యమైన కరెంటు సరఫరా అందించేందుకు కలిసికట్టుగా చర్యలు చేపట్టాలని విద్యుత్ సంస్థలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. విద్యుత్ సంస్థల అధికారులతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించారు. వేసవికాలంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 13,700 మెగావాట్లకు చేరుకోనుందని, రోజువారీ డిమాండ్ 260 మిలియన్ యూనిట్లు (ఎంయు) పెరుగుతుం దన్నారు. దీనిని అందుకునేందుకు జెన్‌కో ప్రధానపాత్రపోషించాలని చెప్పారు. బొగ్గు కొనుగోలు, రవాణా విషయంలో >>2





మీ బ్యాంక్‌లో 10 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నుండి క్లెయిమ్ చేయకుండా పడి ఉన్న మీ డబ్బుని మళ్ళీ ఉపయోగపరచుకోండి.

UDGAM లో దాన్ని కనుగొని బ్యాంక్ నుండి దాన్ని ఎలా పొందాలో తెలుసుకోండి.

- UDGAM పోర్టల్‌పై నమోదు చేసుకోండి.
- ఖాతాదారుని పేరు, బ్యాంక్(ల) పేరు మరియు జన్మదినం, ప్యాన్ కార్డ్ మొదలైనటువంటి వివరాలను ఉపయోగించి వెతకండి.

UDGAM అనేది ఒక అన్వేషణ సౌకర్యం మాత్రమే. క్లెయిమ్ చేయబడని డిపాజిట్లను ఆయా బ్యాంక్(ల) నుండే క్లెయిమ్ చేసుకోవలసి ఉంటుంది.

ఆర్‌బీఐ అంటుంది... విషయాలు తెలుసుకోండి, జాగరూకంగా ఉండండి!

UDGAM పోర్టల్‌పై బ్యాంక్‌ల జాబితా లభిస్తుంది.

మరిన్ని వివరాల కొరకు https://rbikehtahai.rbi.org.in/ud సందర్శించండి
ఈ సందేశంపై అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకి వ్రాయండి

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

17-2pg2exHMNWJQE.qxd:17-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:04 AM Page 1





ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద ఆదివారం అత్యధికంగా పుణ్యస్నానాలకు వచ్చిన భక్తులు

# వేసవిలో విద్యుత్ కోతలుండవు..

>> ప్రభుత్వం జెన్‌కోకు పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రిడ్ డిమాండ్‌లో 5053 శాతం వరకు విద్యుత్ సరఫరా చేయడంలో జెన్‌కో చేసిన నిరంతర కృషిని విజయానంద్ ప్రశంసించారు. అదనంగా స్వాప్ ఒప్పందాలు, ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్లు, స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్ల ద్వారా అవసరమైన విద్యుత్‌ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రానున్న ఆరేళ్లలో పునరుత్పాదక విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని సాధించేందుకు రాష్ట్రం ప్రణాళికలు రూపొందించిందని వెల్లడించారు. రూ.85,727 కోట్ల విలువైన పర్యావరణ అనుకూల విద్యుత్ ప్రాజెక్టులు ఇప్పటికే ఆమోదించబడ్డాయని పేర్కొన్నారు. వీటిలో 1,376 మెగావాట్ల సోలార్, విండ్ ప్రాజెక్టులు, మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్, 11,000 టన్నుల బయోగ్యాస్ ఉత్పత్తి కూడా ఉందన్నారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) పథకం కింద 1000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్‌ను మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆర్‌డిఎస్‌ఎస్‌లో భాగంగా ఎపిఇపిడిసిఎల్, ఎపిసిపిడిసిఎల్ పరిధిలో ఏర్పాటుచేసిన స్మార్ట్ మీటర్లను నేషనల్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్‌తో అనుసంధానించాలని అధికారులకు సూచించారు. పిఎం సూర్యఘర్ కింద 9,702 రూఫ్‌టాప్ సోలార్‌ప్లాంట్లు అమలయ్యాయని తెలిపారు. పిఎం కుసుమ్ పథకంలో భాగంగా లక్ష సోలార్ పంపుసెట్లు రాష్ట్రానికి మంజూరయ్యాయని, వీటిని వేగవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టులను నిర్ణీత గడువులోపు పూర్తిచేసి రాష్ట్రాన్ని క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెన్‌కో ఎండి కెవిఎన్ చక్రధర్ బాబు,ట్రాన్స్‌కో జెఎండి కీర్తి చేకూరి, డిస్కంల సిఎండిలు ఐ పృధ్వితేజ్, ఎకెవి భాస్కర్, కె సంతోషరావు, ఇంధన శాఖ డిప్యూటీసెక్రటరీ బిఏపి కుమార్ రెడ్డి నెడ్‌క్యాప్ ఎండి ఎం కమలాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర ఎగుమతుల లక్ష్యం రూ.9 లక్షల కోట్లు

>>ఉన్న భారత్ గత ఏడాది ఏడుశాతం వృద్ధినమోదు చేసిందన్నారు. ప్రస్తుతం రూ.3 లక్షల కోట్లుగా వార్షిక ఎగుమతుల్ని 2030నాటికి రూ.9 లక్షలకోట్లకు పెంచడమే టార్గెట్‌గా పెట్టుకున్నట్లు తెలిపారు. భారత్ టెక్స్ 2025లో 120కిపైగా దేశాలు పాల్గొంటున్నాయని ప్రధాని అన్నారు. భారత్ హైగ్రేడ్ కార్బన్ ఫైబర్ తయారీ దశలో ముందుకు సాగుతోందని వస్త్రరంగంలో నైపుణ్యం కలిగినప్రతిభావంతులను తయారు చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక వస్త్రరంగంపై దృష్టిపెట్టామన్నారు. ప్రధాన పత్తిరకాల ఉత్పాదకతను పెంచేందుకు కేంద్రం రూ.500 కోట్లతో కాటన్‌మిషన్‌ను ప్రకటించింది. అంతేకాకుండా 2025-26 బడ్జెట్‌లో జౌళి మంత్రిత్వశాఖకు కేంద్ర బడ్జెట్‌లో రూ.5272 కోట్లు కేటాయించింది. గతార్థిక సంవత్సరంతోపోలిస్తే ఇది 19శాతం అధికం అని ప్రధాని వెల్లడించారు.

# అన్ని రంగాలకు ప్రాధాన్యం

>> ప్రస్తావించారు.సిఎం చంద్రబాబు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కొత్త ప్రతిపాదనలు ఏవీ పంపొద్దని ఆర్థికశాఖ అధికారులు స్పష్టం చేసినట్లు తెలిసింది.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆర్థికేతర హామీలు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించామన్నారు.ఏ పనులను నిధులు లేవని పనులు ఆపవద్దని చెప్పామన్నారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టడానికి అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఉగాది రోజున పీ4 విధానాన్ని ప్రారంభిస్తామని సిఎం తెలిపారు.ఒక పౌరుడు ఒక ఆలయానికి వెళ్లాలనుకుంటే వాట్సప్‌లోనే ఆలయంలో దర్శనం, ఆర్జిత సేవలు పొందడం, వసతి పొందడం, రవాణా అన్నీ కూడా వాట్సప్‌లో అనుసంధానమవ్వాలన్నారు.
ఇవన్నీ చేయాలంటే ఆయా శాఖలు తమ ఐటీ విభాగాలను సాంకేతికంగా మెరుగుపరచుకుని తమకు తగిన సహకారం అందివ్వాలని సూచించారు. అందరి భాగస్వామ్యం, సహకారంతోనే దీన్ని విజయవంతం చేయగలుగుతామన్నారు. వాట్సప్ ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయాలంటే ఆయా శాఖల సహకారం చాలా అవసరమన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చాలా కీలక ప్రక్రియ అన్నారు. అధికారులు తమ శాఖల్లో ఈ దిశగా సాంకేతికపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వంలో అన్ని సేవలు ఆన్‌లైన్ చేయాలన్నదే తమ ఆశయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.రేషన్ కార్డుల మొదలు అన్నీ కూడా ప్రజలకు చాలా సులభంగా ఆన్‌లైన్‌లోనే అందించే దిశగా దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.
ఇక ఈఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సు ప్రక్రియ కూడా వేగవంతం చేయాలని సిఎం చంద్రబాబు ఉన్నత అధికారులను వర్చువల్‌గా ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఈఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలని సిఎం అన్నారు. ఫైళ్లు ఎక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనే దానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకుని, ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్ల త్వరితగతిన పరిష్కారం చేయాలని సూచించారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను 6 నెలలు, సంవత్సరం వరకు ఉంచుకుంటున్నారని ఇది సరైన పద్దతి కాదన్నారు.

# దళితుల సంక్షేమమే లక్ష్యం

>> చేసిందని అందులో 5 భవనాల నిర్మాణాలను ప్రారంభించామని మిగిలిన వాటిని గత ప్రభుత్వం నిలిపేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసిందని తెలిపారు. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు సిఎంకు వివరించారు.
నిర్మాణంలో ఉన్న 42 కాపు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు. బిసి విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని సిఎం అన్నారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో 13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో 6 వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

**బిల్లులు చెల్లించాలని ఆదేశం:**

విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించలేదని, 18 కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా ఈ ప్రక్రియ మార్చి 3వ వారం నాటికి పూర్తవ్వాలన్నారు.
పెండింగ్‌లో ఉన్న ట్యూటర్ల గౌరవ వేతనానికి సంబంధించి 485 హాస్టళ్లలో 2024 మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన 2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న 2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి 4.35 కోట్లు చెల్లించాలని సీఎం ఆదేశించారు.శాసనమండలి ఎన్నికల్లో పార్టీ అభ్యర్దులు అత్యధిక మేజార్టీలతో గెలిచేందుకు ఆయా నియోజకవర్గాల పరిధిలో మంత్రులు,ఎంపీలు,ఎంఎల్ఏలు సంఘటితంగా కృషి చేయాలన్నారు.మనం అధికారంలోకి వచ్చిన తరువాత ఎలాంటి పాలన అందిస్తున్నామనేందుకు ఈ ఎన్నికలు తార్కాణమన్నారు.



ఆదివారం డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్‌ను సత్కరిస్తున్న నటుడు రాజేంద్రప్రసాద్

# డిప్యూటీ సిఎం పవన్‌తో రాజేంద్రప్రసాద్ భేటీ

**విజయవాడ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఈ రోజు మధ్యాహ్నం మార్యదపూర్వకంగా భేటీ అయ్యారు. మంగళగిరి లోని క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ పవన్‌కల్యాణ్‌ను సత్కరించారు.పవన్ కల్యాణ్ ఈ స్థాయికి రావడానికి పట్టుదలతో చేసిన కృషిని రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.ఆరంభం ఎప్పుడు అనుకూలరీతిలో ఉండదు. అలవాటైతే అన్ని సానుకూల మవుతాయి,ఈ విషయంతో విశ్వసించి ఉప ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం అన్నగా సంతోషంగా ఉందన్నారు. ఆయనకు తన ఆశీస్సులు అందించారు. రాజేంద్రప్రసాద్ వంటి మంచి నటులు, మానవత్వం ఉన్న వ్యక్తి స్వయంగా తన వద్దకువచ్చి అభినందించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.తమది అన్నదమ్ముల సంబంధమన్నారు.రాజేంద్రప్రసాద్ బోళాతనమంటే తన కిష్టమన్నారు.ఈ భేటీ అనంతరం రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ తాను పవన్‌ను మర్యాదపూర్వకంగా కలిసానన్నారు. ఎంతో గౌరవంగా తనను ఆహ్వానించి, సత్కరించారన్నారు.

# 'రింగ్ మాస్టర్'లు ఎవరు?

>> కస్టడీలో మూడవరోజు ఆదివారం ఉదయంనుండి కూడా కల్తీనెయ్యిలో పాత్రధారులుగా ఉన్న నిందితులనుండి సమాధానాలు రాబట్టి సూత్రధారులు ఎవరనేది దాదాపుగా కొలిక్కివచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పుడు అసలు ఈ మూడు డైరీలకు నెయ్యిసరఫరాకు టెండర్లు ఇప్పించింది ఎవరు, ఎక్కడ నుండి నెయ్యి సరఫరా చేసేలా ట్యాంకర్లు పంపారు, అసలు సామర్థ్యం లేకపోయినా ఎందుకు అనుమతించారు అనేది ఇద్దరు ప్రధాన ముఖ్యులను సిబిఐ సిట్ అధికారులు నోటీసులు ఇచ్చి విచారణ చేయడానికి సిద్ధమయ్యారు. రేపు (సోమవారం)ఈ విచారణలో మరింత కీలక మలుపుతిరిగే సూచనలు కనిపిస్తున్నాయి. గతంలో టిటిడిలో కీలకంగా వ్యవహరించిన అధికారితోబాటు తమిళనాడుకు చెందిన గత పాలకమండలిలో కీలకమైన ముఖ్యుడిని విచారణ చేయడానికి సిద్ధమవుతున్నారు. వీరి విచారణ సమయంలోనే కారకులైన ఇంకొందరిని నేరుగా అరెస్టుచేసే అనూహ్య పరిణామాలు, కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యిసరఫరా చేశారని గతంలోనే తీవ్రసంచలనం రేకెత్తించింది. ఈ కేసులో సిబిఐ విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

**అంతా ఒకటే సమాధానం:**

సిబిఐ సిట్ అధికారుల కస్టడీలో ఉన్న నలుగురు నిందితులు సిబిఐ సిట్ అధికారుల ప్రశ్నలకు ఒకటే సమాధానం చెబుతున్నారనేది మరింత విస్తుబోయే అంశం. అసలు తొలిరోజుల్లో టెండర్లు వేయాలని ఎవరు చెప్పారు?ఆ డైరీలకు నెయ్యిసరఫరా చేసే అర్హత లేకున్నా టిటిడికి అవసరమైన పెద్దమొత్తంలో నెయ్యి సరఫరా చేస్తామని ఎలా ఒప్పుకున్నారనే ప్రశ్నలకు సమాధానాలు రాకపోగా ఇద్దరు కీలకంగా సహకరించారనేది సిబిఐ సిట్‌కు తెలిసిన సమాచారం. ఒక దశలో తాము నెయ్యిసరఫరానే చేయలేదనే సమాధానాలు నిందితులు వెల్లడించడం మరింత ఆశ్చర్యం కలిగించింది. కల్తీనెయ్యి విచారణలో ఇప్పటికే ఇద్దరు కీలకంగా సూత్రధారులుగా వ్యవహరించారని సిబిఐ సిట్ నిర్ధారణకు వచ్చేసింది. విచారణలో మరింతముందుకు వెళ్ళేందుకు స్థానిక పోలీసు అధికారుల సహకారం తీసుకుంటుంది. టిటిడి మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ళ విభాగంలో ,పోటు,విజిలెన్స్‌కు సంబంధించి 12మంది అధికారులు ప్రమేయం ఉందని సిట్ గుర్తించింది. ఈనెలాఖరుకు టిటిడిలో నెయ్యి సరఫరా టెండర్లు, కల్తీనెయ్యి బాగోతం ఒక కొలిక్కి రావచ్చని తెలుస్తోంది. ఈదశలోనే నిందితుల తరపున న్యాయవాదులు బెయిల్ మూవ్‌చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారనేది అర్థమవుతోంది. పలువురు స్థానిక న్యాయవాదులతోబాటు చెన్నై నుండి కూడా న్యాయవాదులు తిరుపతికి చేరుకుని సిబిఐ సిట్ అధికారులను కలసి ఎఫ్ఐఆర్ కాపీలు, ఎలాంటి సెక్షన్లుపెట్టారనే వివరాలుతెలుసుకునే ప్రయత్నంచేస్తున్నారు. 18వతేదీ కస్టడీముగించి నిందితులను కోర్టులో హాజరుపరిచే సమయంలో బెయిల్ పిటిషన్లు ముందుకు తీసుకెళ్లాలనేది వారి మాటల్లో తెలుస్తోంది.

# వచ్చేస్తోంది.. ఐపిఎల్ 2025

>> కొత్తవేదికలు కూడా అనుమతించారు. అహ్మదాబాద్, ముంబయి, చెన్నై, బెంగళూరు, లక్నో,ముల్లన్‌పూర్, ఢిల్లీ,జైపూర్, కోల్‌కత్తా, హైదరాబాద్, గువాహతి, ధర్మశాలల్లో జరుగుతాయి.రాజస్థాన్ గువాహతిని రెండో హోంగ్రౌండ్‌గా ఎంపికచేసుకుంది. మార్చి 26,30తేదీల్లో అక్కడ రెండు మ్యాచ్‌లు జరుగుతాయి. రాజస్థాన్ జట్టు, కోల్‌కత్తానైట్‌రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లో మ్యాచ్‌లున్నాయి.పంజాబ్‌కింగ్స్ తన మూడు మ్యాచ్‌లను ధర్మశాలలో ఆడుతోంది.మిగిలిన హోంమ్యాయచ్‌లు పంజాబ్‌లోని ముల్లన్‌పూర్‌లో జరుగుతాయి. మార్చి 22వ తేదీ కోల్‌కత్తా, ఆర్సీబీ జట్లు కోల్‌కత్తాలో తొలిమ్యాచ్ ప్రారంభిస్తే 23వ తేదీ సన్‌రైజర్స్ హైదరాబాద్ రాజస్థాన్ రాయల్స్ జట్లుహైదరాబాద్‌లో తలపడతాయి. 23వ తేదీ చెన్నై సూపర్‌కింగ్స్,ముంబయి ఇండియన్స్ మ్యాచ్ చెన్నైలోను, 24వ తేదీ ఢిల్లీ కేపిటల్స్ వర్సస్ లక్నో సూపర్‌జెయింట్స్ విశాఖలోను, 25వ తేదీ గుజరాత్ టైటాన్స్ పంజాబ్‌కింగ్స్ జట్లు అహ్మదాబాద్‌లోను పోటీపడతాయి. మార్చి 26వతేదీ రాజస్థాన్ రాయల్స్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ గువాహతిలోను, 27వ తేదీ సన్‌రైజర్స్ హైదరాబాద్, ఎల్ఎస్జీజట్లు హైదరాబాద్‌లోను, 28వతేదీ సీఎస్కే, ఆర్సీబీ జట్లు చెన్నైలోను 29వ తేదీ గుజరాత్ టైటాన్స్ ముంబయి ఇండియన్స్ జట్లు అహ్మదాబాద్‌లతోను, 30వ తేదీ ఢిల్లీకేపిటల్స్, సన్‌రైజర్స్ జట్లు విశాఖలోను అదేరోజు రాజస్థాన్ రాయల్స్,సీఎస్కే జట్లు గువాహతిలోను 31వ తేదీ ముంబయి ఇండియన్స్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌జట్లు ముంబయిలోను పోటీపడతాయి.
ఏప్రిల్ ఒకటవ తేదీ ఎల్ఎస్జీ జట్టు పంజాబ్‌కింగ్స్‌తో లక్నోలోను, రెండోతేదీ ఆర్సీబీ, గుజరాత్‌టైటాన్స్ జట్టు కోల్‌కత్తాలోను,4వ తేదీ లక్నో జట్టు ముంబయి ఇండియన్స్‌తో లక్నోలోను, ఐదో తేదీ సీఎస్కే, ఢిల్లీకేపిటల్స్ జట్లు చెన్నైలోను, ఐదోతేదీ పంజాబ్‌కింగ్స్ రాజస్థాన్ రాయల్స్ న్యూచండీఘర్‌లోను, ఏప్రిల్ ఆరో తేదీ సన్‌రైజర్స్ గుజరాత్ టైటాన్స్ హైదరాబాద్‌లోను, ఏడోతేదీ ముంబయి ఇండియన్స్, ఆర్సీబీ జట్లు ముంబయిలోను, 8వ తేదీ పంజాబ్‌కింగ్స్, సీఎస్కే జట్లు న్యూచండీఘర్‌లోనూ, తొమ్మిదో తేదీ గుజారత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ అహ్మదాబాద్‌లోను, ఏప్రిల్ పదోతేదీ ఆర్సీబీ, ఢిల్లీ కేపిటల్స్ జట్లు బెంగళూరులోను తలపడతాయని ఐపిఎల్‌కమిటీ ప్రకటించింది. అలాగే ఏప్రిల్ 11వ తేదీ సీఎస్కే, కెకెఆర్ జట్లు చెన్నైలోను12వ తేదీ ఎల్ఎస్జీ గుజరాత్ టైటాన్స్ జట్లు లక్నోలోను, అదేరోజు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు హైదరాబాద్‌లోను తలపడతాయి. 13వ తేదీ రాజస్థాన్ రాయల్స్, ఆర్సీబీతో జైపూర్, 13వ తేదీనే ఢిల్లీకేపిటల్స్ ముంబయి ఇండియన్స్ జట్లు ఢిల్లీలోను, 14వ తేదీ ఎల్ఎస్జీ జట్టుసీఎస్కేతో లక్నోలోను తలపడతాయి. అలాగే 31వ తేదీ పంజాబ్‌కింగ్స్ కెకెఆర్ జట్టుతో న్యూఛండీఘర్, 16వ తేదీ ఢిల్లీకేపిటల్‌స రాజస్థాన్ రాయల్స్ ఢిల్లీలోను, 17వ తేదీ ముంబయి ఇండియన్స, సన్‌రైజర్స్ హైదరాబాద్ ముంబయిలోను 18వ తేదీ ఆర్సీబీజట్లు పంజాబ్ కింగ్స్‌తో బెంగలూరులోను, 19వ తేదీ గుజరాత్ టైటాన్స్ ఢిల్లీకేపిటల్స్ జట్టు అహ్మదాబాద్‌లోను తలపడతాయి. అదేరోజు రెండోమ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్, ఎల్ఎస్జీ జట్టుతోజైపూర్‌లోను, 20వ తేదీ పంజాబ్‌కింగ్స్, ఆర్సీబీజట్టు న్యూఛండీఘర్, 20వ తేదీ ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌జట్టు ముంబయిలోను తలపడతాయి. అలాగే 21వ తేదీ కెకెఆర్ జట్టు గుజరాత్‌టైటాన్స్‌తో కోల్‌కత్తాలోను, 22వ తేదీ ఎల్ఎస్జీ జట్టు ఢిల్లీకేపిటల్స్‌తో లక్నోలోను, 23వ తేదీ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ముంబయి ఇండియన్స్‌తో హైదరాబాద్‌లోను, 24వ తేదీ ఆర్సీబీజట్టు రాజస్థాన్ రాయల్స్‌తో బెంగళూరులోను తలపడతాయి. 25వ తేదీ సీఎస్కేజట్టు సన్ రైజర్స్‌తో చెన్నైలోను, 26వ తేదీ కెకెఆర్‌జట్టు పంజాబ్‌కింగ్స్‌తో కోల్‌కత్తాలోను, 27వ తేదీ ముంబయి ఇండియన్స్ ఎల్ఎస్జీ జట్టుతో ముంబయిలోను, 27వ తదీనే ఢిల్లీకేపిటల్స్,ఆర్సీబీ ఢిల్లీలోను, 28వ తేదీ రాజస్థాన్ రాయల్స్, గుజరాత్‌టైటాన్స్ జట్టు జైపూర్‌లోను, 29వ తేదీ ఢిల్లీకేపిటల్స్, కెకెఆర్‌జట్టుతో ఢిల్లీలోను, 30వ తేదీ సీఎస్కే జట్టు పంజాబ్‌కింగ్స్‌తో చెన్నైలోను మ్యాచ్‌లు ఆడతాయని ఐపిఎల్ బోర్డుప్రకటించింది. ఇక మే ఒకటవ తేదీ రాజస్థాన్ రాయల్స్ ముంబయి ఇండియన్స్‌మధ్య జైపూర్‌లోను, 2వతేదీ గుజరాత్ టైటాన్స్ సన్‌రైజర్స్ జట్టుమధ్య అహ్మదాబాద్‌లోను, 3వ తేదీ ఆర్సీబీ జట్టు చెన్నై సూపర్‌కింగ్స్‌తో బెంగళూరులోను,4వ తేదీ కెకెఆర్‌జట్టు రాజస్థాన్ రాయల్స్‌తో కోల్‌కత్తాలోను, అదేరోజు పంజాబ్‌కింగ్స్ ఎల్ఎస్జీజట్టు ధర్మశాల లోను, ఐదో తేదీ సన్‌రైజర్స్ ఢిల్లీకేపిటల్స్ జట్లు హైదరాబాద్‌లోను తలపడతాయి. ఇకమే ఆరవ తేదీ ముంబయి ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్ జట్లమధ్య ముంబయిలోను, ఏడోతేదీ బుధవారం కెకెఆర్‌జట్టు సీఎస్కేజట్టుతో కోల్‌కత్తా లోను, 8వ తేదీ పంజాబ్‌కింగ్స్ ఢిల్లీకేపిటల్స్‌తో ధర్మశాలలోను, 9వ తేదీ ఎల్ఎస్జీజట్టు ఆర్సీబీజట్టుతో లక్నోలోను, 10వ తేదీ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో హైదరాబాద్‌లోను తలపడతాయి. ఇక మే 11వ తేదీ ఢిల్లీకేపిటల్స్ వర్సెస్ గుజరాత్‌టైటాన్స్ ఢిల్లీలోను, 12వ తేదీ సీఎస్కేజట్టు రాజస్థాన్‌రాయల్స్‌తో చెన్నైలోను, 13వతేదీ ఆర్సీబీజట్టు సన్‌రైజర్స్ బెంగళూరు తోను, 14వ తేదీ బుధవారం గుజరాత్‌టైటాన్స్ ఎల్ఎస్జీ జట్టతో అహ్మదాబాద్ లోను 15వ తేదీ ముంబయి ఇండియన్స్ ఢిల్లీకేపిటల్స్‌జట్లు ముంబయిలోను, 16వ తేదీ రాజస్థాన్‌రాయల్స్, పంజాబ్‌కింగ్స్ జట్లు జైపూర్‌లోను పోటీపడ తాయి. ఇక 17వ తేదీ ఆర్సీబీ కెకెఆర్‌జట్లు బెంగళూరులోను, 18వ తేదీ గుజరాత్ టైటాన్స్, సీఎస్కేజట్లు అహ్మదాబాద్‌లోను, అదేరోజు రాత్రి మ్యాచ్‌లో ఎల్ఎస్జీజట్టు సన్‌రైజర్స్‌తో లక్నోలోను తలపడతాయి. ఇక మే 20వ తేదీ క్వాలిఫయర్ వన్ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు హైదరాబాద్‌లోను, 21వ తేదీ బుధవారం ఎలిమినేటర్ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు హైదరాబాద్‌లోనే జరుగుతుంది. ఇక మే 23వ తేదీ క్వాలిఫయర్2 మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు కోల్‌కత్తాలోను, మే 25వ తేదీ ఫైనల్ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు కోల్‌కత్తాలోనుజరుగుతాయని ఐపిఎల్‌కమిటీ ప్రకటించింది.

## రైల్వే స్టేషన్లకు అలర్ట్

>> జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో ఉంచుకుని మధ్యప్రదేశ్,యూపీల్లోని ఇతర ప్రాంతాల రైల్వేస్టేషన్లను అప్రమత్తంచేసారు. దీనితో ఎప్పటికప్పుడు ప్రయాణీకుల రద్దీని క్రమబద్ధీకరించాలని అదనపురైళ్లలో వారిని వెంటనే గమ్యస్థానాలకు పంపించేయాలనిరైల్వే ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేసారు. ఈ తొక్కిసలాటను తగ్గించేందుకు న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌నుంచి మరో అదనపు ప్రత్యేకరైళ్లు నాలుగింటిని అప్పటికప్పుడు ఏర్పాటుచేసినట్లు రైల్వేశాఖప్రకటించింది. అనౌన్స్ మెంట్ ఒకనెంబరు, ప్లాట్‌ఫామ్‌పై మరో నెంబరుతో ఉన్న రైళ్లు ఆగడం వల్లనే ప్రయాణీకులు గందరగోళానికి గురయ్యారు. రైల్వేశాఖ నిర్లక్ష్యం వల్లనే భారీ ప్రమాదం సంభవించిందని ఇప్పటికీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# కృష్ణవేణి కన్నుమూత

>> మృతిచెందారు. ఎన్టీఆర్ వంటి మహానటుడు, మహానేతను మనదేశం చిత్రం ద్వారా తెరంగేట్రం చేయించిన ఘనత ఆమెది. ఆ సినిమాలో పోలీసు ఇన్‌స్పెక్టర్ వేషం వేసిన రామారావుకు 250 రూపాయల పారితోషికం ఆమె అందించారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఏ రంగంలో చూసుకున్నా ప్రస్తుతం 101 సంవత్సరాలుగా జీవించిన వారు కృష్ణవేణి మాత్రమే. మీర్జాపురం మహారాజు మేకా వెంకట్రామయ్య అప్పారావు బహద్దూర్‌ను ఆమె వివాహం చేసుకున్నారు. మీర్జాపురం రాజుగా ఆయన అప్పటికే చెన్నైలో తెలుగు సినిమాల నిర్మాతగా పేరు పొంది ఉన్నారు. కృష్ణా జిల్లా నూజివీడుకు చెందిన రాజావారు రాజమండ్రికి చెందిన కృష్ణవేణిని వివాహం చేసుకున్నారు. కృష్ణవేణి తొలితరం కథానాయికలలో ముందు వరుసలో ఉన్న ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి. అనసూయ (1936) అనే చిత్రంలో బాలనటిగా ప్రవేశించిన ఆమె క్రమంగా కథానాయిక పాత్రలకు ఎదిగారు. 1939లోనే మీర్జాపురం రాజా నిర్మించిన మహానందలో నటిస్తూ ప్రేమపెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాత అప్పటి సూపర్‌హిట్ చిత్రం గొల్లభామలో నటించారు. అనంతరం మీర్జాపురం వారు నిర్మించిన ఇండస్ట్రీ హిట్ సినిమా కీలుగుర్రం (1949)లో కథానాయిక అంజలీదేవికి పాటలు పాడారు. కాదు సుమా కల కాదు సుమా ఆమె గానం చేసిన సూపర్ హిట్ సాంగ్. 1949లోనే ఎన్టీఆర్ ఒక చిన్న పాత్రలో నటించిన మన దేశంకు కృష్ణవేణి నిర్మాత. ఆమె ఆ చిత్ర కథానాయిక కూడా. ఎంఆర్ఏ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమా నిర్మించారు. ఎన్టీఆర్‌తో పాటు సుప్రసిద్ధ గాయనీమణి పి.లీల ఈ సినిమా ద్వారానే పరిచయమయ్యారు. ఎస్వీ రంగారావు, ఘంటసాల వెంకటేశ్వరరావులు మనదేశం ద్వారా పునరాగమనం చేశారు. 1957లో దాంపత్యం సినిమా ద్వారా సంగీత దర్శకుడు రమేష్‌నాయుడును పరిచయం చేశారు. తెలుగుతో పాటు పలు దక్షిణాది భాషల్లో నటించినప్పటికీ 20కి మించి లేవు. అయితే ఆమె నటించిన ప్రతి సినిమాలోనూ గొప్ప పేరు తెచ్చుకున్నారు. లక్ష్మమ్మ (1950) అనే చిత్రంలో పతివ్రతా శిరోమణిగా నటించి ఘన విజయం సాధించారు. కృష్ణవేణి నిర్మాతగా తనదైన ముద్ర వేయడం కాకుండా మహిళా నిర్మాతలకు ఒక దిక్సూచిగా మారారు. ఆమె కుమార్తె ఎన్ఆర్ అనూరాధ జైన్ అనంతర కాలంలో ప్రముఖ నిర్మాతగా మారి అగ్రశ్రేణి కథానాయకులతో పలు సినిమాలు నిర్మించారు. తెలుగు సినీ పరిశ్రమతో పాటు అనేక సంస్థలు ఆమెను సన్మానించాయి. రఘుపతి వెంకయ్య అవార్డును ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది.

## కృష్ణవేణి మృతి పట్ల సిఎం చంద్రబాబు సంతాపం

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** నటి,నిర్మాత, కృష్ణవేణి (102) కీలుగుర్రం కథానాయక మరణం పట్ల పలువురు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసారు.సినీ నిర్మాత, నటి కృష్ణవేణి మృతి బాధాకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్టూడియో అధినేతగా, వివిధ చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించి, రఘుపతి వెంకయ్య అవార్డు పొందిన కృష్ణవేణి తెలుగు సినీకీర్తిని చాటారని తెలిపారు. కృష్ణవేణి ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**డి.సిఎం పవన్ కల్యాణ్ నివాళి**

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తొలి మహిళా నిర్మాతగా గుర్తింపు పొందిన కృష్ణవేణి గారు తుది శ్వాస విడిచారని తెలిసి చింతిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. నటిగా, గాయనిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా శ్రీమతి కృష్ణవేణి గారు బహుముఖ ప్రజ్ఞ చాటుకున్నారు. ఎన్టీఆర్, ఘంటసాల వెంకటేశ్వరరావులను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసి ప్రత్యేక గుర్తింపు పొందారు. కృష్ణవేణి గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

**సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సంతాపం**

సినీ నిర్మాత, నటి, నేపథ్య గాయని, ప్రఖ్యాత రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత కృష్ణవేణి మృతిపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సంతాపం వ్యక్తం చేశారు. అనేక భాషల్లో నటించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొంది, నటిగా తనదైన ముద్ర వేసిన కృష్ణవేణి మృతి సినీ రంగానికి లోటు అని మంత్రి అభివర్ణించారు.

**నటి కృష్ణవేణి మృతి బాధాకరం:నందమూరి బాలకృష్ణ**

రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు నటజీవితానికి తొలుత అవకాశం అందించిన కృష్ణవేణి గారు సంపూర్ణ జీవితం చాలించి శివైక్యం చెందడం బాధాకరమని పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

తేది : 17-02-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
పంచమి తె.4.54
చిత్త పూర్తి
వర్జ్యం : మ.1.32-3.20
దు.మ.12.53-1.39, 2) మ.3.12-3.58
శుభసమయం : ఉ.10.00-10.40
సా.7.00-8.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వారఫలం

- **మేషం :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. తగాదాలకు దూరంగా వుండండి.
- **వృషభం:** ఆరోగ్యం పట్ల శ్రద్ధ చాలా అవసరం. ఔషధ సేవనం ప్రయాణాలు.
- **మిథునం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.
- **కర్కాటకం:**సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.
- **సింహం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.
- **కన్య :** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. శుభవార్తలు.
- **తుల :** కుటుంబసమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థానచలనం.
- **వృశ్చికం:**రుణబాధలు తీరి ఊరట చెందుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.
- **ధనుస్సు:** కొత్తమిత్రుల పరిచయాలు పెరుగుతాయి. పుణ్యక్షేత్రాల సందర్శనం.
- **మకరం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. వస్తులాభం.
- **కుంభం:** దూరప్రయాణాలు లాభిస్తాయి. విలువైన వస్తువుల కొనుగోలు.
- **మీనం :** బంధువుల నుండి ముఖ్య విషయాలు తెలుసుకొంటారు. వస్త్రాలాభం.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎపిలో చేనేతకు అండగా నిలవండి

## కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌తో మంత్రి సవిత



ఆదివారం కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌తో భేటీ అయిన మంత్రి సవిత

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో జరుగుతున్న భారత్ టెక్స్ 2025లో ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ నుద్దేశించి భారత మండపంలో ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంతి సవిత ఆయనను కలిశారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర చేయూతనందించాలని ఆమె కోరారు. గడిచిన 5 ఏళ్ల నాటి పాలకుల అసమర్థత కారణంగా ఎపిలో చేనేత పరిశ్రమ నిర్వీర్యమైపోయిందన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించకపోవడంతో పాటు జగన్ ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహం లభించకపోవడంతో లక్షలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. చేసిన అప్పులు తీర్చలేక, ఉత్పత్తులు అమ్మకానికి నోచుకోక ఎందరో నేతన్నలు బలవన్మరణాలకు సైతం పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. 2024 ఎన్నికల్లో సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత నుంచి చేనేత రంగానికి మంచిరోజులు ప్రారంభమయ్యాయన్నారు. కొద్ది నెలల కిందటే నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. 2014- 19 మధ్య ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం అమలు పథకాలన్నింటినీ మరోసారి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వాటితో చేనేత వస్త్రాలపై జీఎస్టీ మినహాయింపునకు సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. నేతన్నలకు 365 రోజులు పని కల్పించాలన్న లక్ష్యంతో నూతన టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం అండగా ఉంటే నేతన్నలకు మరింత ఆర్థిక భరోసా కలిగించే అవకాశముంటుందని కేంద్ర మంత్రి గిరిరాజ్ దృష్టికి మంత్రి సవిత తీసుకెళ్లారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు సాయమందించాలని కోరారు. మంత్రి సవిత వినతులపై కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి తదితరులు పాల్గొన్నారు.

17-2Pg3exHMNWJQE.qxd:17-2Pg3exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1



## దళిత విద్యార్థిని అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తు చేయలేం: సిబిఐ

**విజయవాడ.ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన పదో తరగతి దళిత విద్యార్థిని సుగాలి ప్రీతి అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తు విషయంలో సిబిఐ నిస్సహాయతను వ్యక్తం చేసింది.కేసు దర్యాప్తు చేయలేమని తెల్చి చెప్పింది. ప్రీతి మృతిపై వాస్తవాలు నిగ్గుతేల్చే నిమిత్తం సిబిఐ దర్యాప్తునకు గత వైఎస్ జగన్ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. వనరులు లేకపోవడం వల్ల తాము దర్యాప్తు చేయలేమని సిబిఐ స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు, హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు పలు ముఖ్యమైన, సున్నిత కేసుల్లో దర్యాప్తు చేస్తున్నామని వివరించింది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు దర్యాప్తు చేపట్టేలా ఆదేశాలివ్వాలంటూ ప్రీతి తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని హైకోర్టును సిబిఐ కోరింది. ఈ మేరకు సిబిఐ ఎసిపి రఘురామ రాజన్ రాతపూర్వకంగా హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు.

## విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో ఆటోలపై ఆంక్షలు ఎత్తివేత

**విజయవాడ, ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో ఆటో రిక్షా డ్రైవర్లకు ఏపీ ప్రభుత్వ ఉపశమనం కలిగింది.ఆటో రిక్షాలల్లో పరిమితిని ఎత్తివేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. బీఎస్ 6, సీఎన్జీ, పెట్రోల్, ఎల్పీజీ, ఈవీ ఆటోల సంఖ్యపై పరిమితిని ఎత్తివేస్తూ ఆదేశాలిచ్చింది. ప్రజా రవాణాలో భాగంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. గతంలో విజయవాడ నగరంలో 8700 ఆటో రిక్షాలు, విశాఖలో 8400 ఆటో రిక్షాలకు మాత్రమే అనుమతి ఉండేది. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు సహా ఆటో రిక్షాలు పర్యావరణ అనుకూలంగా ఉండటం, యువతకు పెద్దఎత్తున ఉపాధి కల్పిస్తున్న నేపథ్యంలో పరిమితిని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే అడ్రెస్ మార్పిడి, ఓనర్ షిప్ బదిలీ చేసుకున్న పాత ఆటోలను మాత్రం విజయవాడ,విశాఖనగరాల్లోకి అనుమతించ బోమని రవాణాశాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రమోషన్ల కోసం హెల్త్ కార్యదర్శుల నిరీక్షణ

### ప్రభుత్వం మారడంతో మూలనపడ్డ అప్పటి ప్రభుత్వ ఉత్తర్వులు

### రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని వినతి

**గుంతకల్లు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** గుంతకల్లు పట్టణ/గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రామ/వార్డు సచివాలయ హెల్త్ కార్యదర్శులకు ప్రమోషన్ల కోసం నిరీక్షణ తప్పడంలేదు. ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ వైద్యసేవలు అందిస్తున్న హెల్త్ కార్యదర్శులకు ప్రమోషన్లు కల్పించాలని రెండేళ్ల క్రితమే అప్పటి ప్రభుత్వం జిఒ జారీ చేసింది. ప్రభుత్వం మారడంతో ఆ ఉత్తర్వులు మూలనపడ్డాయి. దీంతో అధికారులు కూడా వాటిని అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. 2021 డిసెంబర్ 29న ప్రభుత్వం జిఒ నెంబర్ 179ని విడుదల చేసింది. జిఒ ప్రకారం గ్రామ/వార్డు సచివాలయ హెల్త్ కార్యదర్శులకు సబ్ సెంటర్, పిపి యూనిట్, ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2024 అక్టోబర్ 15 నాటికి డిఎస్సిలో సాధించిన ర్యాంకు వివరాలను రోస్టర్ ప్రకారం విడుదల చేయాలని, వీటిపై అభ్యంతరాలను అక్టోబర్ 18లోగా స్వీకరించాలని జిల్లా ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు అందాయి. అక్టోబర్ 21లోగా అభ్యంతరాలు తెలియచేసి 22న తుది జాబితా ప్రకటించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. అయితే 2024 అక్టోబర్ 23న జిల్లా అధికారులు డిఎస్సిలో సాధించిన ర్యాంకులను విడుదల చేసి వదిలేయడంతో ప్రక్రియ ఆగిపోయింది. ప్రభుత్వాలతో సంబంధం లేకుండా జిల్లా అధికారులు ఆ ఉత్తర్వులను అమలు చేయాలని హెల్త్ కార్యదర్శులు కోరుతున్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఇదిలా వుండగా వైద్యఆరోగ్య కమిషనర్ ప్రత్యేక ఉత్తర్వుల మేరకు ఈ నెల 12న కడప జిల్లాలో మాత్రమే ప్రమోషన్లను కల్పించడం గమనార్హం.

# రాజధాని అమరావతిలో 9 రహదారులకు టెండర్లు

**విజయవాడ.ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిలో చేపట్టనున్న పనులకు సంబంధించి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) టెండర్లు పిలిచింది. మిగిలిన తొమ్మిది రహదారుల పనుల కోసం రూ.2,903.76 కోట్లతో బిడ్లను ఆహ్వానించింది. ఇందులో ఈ2, ఈ5, ఈ7, ఈ11, ఈ13, ఈ15, ఈ4, ఎన్8, ఎన్13 రోడ్ల నిర్మాణాలు ఉన్నాయి.వీటితో పాటు వాన నీటి మళ్లింపు పనులు, మురుగునీటి డ్రెయిన్లు, భూగర్భంలో విద్యుత్, ఇంటర్నెట్ తీగల కోసం డక్ట్‌లు, పాదచారులు నడిచేందుకు బాటలు, అవెన్యూ ప్లాంటేషన్, సైక్లింగ్ చేసే వారి కోసం ప్రత్యేక ట్రాక్‌లు, తదితర వసతులను ఏర్పాటు చేయనున్నారు. టెండర్ల దాఖలుకు వచ్చే నెల 3న సాయంత్రం నాలుగు గంటల వరకు గడువు విధించారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు సాంకేతిక బిడ్లను తెరవనున్నారు. నిబంధనల సవరణతో ఎక్కువ మందికి అవకాశం పనులకు సాధ్యమైనంత ఎక్కువ మంది గుత్తేదారులు పాల్గొనేందుకు మార్గం సుగమమైంది. సర్కార్ టెండర్ల నిబంధనల్లో మార్పులు చేసింది. సీఆర్డీఏ, ఏడీసీఎల్ కొత్తగా పిలిచే టెండర్లకు ఇవి వర్తిస్తాయి. ఇప్పటి వరకు కేవలం కొద్దిమంది మాత్రమే బిడ్లు దాఖలు చేస్తున్నారు. ఇకపై ఎక్కువ మంది టెండర్లలో పాల్గొనే వీలుంది. దీని వల్ల పోటీతత్వం పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. బిడ్ల సామర్థ్యాన్ని పెంచింది. దీంతో చిన్న కంపెనీలు కూడా టెండర్లలో పాలుపంచుకునే వెసులుబాటు కలగనుంది. వరల్డ్ బ్యాంకు, ఏడీబీ రుణంతో



రూ.14,874 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ, ఏడీసీలు టెండర్లు పిలిచాయి. ఎన్నికల కమిషన్ కూడా పచ్చజెండా ఊపడంతో గడువు ముగిసిన టెండర్లను తెరిచారు. తెరిచిన బిడ్లకు వచ్చే నెలలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక ఖరారు చేసి, గుత్తేదారులతో ఒప్పందం చేసుకోనున్నారు. వచ్చే నెలలో రాజధాని పునర్నిర్మాణ పనులు మొదలు కానున్నాయి. రాజధాని అమరావతిలో మరో రూ. 24,276.83 కోట్ల పనులు చేపట్టేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోద ముద్ర వేసింది. రాజధానిలో ప్రధాన రహదారులు, రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన అన్నదాతలకు స్థలాలు కేటాయించిన ఎల్పీఎస్ లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాల కల్పన, అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్, విభాగాధిపతుల కార్యాలయ భవనాల (టవర్ల) నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలకు సీఆర్డీఏ ఇప్పటికే తెలిపింది. ఇప్పటివరకు రూ. 45,249.24 కోట్ల పనులకు ఆమోదం లభించింది.

## ఎస్సీ యువకుని కిడ్నాప్ చేసినందుకే వంశీ జైలుకెళ్లాడు: మంత్రి లోకేశ్

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ యువకుడుని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లాడని మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ కేసులో వంశీ నేరాలకు సంబంధించి అన్ని వాస్తవాలు బయటకు వస్తాయని ఇంక చట్టపరంగా అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తప్పు చేసిన వైఎస్సార్సీపీ నాయకులు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తామని యువగళంలో రెడ్ బుక్ చూపించి చెప్పానని గుర్తు చేశారు. తెలుగుదేశం నాయకుల్ని గత ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించి ఇబ్బంది పెట్టిన వారిపట్ల రెడ్ బుక్ అమలవుతుందని మంత్రి లోకేశ్ తెలిపారు. 2019-24 మధ్య సాగిన అరాచక పాలన ప్రజలందరికీ తెలుసని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టి చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూడా కట్టారని గుర్తు చేశారు. ప్రెస్‌మీట్ లు పెట్టి ప్రభుత్వ అక్రమాలను నిలదీస్తే అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారని మంత్రి లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తప్పు చేసిన వైకాంగ్రెస్ పార్టీ నేతలు శిక్షలు తప్పించుకోలేరని లోకేశ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ అరాచక పాలనను అందరూ చూశారని, ప్రజా సమస్యలపై పోరాడిన తమపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.సీఎం చంద్రబాబు అప్పట్లో ఆధారాలు లేని కేసులో జైలులో పెట్టి ఇబ్బందులు పాలు చేసారన్నారు.ఎందరో అమాయకులను తమ దాష్టీకాలకు బలి చేసారన్నారు.మేము ఎవ్వరిపై కావాలని కేసులు పెట్టడం లేదు,తప్పులు చేసారు.జైళ్ళకు వెళ్తున్నారు.వంశీలాంటి అత్యంత కరుడుగట్టిన క్రిమినల్‌ను జగన్,ఆయన పార్టీ నేతలు సమర్థించడం దారుణమన్నారు.ప్రతి పాపానికి చట్టరీత్యా శిక్షలుంటాయన్నారు.



# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

### దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం: మంత్రి ఎస్ సవిత

**సచివాలయం, ఫిబ్రవరి 16. ప్రభాతవార్త:** రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులు పెట్టటానికి పారిశ్రామిక వేత్తలు ముందుకురావాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆహ్వానించారు. ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్ 2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన మంత్రి సవిత పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్రాలకు మరింతమార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్ 2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసింది. భారత మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిసి రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇటీవలే నూతన టెక్స్‌టైల్స్ పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టటానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఏపీలో టెక్స్‌టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యలతో కూడినమానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్లు, ఎక్స్‌పోలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారికి 365 రోజుల పని కల్పించేలక్ష్యంతో ఏపీలో టెక్స్‌టైల్స్ పార్కులు, వీవర్ శాఖలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకొని ఈ కామర్స్ ద్వారావిక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లిక్‌కార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల్లో 20 అప్కోషో రూమ్‌ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేతకార్మికులకు 200 యూనిట్ల మరల మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90శాతం సబ్సీడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు. పారిశ్రామిక వేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టటానికి అనువైనవి రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమీషనర్ రేఖారాణి, అప్కో ఎండీ పావనమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 'పోటు'పై సిట్ ప్రభావం చూపుతుందా!?

### కల్తీనెయ్యి బాగోతంలో కీలక మలుపులు



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే అంశంలో కీలక ఆధారాలు లభించడంతో ఇప్పుడు సిబిఐ సిట్ విచారణ అధికారులు తిరుమల పోటుపై దృష్టి పెట్టేసూచనలు కనిపిస్తున్నాయి. దాదాపు రెండేళ్ళపాటు కల్తీనెయ్యి సరఫరా జరిగిందని తెలిసినా లడ్డూల తయారీలో కీలకమైన బూందీ పోటులో సంబంధిత అధికారులుగానీ, టెక్నికల్ సిబ్బందిగానీ, పోటు వైష్ణవకార్మికులుగానీ ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు వెలుగులోకి వస్తున్న అనుమానాలు. బూందీ తయారీకి నెయ్యి వినియోగించే సమయంలోనే కల్తీఅనేది తెలిసిపోయినా ఎందుకు చెప్పలేకపోయారనేది ఇప్పుడు సిబిఐ సిట్ దృష్టి పెట్టింది. గత ఐదేళ్ళలో తిరుమల లడ్డూల నాణ్యత లేదని, రుచితగ్గిందని భక్తులు చేసిన ఫిర్యాదులు అప్పట్లోనూ దుమారం రేపాయి. లడ్డూలు గట్టిగా ఉన్నాయని, పంచిపెట్టేందుకు చూసినా తునగడం లేదని కూడా ఆరోపణలు వెల్లువెత్తాయి. లడ్డూల నాణ్యత పెంచాలని, నెయ్యి వాసన లడ్డూల్లో లేకపోయిందని, పంచ దార,కలకండ పలుకులు తప్ప కుంకుమపువ్వు, జీడిపప్పు, ఎండుద్రాక్ష,పచ్చకర్పూరం మిశ్రమం అస్సలు కనిపించడంలేదని ఫిర్యాదులు కోకొల్లలు. దీనిపై అప్పట్లోనే టిటిడి అధికారులు ఆ సమయానికి ఏదో ఒక సమాధానం చెప్పి చేతులు దులుపేసుకున్నారు. అయితే లడ్డూపై వస్తున్న ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో మరీ ఏకంగా టిటిడి ఉన్నతాధికారులు పట్టుబట్టి లడ్డూనాణ్యతపై "2023 డిసెంబర్ 9వతేదీ" తిరుమలలో పోటులో పనిచేస్తున్న వైష్ణవ బ్రాహ్మణులుతో దిట్టంప్రకారమే లడ్డూలు తయారుచేస్తున్నామని, కొన్ని తరాలనుంచి పారంపర్యంగా స్వామివారి పోటులో సేవలందిస్తూ లడ్డూల తయారీ జరుగుతోందని పలికించారు. తిరుమలకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం లక్షమందిపైగా భక్తులు వస్తు న్నారని, రోజువారీగా 3.50లక్షల లడ్డూలు తయారు చేస్తున్నామన్నారు. లడ్డూల తయారీలో రాజీలేని ధోరణితో పనిచేస్తున్నామని వైష్ణవ బ్రాహ్మణులు నోట వెల్లడించారు. లడ్డూ నాణ్యతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని ఆరోజు పలికారు. లడ్డూలకు వినియోగించే ముడిసరుకులైన పదార్థాలు నెయ్యిగానీ, జీడిపప్పు, ఎండుద్రాక్ష,కుంకుమపువ్వు నాసిరకం, నాణ్యత లేదని తెలిస్తే అప్పట్లో కల్తీనెయ్యి విషయం పోటుకార్మికులు లేవనెత్తకపోవడం వెనుక ఆంతర్యమేమిటనేది ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. నిజంగా దేవుని లడ్డూలను దిట్టం ప్రకారమే తయారుచేస్తున్నారని భావించినా ..నెయ్యి నాణ్యత లేకపోవడం వల్లే ఇలా రుచికరంగా లేదని, లడ్డూలు నాణ్యత లేదని పోటు కార్మికులు గత ఏడాది జూన్‌లోనే కొత్తగా వచ్చిన టిటిడి ఇఒ శ్యామలరావుకు విన్న వించడం తెలిసిందే.

లడ్డూల నాణ్యత లేదని ఫిర్యాదులు వస్తూనే ఉన్నా అప్పటి టిటిడి ధర్మకర్తలమండలిగానీ, అప్పటి టిటిడి ఉన్నతా ధికారులుగానీ ఎందుకు పోటులో పరిస్థితిని అధ్యయనం చేయలేకపోయారనేది ఇప్పుడు సిట్ ఆ దిశగా ఆలోచనచేస్తోంది. గత ఐదేళ్ళలో లడ్డూల నాణ్యత తీసికట్టుగా మారిందని, రుచిగా లేవని ఫిర్యాదులు వచ్చినా అధికారులు,పోటు అధికారులు ఎందుకు నోరుమెదపలేదనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఎన్టీఆర్ ట్రస్టుకు డిప్యూటీ సిఎం పవన్ రూ.50లక్షల విరాళం

**విజయవాడ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ ట్రస్టు సేవా కార్యక్రమాలకు ఏపీ డిప్యూ టీ సీఎం పవన్ కల్యాణ్ రూ.50లక్షల విరాళం ఇస్తున్నట్లు 'ఎక్స్' వేదికగా ఆదివారం ప్రకటిం చారు.ఎలాంటి ప్రచార హంగామా లేకుండా సేవ చేసుకుంటే వెళ్లడం ఎన్టీఆర్ ట్రస్ట్‌కు ఉన్న ప్రత్యేకత అని మరో వందేళ్ల పాటు ఇది కొన సాగాలని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. నిన్న విజయవాడలోని ఇం దిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో యూఫో రియా మ్యూజికల్ నైట్ ఈవెంట్ జరిగింది.ఆ కార్యక్రమానికి పవన్ కల్యాణ్ వెళ్ళారు.ఈ సందర్భంగా ఆయన ట్రస్టు చైర్మన్ నారా భువనేశ్వరి అంటే నాకు అపారమైన గౌరవం. కష్టాలు ఒడుదొడుకుల్లో చెక్కు చెదరకుండా బలమైన సంకల్పంతో ఉన్నారని వ్యాఖ్యానిం చారు. ఆమెను దగ్గరి నుంచి చూశా. అలాంటి వ్యక్తి ఎన్టీఆర్ ట్రస్ట్ నేతృత్వంలో తలసీమియా బాధితుల కోసం కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది.బాలకృష్ణని ఎప్పుడు కలసినా బాలయ్య అని పిలువు అంటారు కానీ, నాకు సార్ అనే పిలవాలనిపిస్తుంది. ఎవరినీ లెక్క చేయని వ్యక్తిత్వం ఆయనది. తాను అనుకున్నది బలంగా ముందుకు తీసుకెళ్లే వ్యక్తి . ఎన్ని తరాలు వచ్చినా ప్రేక్షకులు ఆకర్షించే నటన ఆయన సొంతమన్నారు. . సినిమాల్లోనే కాదు, సేవాల్లోను ముందుంటారు. ఇవన్నీ గుర్తించే ప్రధాన నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఆయనను పద్మభూషణ్‌తో గుర్తించింది. ప్రచార హంగామాలేకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవ చేసుకుంటూ వెళ్తుంది. విదేశాల నుంచి వైద్యులు వచ్చి, చికిత్స చేసి వెళ్లిపోతారు. ఎన్టీఆర్ మన మధ్య లేకపోయినా ట్రస్ట్ కొనసాగించడం చాలా కష్టం అలాంటిది 28 ఏళ్లగా ట్రస్ట్ కొనసాగించడం ఇప్పుడు తలసీ మియా బాధితుల కోసం ఈవెంట్‌ను ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం. నా దగ్గరకు వచ్చే బాధితులకు సాయం చేయమని కోరుతూ సీఎం చంద్రబాబు ఆఫీస్‌కు లేఖరాస్తే వారు స్పందించే తీరు అద్భుతంగా ఉంటుంది. ట్రస్ట్‌ను ఎప్పుడూ నిర్వీర్యం చేయాలి. హైజాక్ చేయా లనుకునేవాళ్లు ఉంటారు. దాన్ని కాపాడుకుంటూ చంద్రబాబు వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ బోర్డు సభ్యు లందరికీ నా అభినందనలు . మేమంతా ట్రస్ట్ కోసం మా వంతుసాయం చేస్తాం. ఎంత సేపూ పనే కాదు. సహాయ కార్యక్రమంలో వినోదం చూడొచ్చని మా మ్యూజికల్ నైట్ ద్వారా నిరూ పించారు. విజయవాడకు వన్నె తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి సంగీతం అందిస్తున్న తమన్ కి ప్రత్యేక అభినందనలు. నేను కూడా తలసీ మియా బాధితులకోసం ఎన్టీఆర్ ట్రస్ట్‌కు రూ.50 లక్షలు విరాళం అందిస్తున్నట్లు పవన్ తెలిపారు.



## తిరుమల సమాచారం



## మార్చి 9నుండి తిరుమలేశుని తెప్పోత్సవాలు

**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 9నుండి 13వతేదీ వరకు ఐదురోజులపాటు జరగనున్నాయి. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 9వతేదీ ఆదివారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు. రెండవరోజు మార్చి 10వతేదీ సోమవారం సాయంత్రం రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి తెప్పపై మూడు ప్రదక్షిణలు విహరిస్తారు. మూడవరోజు 11వతేదీ నుండి 13వరకు స్వామివారు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి పుష్కరిణిలో భక్తులకు అనుగ్రహిస్తారు. చివరిరోజు 13వతేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరిస్తారు. ఈ సందర్భంగా మార్చి 9,10తేదీల్లో రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, 11,12,13 తేదీల్లో ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

## శ్రీవారి సేవలో సంయమేంద్ర తీర్థస్వామి

**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** దైవనామస్మరణ,భక్తిభావంతోనే భక్తులకు మంచి జరుగుతుందని కాశీమఠం పీఠాధిపతి సంయమేంద్రతీర్థస్వామి తెలిపారు. ఆదివారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం మూల విరాట్టును దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## అందరికీ మంచి జరగాలని వేడుకున్నాం



### ఐశ్వర్య రజినీకాంత్

**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నట్లు సినీనటుడు రజినీకాంత్ కుమార్తె ఐశ్వర్య తెలిపారు. ఆదివారం ఉదయం ఆమె విఐపి బ్రేక్‌లో తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నడకమార్గంలో భద్రతే ధ్యేయం!

### అలిపిరి నడకదారిలో భక్తులకు ఆంక్షలు

### చిరుతల సంచారంతో టిటిడి అప్రమత్తత

**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం కాలినడకన తిరుమలకొండకు వస్తున్న భక్తుల భద్రతే ధ్యేయంగా టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన ప్రణాళికలు సిద్ధంచేసి, భక్తులను గుంపుగా పంపుతున్నారు. అలిపిరి నడకమార్గంలో 7వ మలుపువద్ద మూడురోజుల క్రిందట చిరుతపులి సంచరించడం, సిసిటివికెమెరాల్లో గుర్తించడం తెలిసిందే. చిరుతపులులు వేసవికి ముందే నడకమార్గంలో, ఘాట్‌రోడ్లలో సంచరించే ప్రమాదం ఉందని గుర్తించిన టిటిడి అధికారులు అటవీ,విజిలెన్స్ సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం2గంటలవరకు 12ఏళ్ళలోపు పిల్లలను,వారి తల్లిదండ్రులను నడకదారిలో అనుమతి నిస్తున్నారు. ఆ తరువాత పిల్లలను తిరుమలకు కాలినడకన అనుమతించడంలేదు. ఇక ఉదయం నుండి రాత్రి 9గంటల వరకు 70మంది వరకు భక్తులను విజిలెన్స్ సిబ్బంది గుంపుగా పంపుతున్నారు. ఇలా చేయడం వల్ల చిరుతలు దారి తప్పి వచ్చినా భయంతో జనానికి దగ్గరరావని చెబుతున్నారు. అంతేగాక రాత్రి 9గంటలకు అలిపిరి కాలినడక మార్గాన్ని మూసివేస్తున్నారు. గత మూడేళ్ళుగా వరుసగా జరిగిన చిరుతల దాడులు, చిన్నారులను హతమార్చడం వంటి ఘటనలు దృష్టిలో ఉంచుకుని టిటిడి ఇప్పుడు మరింత జాగరూకతతో వ్యవహరిస్తోంది. భక్తుల చేతుల్లో కర్రలు కూడా తీసుకెళ్ళేలా చూస్తున్నారు. దీనివల్ల కొంతవరకు భయం ఉండదని భావిస్తున్నారు. పూర్తిగా అటవీప్రాంతానికి ఆనుకునే ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో గాలిగోపురం నుండి 7వ మైలువరకు, మొదటిఘాట్‌రోడ్డు కలిసే లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఇప్పటికే విజిలెన్స్, అటవీశాఖ సిబ్బంది అలర్ట్‌గా ఉంటున్నారు. కాలినడక మార్గంలో,ఆనుకుని ఉన్న అటవీప్రాంతంలో సిసికెమెరాలు నిఘా ఉన్నాయి. శ్రీవారిమెట్టు దారిని కూడా సాయంత్రం 5గంటలకే మూసివేస్తున్నారు. నడకమార్గాల్లో చిరుతపులులు, వన్యమృగాలు సంచారం వేసవిలో ఎక్కువగా ఉంటుందని అటవీశాఖ వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో అలిపిరి కాలినడక మార్గంలో మరింతగా భద్రతకు ఉపక్రమించింది. అలిపిరి నుండి తిరుమలకు కాలినడకన 25వేలమంది వరకు భక్తులు రోజూ వస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కొండకు చేరుకుంటున్నారనేది టిటిడి వర్గాల సమాచారం. నడకమార్గంలో మెట్లెక్కుతూ చిన్నపిల్లలు తల్లిదండ్రులు, కుటుంబసభ్యులను వదలి ముందుగా వెళ్ళకుండా కూడా విజిలెన్స్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నడకదారిలో ఇప్పటికే 50మంది టిటిడి భద్రత సిబ్బంది, 30మంది అటవీశాఖ సిబ్బంది గస్తీ తిరుగుతున్నారు. ప్రస్తుతం చిరుతల సంచారంతో భద్రత సిబ్బంది మరింత అప్రమత్తమయ్యారు. తిరుమల పోలీసులు కూడా నడకమార్గంపై ఫోకస్ పెట్టారు. మెట్ల మార్గంలో ఫోకస్ లైట్లతోపాటు 500 ట్రాప్ కెమెరాలను ఏర్పాటుచేశారు.అలిపిరినుండి గాలిగో పురం,7వ మైలు దగ్గరహెచ్చరికలబోర్డులు ఏర్పాటుచేసింది.




pnb Housing Finance Limited
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్స్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
బ్రాంచ్ చిరునామా : సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక టెంపుల్ రోడ్, అల్లెన్ సోలీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)**

ఇది ఇలా ఉండగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆసెట్స్ క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క నిబంధన 8(1) యొక్క అనుగుణంగా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారుడు ప్రతీ ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేదీ(లు)న సంబంధిత రుణగ్రహీత/లు ప్రతీ ఖాతా ఎదురుగా పేర్కొన్న రుణ బాకీ సొమ్మును సదరు నోటీస్/లు అందిన తేదీ నోటీస్(లు) నుండి 60 రోజులలో తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేసారు. రుణగ్రహీత/లు రుణ బాకీ సొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు ప్రతీ ఖాతాకు ఎదురుగా పేర్కొనబడిన తేదీ(లు) ప్రకారం సదరు నిబంధనల యొక్క నిబంధన 8తో చదువబడే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ల క్రింద అతనికి/ఆమెకు సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో వివరించబడిన ఆస్తిలు స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
రుణగ్రహీత(లు) ప్రత్యేకంగాను మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తిలతో ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించరాదు. ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించినా రుణం ఒప్పందం ప్రకారం మొత్తం సొమ్మును దాని వడ్డీతోసహా PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండునని తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

| రుణ అకౌంట్ నం. | రుణగ్రహీత పేరు/సహ రుణగ్రహీత/ హామీదారు | డిమాండ్ నోటీసు తేది | బకాయి మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది | తనఖా ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| NHL/VSKP/0717/405885 & NHL/VSKP/0621/893187 B.O.: విశాఖపట్నం | శ్రీమతి తనూజ సాది W/o S. అప్పలరాజు, ఇ.నం.9-39-1/ఏ, పిఠాపురం కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003, వద్ద కూడా అందుబాటులో: HSBC ఎలక్ట్రానిక్ డేటా ప్రాసెసింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెక్సాగన్ హౌస్, సిరిపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003, వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.2 35, బోయపాలెం జంక్షన్, గంభీరం, ఆనందపురం మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531163. శ్రీ S. అప్పలరాజు H/o. తనూజ సాది ఇ.నం.9-39-1/ఏ, పిఠాపురం కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003. వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.2-9-1/1, పరదేశీ పాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530040. వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.2 35, బోయపాలెం జంక్షన్, గంభీరం, ఆనందపురం మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531163. ఇద్దరూ కూడా అందుబాటులో: ఇ.నం.2 91 1, వార్డ్ నం.5, పరదేశీపాలెం గ్రామం, బోయపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531163. | 13.11.2024 | రూ. 21,53,853.43/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల యాభై మూడు వేల ఎనిమిది వందల యాభై మూడు మరియు నలభై మూడు పైసలు మాత్రమే) 13.11.2024 నాటికి బకాయి | 11.02.2025 (సింబాలిక్) | మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, గ్రేటర్ విశాఖపట్నం పరిధిలోని 531173-ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, పరదేశీపాలెం, సర్వే నం.7/2, ఏరియా 352 చ.గజాలు, ఇ.నం.2-91-1, యొక్క విస్తీర్ణం కొలత స్థలం మొత్తం అదంతా. మొత్తం ఆస్తి సరిహద్దులచే: తూర్పు: 6 అడుగుల రోడ్, దక్షిణం: ప్రతిపాదిత 100వ వెడల్పు కాపుల ఉప్పాడ పోష్ బీచ్ రోడ్, పడమర: సాది తిరుమలి వెంకట రమణారెడ్డి యొక్క స్థలం, ఉత్తరం: మై లాలునా యొక్క భూమి. |

ప్రదేశం:- విశాఖపట్నం, తేది:- 15.02.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

విధి అంటూ ఎవరూ సృష్టించలేదు. మనకు మనమే సృష్టించుకున్నాం. మన మాట, ఆలోచన, ప్రవర్తన వల్ల మన జీవితానికి మనమే బాధ్యులం.

-డబ్ల్యు ఎమర్సన్

# మెట్టు దిగని ట్రంప్!


అధ్యక్షుడుగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ ప్రపంచదేశాలపై దూకుడు ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే. తమ దేశ వాణిజ్య లోటును భర్తీచేసుకునేందుకు ఎడాపెడా సుంకాల విధిస్తూ ప్రపంచదేశాలకు సమస్యలు తెచ్చిపెడుతున్నారు. మిత్రదేశం, వ్యూహాత్మక భాగస్వామ్య దేశం అని చెపుతున్న అమెరికా భారత్ విషయంలో కూడా తగ్గేదేమీ లేదని ట్రంప్ చెప్పేసారు. ఫ్రాన్స్‌లో తన పర్యటనను ముగించుకుని అమెరికాకు వెళ్లిన ప్రధాని ఒక్క ప్రతీకార పన్నుల విషయంలో తప్ప మరిన్నింటిపైనా సానుకూలంగానే వ్యవహరించారు. అమెరికా ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవడం ఖజానాను మరింత పరిపుష్టం చేసుకునేందుకు ఈ చర్యలు తప్పవని తెగేసి చెప్పేశారు. తొలి విడతగా చైనా, మెక్సికో, కెనడా, స్పెయిన్ వంటి దేశాలపై సుంకాలు విధించిన ట్రంప్ ఇతర దేశాలపైనా తప్పవన్నారు. అంతేకాకుండా డాలర్ కరెన్సీతో కాకుండా ఇతర కొత్త కరెన్సీలను తీసుకురావాలని భావిస్తే బ్రిక్స్‌దేశాలకు కష్టాలు తప్పవని మరీ హెచ్చరించారు. అంతర్జాతీయ వాణిజ్యంలో డాలర్ ఇప్పుడు కీలక చెలామణి కరెన్సీగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈసంగతి అటుంచితే సుంకాల గురించే మనం చర్చించుకోవాలి. ఏ దేశమైనా విదేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై సుంకాలు పన్నుల రూపంలో వసూళ్లు సహజమే. అయితే మిత్రదేశమైనా మరేవాణిజ్య మిత్రదేశమైనాసరే ఆ దేశం తమఉత్పత్తులపై ఎంతమేర సుంకాలు విధిస్తుందో అంతేస్థాయిలో తమదేశానికి వచ్చే దిగుమతులపైనా సుంకాలు, పన్నులు విధిస్తుంటాయి. ఇది అనాదిగా వస్తున్న సాంప్రదాయమే. అమెరికా నుంచి ఎగుమతి అవుతున్న వస్తువుల బిల్లుతో పోలిస్తే అమెరికాకు వస్తున్న బిల్లు అధికంగా ఉంటున్నది. గత ఆర్థికసంవత్సరంలో భారత్‌తో అమెరికా వాణిజ్య లోటు 35.31బిలియన్ డాలర్లు అని ఈలోటును పూడ్చుకోవాలంటే పరస్పర పన్నువిధానం తప్పదన్న వాదనను తెరపైకి తెచ్చారు. అంతేకాకుండా మిత్ర దేశం అయినా మరేదేశమైనా సరే ఆదేశం తమ వస్తువులపై ఎంతశాతం మేర దిగుమతి సుంకాలు విధిస్తుందో అంతేస్థాయిలో మేం కూడా ఆదేశం నుంచి వచ్చే వస్తువులపై సుంకాలువేస్తాం అందులో భారతేమీ మినహాయింపు అంటూ ఏమీఉండదు అని మీడియా సమావేశంలోనే ట్రంప్ స్పష్టం చేసారు. భారత్ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న ట్యారిఫ్ ల సగటురేటు 3.3శాతం అయితే అమెరికా ఉత్పత్తులపై మనదేశం విధిస్తున్న ట్యారిఫ్‌ల సగటురేటు 17శాతంగా ఉంది. అందువల్లనే ఇప్పుడు పరస్పర సుంకాలు తప్పవన్న వాదనతో ట్రంప్ ఆ దిశగా అడుగులు వేసారు. దేశీయ పరిశ్రమలను రక్షించుకోవాలన్న లక్ష్యంతో దిగుమతులపై అధిక సుంకాలు వేస్తే ఒక్కోసారి ఇలాంటి ధరలు కూడా పెంచుకో వాల్సిన అనివార్య పరిస్థితులు ఎదురవుతాయి. ట్రంప్ విధించే ఈ సుంకాల వల్ల ఔషధ తయారీ, ఎగుమతులు, రత్నాభరణాలు ఎగుమతులు, ఇనుము ఉక్కు, వాహనాలు, విద్యుత్ యంత్రపరికరాలు, జౌళిరంగం వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, ఆహార పదార్థాలపైనా ఎక్కువ ఉంటుంది. అంటే భారత్ నుంచి ఎగుమతి చేసే డెయిరీఉత్పత్తులు, పళ్లు తృణధాన్యాలు, నూనెగింజలు, కొవ్వులు, నూనెలు, పొగాకు ఉత్పత్తులు వంటి వాటిపై అమెరికా 150నుంచి 188శాతం వరకూ ఇప్పుడు సుంకాలు విధిస్తుంది. కాఫీ, టీ, సుగంధద్రవ్యాలు, చేపలు, మత్స్య ఉత్పత్తులు రసాయనాలపై 35 శాతం నుంచి 56శాతం వరకూ కూడా ఈ సుంకాలువిధిస్తుంది. ప్రతీకార సుంకాలులేదా పరస్పర సుంకాలపేరిట అమెరికా విధిస్తున్న సుంకాలతో ప్రపంచ దేశాల మధ్య వాణిజ్య యుద్ధాలు మళ్లీ చెలరేగుతాయి. ఇప్పటికే చైనా ప్రతీకార సుంకాలను విధించింది. 25 శాతం వరకూ అమెరికా విధిస్తే అదే స్థాయిలో చైనా కూడా విధించింది. ఇక ఐరోపా దేశాలు కూడా ఇదే దారిలో వెళుతున్నాయి. యూరోపియన్ కమిషన్‌లో చర్చించిన తర్వాత నిర్ణయం ప్రకటిస్తామని, అమెరికాకు ధీటుగా తాముకూడా వ్యవహరించక తప్పదని స్పష్టంచేసాయి. దీంతో అమెరికా ఉత్పత్తులు ఐరోపా కూటమిలోని 27దేశాల్లో ఏదేశానికి వెళ్లినా అమెరికా ఎంతమేర సుంకాలు విధిస్తుందో యూరోల్లో అంతే సుంకాలు అమెరికా ఉత్పత్తులపై చెల్లించుకోవాల్సి ఉంటుంది. అమెరికా తన ఆర్థిక పరిపుష్టిని పెంచుకోవడం కోసం ఈ సుంకాలు విధిస్తున్నదని తెలుస్తోంది. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ నినాదంలో ఇదికూడా ఒక భాగమే. ట్రంప్ మొదటిసారి బాధ్యతలు స్వీకరించిన కాలంలోనే ప్రముఖ బైకర్ కంపెనీ హార్లే డేవిడ్‌సన్ ఈ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చినప్పటినుంచి ట్రంప్ మదిలో సుంకాలు కదలాడుతున్నాయి. ఎన్నికల ప్రచారం నుంచే తమ ఉత్పత్తులపై అధిక సుంకాలు వేసే దేశాలపై ప్రతీకార సుంకాలు తప్పవని హెచ్చరిస్తూ వచ్చారు. మిత్రదేశమైనా వ్యూహాత్మక మైత్రీదేశమైనా కూడా ఈ సుంకాలు ఆదేశాలు, పన్నులకు లోబడి ఉంటాయని వెల్లడించారు. ఈ ఒక్క అంశంలో మినహాయిస్తే భారత్‌కు ట్రంప్ అన్ని విధాలా సహకరిస్తామని బహిరంగంగానే చెప్పేసారు. ఇక అక్రమ వలసలపై భారత్ కూడా తన వైఖరిని స్పష్టం చేసింది. అక్రమ వలసదారులను మేమే వెనక్కి రప్పిస్తామని ప్రపంచవ్యాప్తంగా ఈ విధానం సరైనదేనని, దశాబ్దాలుగా అనుసరిస్తున్న విధానమేనని భారత్ కూడా ఏకీభవించడంతో సమస్యకు తెరపడింది. మొత్తం మీద ప్రధానిమోడీ అమెరికా పర్యటన ఒక్క సుంకాల పరంగా మినహాయిస్తే రక్షణ, వాణిజ్య, ఇంధన రంగాల్లో ఒప్పందాలతో సత్ఫలితాలిచ్చిందనే చెప్పుకోవచ్చు.

జీవితానికి అర్థం తెలుసుకుంటే మానసిక అశాంతి ఉండదు. కాంతి ప్రవేశిస్తే చీకటి నశించినట్లే.



మార్షల్

తమ తప్పులను కప్పిపుచ్చుకోవాలని ప్రయత్నించే వారే ఇతరులలో తప్పులను ఎత్తిచూపుతారు.



ఓవిడ్

## ప్రజావాక్కు



### రైల్వే శాఖ పనులు వేగవంతం కావాలి!

ఈ సంవత్సరం కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రంలో రైల్వే అభివృద్ధిపనులకు 9417 కోట్ల రూపాయలు కేటాయించారు. క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేస్తేనే మొత్తం నిధులనువినియోగించుకునే అవకాశంఉంది. లేకుంటే సహజంగా మన రైల్వే శాఖ పనులు నత్తనడకన సాగుతూ, ఒక సంవత్సరంలో పూర్తి చేయవలసిన పనులు నాలుగు సంవత్సరాలు తీసుకుంటారు. ఇటీవలి కాలంలో స్థానిక ప్రజా ప్రతినిధులు రైల్వేగుత్తేదారులునుంచి పర్సంటేజ్‌లు గుంజటంతో వాళ్లు కూడా పనులు చేపట్టడానికి జంకుతున్నారు. పనులువేగవంతంకావాలంటున్న ముఖ్యమంత్రి గారు, రైల్వేశాఖ పనులపై ప్రత్యేక దృష్టిసారించాలి. ప్రతి ప్రాజెక్టుకి స్థానిక ఎం.పి. నేతృత్వంలో ఒక సమన్వయ కమిటీ ఏర్పాటుచేసి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న సంగారెడ్డి జిల్లా బొల్లారం పారిశ్రామికప్రాంతాల్లో ఎన్నోఫార్మా, ఇంజినీరింగ్ సంస్థలు ఉన్నాయి. ఈ సంస్థల్లో చాలామంది ఉత్తర భారత రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు పనిచేస్తూ కుటుంబాలతో జీవిస్తున్నారు. బాచుపల్లి నుంచి బొల్లారంకు వెళ్లే రోడ్డు నిత్యం భారీ వాహనాలు, రెడీమిక్స్ వాహనాలతో రద్దీగా ఉండటంతో రోడ్లు పూర్తిగా చెడిపోయినవి. రోడ్లు చెడిపోవడం వలన దుమ్ము, ధూళితో వాహనదారులు ప్రయాణించడం కష్టంగాఉంది. కావున అధికారులు ఇట్టి రోడ్డుకు మరమ్మత్తు చేసి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైద్రాబాద్

### సమాజహితం అవసరం

కొన్ని వార్తా ఛానల్స్, కొన్ని ప్రధాన పత్రికలు సినిమా, నేర వార్తలు, రాజకీయాలకు ఎక్కువప్రాధాన్యత ఇస్తున్నాయి. సైన్స్, సాహిత్యం, విద్య, వినోదానికి సంబంధించిన కార్యక్రమాలు ప్రసారం చేయడం లేదు. అందువలన ప్రజలు మీడియాకు దూరం అయ్యే అవకాశం ఉంది. పత్రిక, ఛానల్స్ అధినేతలు రేటింగ్స్ కోసం కాకుండా, సమాజ హితం కొరకు కార్యక్రమాలు నిర్వహించాలి.

- పుట్లూరి రాంనర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

### నేరచరితులను నిషేధించాలి

క్రిమినల్ చరిత్ర కలిగినవారికి రాజకీయపార్టీలు ఎన్నికలద్వారా చట్ట సభలకు పంపడం వారిలో కొందరు మంత్రులు కావడం ఏమాత్రం ఆశ్చర్యం కలిగించని వాస్తవం. కోర్టులకీ విషయం తెలియందీకాదు. నేర ప్రజాప్రతినిధుల చేతిలో లక్షల ఓట్లు ఉండటం, కోటీశ్వరులు కావడంతో భారతీయ జనతా పార్టీతో సహా అన్నిపార్టీల వారు వీరినే తమ ప్రతినిధులగా నిలబెడుతున్నారు. ఇది జగమెరిగిన సత్యం. ఇన్నేళ్లుగా నిద్రపోయిన సుప్రీం కోర్టు ఇప్పుడు మేల్కొని నేరస్తులుగా నిరూపింపబడిన వారిని ఎన్నికలలో పోటీ చేయకుండా శాశ్వత నిషేధం విధించాలని, దీనిమీద మూడువారాలలో అభిప్రాయాన్ని తెలుపమని కేంద్రానికి, ఎలక్షన్ కమిషన్‌కు ఆదేశాలను జారి చేసింది. నేరస్తులను లామేకర్సుగా చేస్తే ఏం ప్రయోజనం? లా బ్రేకర్సుగా మారిన సందర్భాలెన్నో మన ప్రజాస్వామ్యంలో చూశాం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### స్కూల్ బ్యాగ్ మోత తగ్గించాలి

పిల్లలకు బరువుగా అనిపించే బ్యాక్‌ప్యాక్‌ను మోసుకెళ్ళే సుపరిచితమైన దృశ్యం చాలా మంది తల్లిదండ్రులు, విద్యావేత్తలకు ఆందోళనకలిగిస్తుంది. పాఠ్యపుస్తకాలుపాఠశాలసామాగ్రి అభ్యాస ప్రక్రియలో అవసరమైన భాగం అయితే, భారీ సంచులు పిల్లల అభివృద్ధి చెందుతున్న శరీరానికి తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తాయి. బాల బాలికల విద్యాభ్యాసం లోపభూయిష్టమైన మన విద్యావిధానం వలన ఒత్తిడిమయంగా మారుతోంది. ప్రాథమిక దశ నుండే పిల్లలపై పెనుభారం మోపుతోంది. ఎల్ కె జి నుండి పదేసి కిలోల బరువును భుజాన్న వేసుకొని భారంగా స్కూలు వైపు అడుగులు వేసే ఆ అభం శుభం తెలియని చిన్నారులను చూస్తే ఎవరికైనా హృదయం ద్రవించక మానదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉచితాలపై మదింపు ఏది?

నేడు మహారాష్ట్ర మొదలుకొని ఢిల్లీవరకు ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా మహిళలు విద్యార్థివిద్యార్థినీలు, గృహిణులు అనే తేడాలేకుండా ఉచిత మంచినీరు నుండి మొదలు పెట్టి ఉచిత ప్రయాణం వరకు అన్ని ఉచితాల పెరు మీదుగా అభివృద్ధి నమూనా తయారు అవ్వడం ఎంతమాత్రం సమంజసం కాదు. ఎందుకంటే అన్ని ఉచితాలే చేస్తే ప్రభుత్వ ఖజానా డొల్లపోయి అప్పుల కుప్పలుగా తయారు అవుతున్నాయి. ఇదిఆర్థిక వ్యవస్థ కుప్పకూలడానికి సామాజిక చిలికకు దారితీస్తుంది.

-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారతీయుల బహిష్కరణ, సవాళ్లు

**అక్రమ వలసదారులపై అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న కఠినచర్యలు భారతీయ కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వారి జీవనోపాధి, పిల్లల విద్య, భవిష్యత్తు అనిశ్చితిలో పడుతున్నాయి. భారత ప్రభుత్వం అమెరికా అధికారులతో చర్చలు జరపాలి. బహిష్కరణలను తగ్గించేందుకు, భారతీయుల హక్కులను రక్షించేందుకు కృషి చేయాలి. బహిష్కరణల వల్ల భారతదేశంలో నిరుద్యోగిత, ఆర్థికభారం పెరగవచ్చు. అదేవిధంగా, అమెరికాలో భారతీయుల ప్రతిష్ఠకు కూడా దెబ్బతగలవచ్చు. ఈ పరిస్థితిలో భారత ప్రభుత్వం తన ప్రజల గౌరవాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలి. అమెరికా వంటి దేశాలతో వ్యూహాత్మక సంబంధాలు కొనసాగించడం ఒకవైపు అవసరం. అయినా, భారతీయుల హక్కులను, గౌరవాన్ని పరిరక్షించడం మరింత ప్రాధాన్యతనీయాల్సినాంశం. ఇతర దేశాల్లా గట్టిగా స్పందించి, అమెరికా నుండి సమాధానం కోరే ప్రయత్నంచేయాలి.**

ఎం.కె.కుమార్

అమెరికాలో అమర్ (పేరు మార్చబడింది) అనే భారతీయ అక్రమ వలసదారుని దినచర్య సాధారణంగా కనిపిస్తుంది. ఉదయం లేచి గ్యాస్ స్టేషన్‌కు నడిచి వెళ్లడం, రాత్రికి ఇంటికి తిరిగి వచ్చి కొంత టేక్‌అవే ఆహారంతినడం. కానీ దీని వెనుక అతను ఎప్పుడూ చట్టానికి దొరక్కుండా ఉండేందుకు తీసుకునే జాగ్రత్తలు, అనుభవించే భయం, ఎదుర్కొనే పరిమితులు చాలా ఉన్నాయి. అతను డ్రైవింగ్ లైసెన్స్ పొందలేదు, రిజిస్టర్డ్ ఉద్యోగం చేయలేదు, ఏ చిన్న పొరపాటు జరిగినా తనను పట్టుకొని బహిష్కరిస్తారన్న భయం అతనిలో ఉంటుంది. అది నిజానికి ఒక నిరంతరంగా దాక్కునే ప్రయాణమే. భారతదేశం నుండి చాలా మంది పత్రాలు లేని వలసదారులు అమెరికాలో ప్రవేశించేందుకు మధ్య మార్గాలను అనుసరిస్తారు. వీసా గడువు ముగిసినా ఉండిపోవడం. లేదా అక్రమ మార్గాల ద్వారా సరిహద్దులు దాటడం. ఈ ప్రమాదకర ప్రయాణానికి వారంతా భారీ మూల్యం చెల్లించాలి. అమెరికాలో పత్రాలు లేని వలసదారుల సమూహంలో భారతీయులు మూడవ స్థానంలో ఉన్నారు. తాజా పాలనలో ఇమ్మిగ్రేషన్ నియమాలు మరింత కఠినతరమవడంతో వారు మరింత ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇటీవల అమెరికా నుండి అనధికార వలసదారులైన భారతీయులను సంకెళ్లు వేసి, చేతులు, కాళ్లు కట్టివేసి బహిష్కరించడం తీవ్రంగా కలత కలిగించింది. ఈ వలసదారులు మెరుగైన జీవనం కోసం ప్రయత్నించారు. వారి పట్ల అనుసరించిన పద్ధతి మానవత్వంలేనిదిగా కనిపిస్తోంది. అక్రమంగా దేశంలో ప్రవేశించాలనుకోవడం తప్పే. అయినావారిపై ఇలా అమానుషంగా వ్యవహరించడం సమర్థనీయం కాదు. అమెరికాకు తన చట్టాలను అమలు చేసే హక్కుఉంది. ఈ తరహా చర్యలు మానవ హక్కులను ఉల్లంఘిస్తాయి. బహిష్కరణ ప్రక్రియలో గౌరవాన్ని కాపాడేలా చూడాల్సిన అవసరం ఉంది. కానీ, వీరిని నేరస్తుల్లా సంకెళ్లు వేయడం, నలభై గంటల పాటు కదలిక లేకుండా చేయడం, కనీస అవసరాలు కూడా అందించకపోవడం దయనీయ పరిస్థితిని సూచిస్తున్నాయి. ఈ విధానం చాలా దేశాల్లో వ్యతిరేకతను రేకెత్తించగా, భారతప్రభుత్వంమాత్రం దీనిపై గట్టి ప్రకటన చేయలేదు. గ్వాటెమాల, మెక్సికో, కొలంబియా వంటి దేశాలు తమ పౌరులపై ఇటువంటి అన్యాయాన్ని తీవ్రంగా ఖండించాయి. కానీ, భారత ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు నిరసన వ్యక్తం చేయలేదు. అమెరికా ప్రభుత్వం ఈ చర్యలను సమర్థించడానికి ప్రయత్నిస్తోంది. భారత ప్రభుత్వం తన పౌరుల గౌరవం కోసం ప్రశ్నించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అంతేకాక, భారత ప్రభుత్వం ఇటీవల అమెరికా నుండి దిగుమతులు చేసే కొన్ని ఉత్పత్తులపై సుంకాలు తగ్గించింది. ఇది సరైన సమయంలో తీసుకున్న నిర్ణయమా? భారతీయుల పట్ల అక్కడ అమానవీయంగా వ్యవహరించినప్పుడు, ఆ దేశానికి ఎలాంటి ఆర్థిక లాభాలు కలిగించే విధానాన్ని కొనసాగించడం సమంజసం కాదు. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ ఉద్యమం కఠినమైన వలస విధానాలను ప్రోత్సహిస్తోంది. అమెరికా ఫస్ట్ అనే సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చింది. ట్రంప్ నాయకత్వంలో, అమెరికా పరిశ్రమలను రక్షించేందుకు విదేశీ ఉత్పత్తులపై సుంకాలు పెంచారు. అక్రమ వలసలను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోవడం కొనసాగుతోంది. భారతీయుల పట్ల జాత్యహంకార ధోరణి పెరగడం మరింత ఆందోళన కలిగించే అంశం. అమెరికాలో భారతీయుల జనాభా గణనీయంగా పెరుగుతోంది. 2024 నాటికి, సుమారు 50లక్షల మంది భారతీయులు అమెరికాలో నివసిస్తున్నారు. అయితే, వీరిలో కొంతమంది అక్ర



మంగా నివసిస్తున్నారు. 2022 నాటికి, అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయుల సంఖ్య సుమారు 2,20,000గా ఉంది. అమెరికా ప్రభుత్వం అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తీసుకుంటోంది. 2009 నుండి 2024 వరకు, మొత్తం 15,668 మంది భారతీయులను అమెరికా నుండి బహిష్కరించారు. ఇటీవల, అక్రమంగా నివసిస్తున్న 205 మంది భారతీయులను అమెరికా నుండి భారత్‌కు పంపించారు. అమెరికాలోని అక్రమ భారతీయ వలసదారుల సంఖ్య 2015లో 560,000 నుండి 2022 లో 220,000కి తగ్గింది. 2020 నుండి అక్రమంగా అత్యధిక సంఖ్యలో అక్రమ భారతీయ వలసదారులున్న రాష్ట్రాలు అత్యధిక సంఖ్యలో చట్టబద్ధమైన భారతీయ వలసదారులు ఉన్న రాష్ట్రాలకు సమానం. కాలిఫోర్నియా, టెక్సాస్, న్యూజెర్సీ, న్యూయార్క్, ఇల్లినాయిస్ ఇందుకు ఉదాహరణ. కానీ ఒహియో, మిచిగాన్, న్యూజెర్సీ, పెన్సిల్వేనియాలలోని మొత్తం అనధికార జనాభాలో భారతీయులు 10శాతంకంటే ఎక్కువ మంది ఉన్నారు. టేనస్సీ, ఇండియానా, జార్జియా, విస్కాన్సిన్, కాలిఫోర్నియాలలోని మొత్తం భారతీయులలో నాలుగింట ఒక వంతు కంటే ఎక్కువ మంది అక్రమ భారతీయులున్నారు. నాలుగు కీలక రాష్ట్రాలైన మిచిగాన్, పెన్సిల్వేనియా, జార్జియా, విస్కాన్సిన్, మరో రెండు రెడ్ స్టేట్స్ అయిన టేనస్సీ, ఇండియానాలలో వారి జాతీయ వాటా కంటే అక్రమ భారతీయ వలసదారుల వాటా ఎక్కువగా ఉంది. ఇది రాజకీయ ప్రాముఖ్యతను కలిగించవచ్చు. ప్రవేశించే వారి సంఖ్య పెరిగినట్లు ఈ అధ్యయనం వెల్లడించింది. ట్రంప్ పాలనలో కఠిన వలస విధానాలు, గ్రీన్ కార్డు ఆమోద రేట్లు తగ్గడం, భారతదేశ ఆర్థిక అభివృద్ధి వంటి కారణాలు అక్రమ నివాసితుల తగ్గుదలకు దారితీశాయి. అయితే, మెక్సికో మార్గం నుండి కెనడా మార్గానికి మార్పు, పంజాబీ వలసదారుల పెరుగుదల, ఆశ్రయం దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరగడం తదితర అంశాలు కొత్త వలస ధోరణులను సూచిస్తున్నాయి. అమెరికా ప్రభుత్వం అక్రమ వలసదారులను నిర్బంధించి, అనంతరం స్వదేశాలకు పంపిస్తోంది. అయితే, "క్వాంటమా జైలు' వంటి ప్రత్యేక జైళ్ల గురించి ప్రామాణిక సమాచారం లేదు. ఆశ్రయం కోసం దరఖాస్తు చేసుకున్న భారతీయ వలసదారులలో పంజాబీ మాట్లాడేవారే అతిపెద్ద సమూహంగా ఉన్నారని వార్తలొచ్చాయి. 2001 నుండి 2022 మధ్య, భారత జాతీయులకు సంబంధించిన ఆశ్రయం కేసుల్లో మూడింట రెండు వంతులు (66శాతం) పంజాబీ మాట్లాడేవారే దాఖలు చేశారు. పంజాబీ తరువాత, భారతీయ ఆశ్రయం కోరే వారు మాట్లాడే ఇతర సాధారణభాషలు హిందీ (14శాతం), ఇంగ్లీష్ (8శాతం), గుజరాతీ (7శాతం) వున్నారు. పంజాబీ మాట్లాడేవారికి సంబంధించిన కేసులు కూడా ఆశ్రయం అభ్యర్థనలకు అత్యధిక ఆమోద రేట్లనుచూశాయి. 58శాతం హిందీ మాట్లాడేవారు, 25శాతం గుజరాతీ మాట్లాడేవారు ఆమోదం పొందగా, 63శాతంమందికి ఆశ్రయం మంజూరు చేయబడింది. ఈ పరిణామాలు అమెరికాలో నివసిస్తున్న భారతీయులపై ప్రభావం చూపుతున్నాయి. అక్రమంగా నివసిస్తున్నవారు తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు. భారత ప్రభుత్వం, అమెరికా ప్రభుత్వం కలిసి ఈ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలి. భారతీయులు ఉద్యోగ, విద్యా అవకాశాల కోసం అమెరికాకువలస వెళ్తున్నారు. అయితే, వీసా పరిమితులు, ఇమ్మిగ్రేషన్ నిబంధనల కఠినతరం కారణంగా కొంతమంది అక్రమంగా నివసించాల్సి వస్తోంది. అక్రమ వలసదారులపై అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న కఠినచర్యలు భారతీయ కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వారి జీవనోపాధి, పిల్లల విద్య, భవిష్యత్తు అనిశ్చితిలో పడుతున్నాయి. భారత ప్రభుత్వం అమెరికా అధికారులతో చర్చలు జరపాలి. బహిష్కరణలను తగ్గించేందుకు, భారతీయుల హక్కులను రక్షించేందుకు కృషి చేయాలి. బహిష్కరణల వల్ల భారతదేశంలో నిరుద్యోగిత, ఆర్థికభారం పెరగవచ్చు. అదేవిధంగా, అమెరికాలో భారతీయుల ప్రతిష్ఠకు కూడా దెబ్బతగలవచ్చు. ఈ పరిస్థితిలో భారత ప్రభుత్వం తన ప్రజల గౌరవాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలి. అమెరికా వంటి దేశాలతో వ్యూహాత్మక సంబంధాలు కొనసాగించడం ఒక వైపు అవసరం. అయినా, భారతీయుల హక్కులను, గౌరవాన్ని పరిరక్షించడం మరింత ప్రాధాన్యతనీయాల్సినాంశం. ఇతరదేశాల్లా గట్టిగా స్పందించి, అమెరికా నుండి సమాధానం కోరే ప్రయత్నంచేయాలి. ●

# వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువభారతం!

బి.మధుపాళి

భారతదేశ జనాభా నేడు 145 కోట్లు దాటింది. భారతీయుల సగటు వయస్సు 28.4 ఏళ్లు మాత్రమే ఉండడంతో మన దేశాన్ని యువ 'భారత్' అంటూ సగర్వంగా పిలుస్తున్నాం. దేశ జనాభాలో 14ఏళ్లలోపు జనాభా 24 శాతం, 25 ఏళ్ల లోపు జనాభా 50శాతం, 35 ఏళ్లలోపు జనాభా 65శాతం నమోదు అవుతున్నది. నేటి ఈ విచిత్ర పరిస్థితుల్లో ప్రపంచ యువత కేంద్రంగా భారత్ నిలుస్తున్నది. భారత్‌కు మాత్రమే సొంతమైన యువశక్తిని క్రమ పద్ధతిలో పెంచి పోషిస్తే రేపటి భారత భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదని అంచనా వేస్తున్నారు. నేటి యువ భారతానికి నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలు సమృద్ధిగా ఉన్న యువత తక్షణ అవసరంగా మారింది. మన యువతను సన్మార్గంలో నిలుపగలిగితే దేశ, విదేశాల్లో వారి అవసరం పెరిగి నిరుద్యోగం తగ్గడం, దేశం సమగ్రాభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేయడం సుసాధ్యం అవుతుందని మరిచిపోరాదు. కరోనా విపత్తు అనంతరం భారత ఆర్థిక గమనం మందగించడంతోపాటు ధనికుల సంపద పెరగడం, పేదలు నిరుపేదలుగా మారడం జరుగుతూ అసమానవతలు, ద్రవ్యోల్బణం క్రమంగా పెరుగుతున్నవేళ 2025 సంవత్సరమైనా మన ఆర్థిక అనారోగ్యాలకు సరైన ఔషధ చికిత్సలు అందించాలి. ప్రభుత్వాల నగదు బదిలీ సంక్షేమ పంపకాలు క్రమంగా పెరగడంతో పాటుమధ్య తరగతి, సంపన్న వర్గాలపై పన్నుల పోటు పెరగడం కూడా కొంత కలవం పెడుతున్నది. వేతనాలు తగ్గడం, ఉద్యోగ ఉపాధులు సన్నగిల్లడంతో పేదలు నలిగిపోతున్నారు. నేటి యువ భారతంలో ఉద్యోగ, ఉపాధుల కొరతతో యువశక్తి నిర్వీర్యం అవుతున్నదని, ప్రైవేటు రంగాలకు అందించే ఆర్థికవెసులుబాటు సబ్సిడీలను ఉద్యోగ ఉపాధుల కల్పనకు లింక్ చేయడం ఒక మంచి ప్రయత్నం అవుతుంది. కార్మిక వర్గ వేతనాలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరగకపోవడం, ధనిక మధ్య తరగతి వర్గాలు 30శాతం వరకు పన్నులు చెల్లించవలసి రావడం ప్రధాన సమస్యలుగా గుర్తించారు. ఉత్పత్తి ఆధార సబ్సిడీల కల్పన సరైన పద్ధతిలో సాగితే మాన్యుఫాక్చరింగ్ రంగాలు ఊపిరి పీల్చుకుంటాయి. అదే విధంగా ఉద్యోగ




కల్పన ఆధార సబ్సిడీలతో కూడా నిరుద్యోగానికి సమాధానాలు దొరుకుతాయని విశ్లేషిస్తున్నారు. దేశంతోపాటు భారతీయుల భవితను దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులు పెట్టడం సముచితంగా ఉంటుంది. మహిళా శక్తికి ఊతం ఇవ్వడం ఉద్యోగాల కల్పన, పన్నుల్లో రాయితీలు మరింత పెరగాలి. యువశక్తి అపారంగా ఉన్న యువభారతంలో విద్యకు బడ్జెట్ కేటాయింపులు రెట్టింపు కావాలి. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య బోధనలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. నాణ్యమైన విద్యతోపాటు నైపుణ్య వికాసానికి సమానంగా, సమతుల్యత పాటిస్తూ అధిక నిధులు కేటాయించాలి. పేదలకు నాణ్యమైన నైపుణ్యాలతో కూడిన విద్య లభిస్తేనేరేపటి యువభారతం అభివృద్ధిలో భాగస్వామి అవుతుందని తెలుసుకోవాలి. సేవా రంగాలు బలపడడం, నాణ్యమైన విద్య అందించడం సమాంతరంగా కొనసాగాలి. పేద వర్గాలకు ప్రైవేటు రంగంలో నాణ్యమైన విద్యను అందించే పాఠశాలలకు రాయితీలు లేదా ప్రోత్సాహకాలు అందించడం మంచి ఫలితాలను ఇవ్వవచ్చు. ఉపాధ్యాయులకు కాలానుగుణంగా శిక్షణలు లేదా రిఫ్రెషర్ కోర్సులు నిర్వహించడం, ఉపాధ్యాయుల కొరతలేకుండా చూడడం మరువరాదు. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం పాఠశాల విద్య సదుపాయాల పెంపులో తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇవ్వడమే కాకుండా రాజకీయంగా ఆప్‌పార్టీకి లబ్ధిచేకూరడం కూడా చూస్తున్నాం. విద్యకు సంబంధించిన పట్టాలు ఉండడం మాత్రమే ఉద్యోగ నియామకాలకు అర్హతకాదు. ఉన్నత విద్యతో పాటు నైపుణ్యాల పెంపుదలకు అధిక పెట్టుబడులు ఇవ్వడం నేటి డిజిటల్ యుగంలో కనీస అవసరమవుతున్నది. నాణ్యమైన విద్య అందిస్తూనే నైపుణ్య వికాస శిక్షణలు సమాంతరంగా ఏకకాలంలో కొనసాగాలి. నైపుణ్యశిక్షణకు అవసరమైనకేంద్రాలను ప్రభుత్వాలు నెలకొల్పడం, పేద వర్గాల యువతకు నైపుణ్య విద్యఅందించడం జరగాలి. ఉద్యోగ కల్పన ఆధార విద్యాసంస్థల స్థాపనకు ఊతం ఇవ్వాలి. మెడికల్ కాలేజీల్లో నర్సింగ్ కాలేజీలు, ఫార్మసిస్టులు, మెడి కల్ టెక్నీషియన్లకు శిక్షణ కేంద్రాలు కొనసాగితే దేశవిదేశీ వైద్యరంగాల్లో ఉద్యోగ నియామకాలు పెరుగుతాయి. ప్లంబర్లు, ఎలక్ట్రిఫికేషన్, కార్పెంటరీ లాంటి రంగాల్లో యువతకు తగు శిక్షణాకేంద్రాల ద్వారా అవసర నైపుణ్య విద్యను కల్పించాలి. ●

# వయోవృద్ధుల సమస్యలు పరిష్కారమయ్యేనా?



నేదునూరి కనకయ్య

కొడుకుల బిడ్డల నిరాదరణకు గురౌతున్న వారి కోసం కేంద్ర ప్రభుత్వం 2007లో తల్లితండ్రుల వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాన్ని తీసుకొచ్చింది. ప్రతి డివిజన్ స్థాయిలో ఒక ట్రిబ్యునల్ కమిటీ ఏర్పాటుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వృద్ధుల సమస్యల పరిష్కారం సంక్షేమం, హక్కుల రక్షణ కొరకు నియమావళిని రూపొందించారు. కమిటీకి 'ఛైర్మెన్'గా రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారి వ్యవహరిస్తారు. జిల్లా వికలాంగుల సహాయ సంచాలకులు వయోవృద్ధులు శాఖ సహాయ సంచాలకులు కన్వీనర్లుగా స్వచ్ఛంద సంస్థల నుండి ఒకరు లేదా ఇద్దరు ప్రతినిధులు వుంటారు. ఈ కమిటీకి కోర్టుకు వుండే అధికారాలు వుంటాయి. కమిటీ తల్లితండ్రుల కేసులు విచారించి 90రోజుల్లో తీర్పులు ఇస్తాయి. కాని క్షేత్ర స్థాయిలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం ఆశించిన విధంగా జరగడం లేదు. రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారి తన రెగ్యులర్ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం వల్ల సమయం లేకపోవడం వల్ల వయోవృద్ధుల సమస్యలు పరిష్కారానికి నోచుకోని స్థితి దాపురించింది. రాష్ట్రంలో వృద్ధులను బెదిరించి వారి ఆస్తులను తమ పేరు మీద రాయించుకోవడం రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఒంటరి వృద్ధులు ఆస్తులు కోల్పోయి బజారున పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్లు, ఒంటరి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలుపథకాలు ప్రవేశపెట్టడం అభినందనీయం. కానీ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరక్షరాస్యులైన వయోవృద్ధుల సంక్షేమం వారి హక్కుల రక్షణకు సమగ్రమైన చర్యలు చేపట్టాలి. వయోవృద్ధుల ఆస్తులు రాయించుకొని వారిని ఇంటి నుండి బైటకు గెంటి వేస్తున్నారు. వృద్ధాశ్రమాల్లో చేర్పిస్తున్నారు. బలవంతంగా వృద్ధుల చేత ఆస్తులు రాయించుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆస్తి విక్రయానికి సంబంధించిన సొమ్ము వృద్ధుని ఖాతాలో



జమ అయిన విషయం రూఢీ చేసుకుని అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వృద్ధులు నిరక్షరాస్యులు. వారికి బ్యాంక్ ఖాతాలుండవు. వారిని బెదిరించి శారీరకంగా మానసికంగా హింసిస్తున్నారు. ఇంటి నుండి గెంటివేసిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. డివిజన్ స్థాయి అధికారులు తమ రెగ్యులర్ ఉద్యోగ బాధ్యతల్లో తీరికలేకుండా వుండటంవల్ల వయోవృద్ధుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. మండల స్థాయిలో సీనియర్ సిటిజన్స్ చట్టం అమలుకు ప్రత్యేకనోడల్ అధికారిని నియమించాలి. ప్రభుత్వం ప్రతి మండల స్థాయిలో వయోవృద్ధులు సమస్యలు పరిష్కారం సంక్షేమం, హక్కుల రక్షణకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించాలి. గ్రామసభ సీనియర్ సిటిజన్స్ చట్టంపట్ల అవగాహన కల్పించాలి. గ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రామంలోని వృద్ధుల సంఖ్యపై సర్వే నిర్వహించాలి. గ్రామసభలో వయోవృద్ధుల పోషణసంక్షేమం హక్కుల రక్షణ సీనియర్ సిటిజన్స్ చట్టం పట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. అలాగే ప్రతి 3నెలలకు ఒకసారి గ్రామసభలో వృద్ధుల సమస్య ఎజెండాగా సమావేశం నిర్వహించాలి. వృద్ధుల ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధి పథకాల మీద చర్చ జరగాలి. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వయోవృద్ధుల జనాభా సేకరించి ప్రతినెలవృద్ధుల కొరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించాలి. ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు తల్లుల కమిటీలు మాదిరి వయోవృద్ధుల కమిటీ ఏర్పాటు చేయాలి. కేంద్రం వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన టోల్ ఫ్రీ నెంబర్ మీద విస్తృత ప్రచారం చెయ్యాలి. మీడియా ప్రసార మాధ్యమాలు ఎలక్ట్రానిక్ మీడియా క్రియాశీల పాత్ర పోషించాలి. ఉచితన్యాయ చైతన్య సదస్సులు నిర్వహించి భూమి యాజమాన్యం భూమిహక్కులు పేరు మార్పిడి వీలునామా సంరక్షణ చట్టాలమీద సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కల్పించాలి. గ్రామాల్లో వయో వృద్ధులను బెదరించి ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేసి కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు జరిమానాలు విధించి తిరిగి వయోవృద్ధుల ఆస్తిని వారి పేరు మీద రిజిస్టర్ చెయ్యాలి. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొనే సమస్యలు జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికార్లకు నివేదించాలి. వృద్ధులను మానవ వనరుల అభివృద్ధికి సారథులుగా సమాజం ప్రభుత్వం గుర్తించాలి. సామాజిక సంస్కృతికి నాగరికతకు సామాజిక మానవీయ విలువల ప్రదాతలుగా గుర్తించాలి. ●

17-2Pg5.qxd:17-2Pg5.qxd 1/1/02 6:10 AM Page 1





శనివారం న్యూఢిల్లీ స్టేషన్‌లో తొక్కిసలాట దృశ్యం


న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో బాధితుల రోదనల దృశ్యం

# అనూహ్య రద్దీ వల్లే తొక్కిసలాట

## న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ ఘటనలో 18 మంది మృతి

### మృతుల్లో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులు, పలువురికి తీవ్రగాయాలు

### మహాకుంభ్‌కు నాలుగు ప్రత్యేక రైళ్లు వేసినా తరగని రద్దీ

### మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం ప్రకటించిన రైల్వేశాఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** కుంభమేళాకు వెళ్లేప్రయాణీకులు ఒక్కసారిగా వెల్లువలా చొచ్చుకురావడంతో శనివారంరాత్రి న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాటజరిగి 18 మంది మరణించారు. మరికొందరు గాయపడ్డారు. మృతుల్లో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. 14,15 ప్లాట్‌ఫారాలపై ఈ దుర్ఘటన జరిగింది. ఘటనపై ప్రధానిమోడీ దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. మృతులకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతులపై రైల్వేశాఖ అధికారిక ప్రకటన ఏదీచేయలేదు. అత్యున్నతస్థాయి విచారణకు మాత్రం ఆదేశించింది. తొక్కిసలాటవల్లనే మరణాలు సంభవించినట్లు రక్షణ మంత్రిరాజ్‌నాథ్ సింగ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాలు తెలిపారు. తొక్కిసలాట నేపథ్యంలో రద్దీని నివారించేందుకు నాలుగు ప్రత్యేకరైళ్లను ఏర్పాటు చేసామని రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్ తెలిపారు. అనూహ్యరద్దీకారణంగా తొక్కిసలాట జరిగినట్లు వెల్లడి అయింది. 14వ నంబరు ప్లాట్‌ఫామ్‌పై ప్రయాగరాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండటంతో మహాకుంభమేళాకు వెళ్లేభక్తులు అక్కడకు చేరుకున్నారు. స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధానిఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటికోసం వచ్చిన ప్రయాణీకులు అదే సమయంలో 12,13,14 నంబరు ప్లాట్‌ఫారాలపై ఉన్నారు. దీనితో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగి తొక్కిసలాటకు దారితీసింది. బీహార్ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ కోసం ప్రయాణీకులు ఎగబడ్డారు. భారీ లగేజ్‌పట్టుకుని ఒకరిని ఒకరు తోసుకుంటూ రైలు ఎక్కేప్రయత్నాలు చేసారు. ఒక వృద్ధురాలిని ఎమర్జెన్సీ కిటికీనుంచి లోనికి నెట్టేందుకు ప్రయత్నించగా ఆమె అందులోనే ఇరుక్కునిపోయింది. దర్భంగావెళ్లే రైలు ప్లాట్‌ఫామ్‌పైకి రాగానే రైలులోకి ఎక్కేందుకు రిజర్వేషన్‌లేని, ధృవీకరణలేని ప్రయాణీకులందరూ ఎగబడ్డారు. కిటికీల్లోంచి లగేజిలను విసురుతూ సీట్లుముందుగానే ఆపేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలోనే అడ్డొచ్చినవారిని నెట్టివేయడం గందరగోళానికి దారితీసింది. కనీసం అక్కడ ఆర్పీఎఫ్ సిబ్బంది ఒక్కరు కూడా లేకపోవడం న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లోని దారుణ పరిస్థితులు స్పష్టంచేస్తున్నాయి.

**అనౌన్స్‌మెంట్లవల్లనే తొక్కిసలాట**

తొక్కిసలాటకు ఢిల్లీరైల్వేస్టేషన్‌లో కుంభమేళాకు వెళ్లే రైళ్లపేర్లలో గందరగోళం ఆక కారణం కాగా రైల్వే అధికారులుచేసిన అనౌన్స్‌మెంట్లు కూడా కొంత ఆదుర్దా, తొక్కిసలాటకు దారితీసాయి. తొలుత ప్రయాగరాజ్ స్పెషల్‌రైలు ప్లాట్‌ఫామ్ నెంబరు 16పైకి వస్తుందని ప్రకటించారు. మరోవైపు 14వ నెంబరు ప్లాట్‌ఫామ్‌పై ప్రయాగరాజ్ ఎక్స్‌ప్రెస్ అప్పటికే ఉంది. అదే రైలు అనుకుని కొందరు అక్కడకు చేరారు. అనౌన్స్‌మెంట్ వినగానే తాము ఎక్కాల్సింది 16వ నంబరు ప్లాట్‌ఫామ్‌పై ఉన్నరైలు అని మళ్లీ అక్కడకు పరుగులుతీసారు. వందలమంది ప్లాట్‌ఫామ్ 16వైపు తోసుకువెళ్లారు. అప్పటికే 12,13,14 ప్లాట్‌ఫారాలు ప్రయాణీకులతో క్రిక్కిరిసిపోయాయి. దీనికి తోడు16 వైపు వెళ్లేవారి హడావుడితో తొక్కిసలాట జరిగింది. ఆసమయంలో ప్రయాగరాజ్‌కు నాలుగు రైళ్లు ఉన్నాయి. వాటిలోమూడు ఆలస్యం కావడంతో చాలామంది 14వ నంబరు ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చారు. ఒకరైల్వేస్టేషన్‌లో ఎప్పుడూ ఇంతమంది ప్రయాణీకులను చరిత్రలోనే చూడలేదని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. అధికారులు అక్కడే ఉన్నారు. ప్రయాణీకుల సంఖ్య ఒక్కసారిగాపెరిగిపోవడంతో నియంత్రణ ఎవ్వరితరం కాలేదని చెప్పారు. రాత్రి 10 గంటలసమయంలో తొక్కిసలాట జరిగిందని, 18 మంది చనిపోగా డజన్లకొద్దీ గాయపడ్డారు. మృతులకు రైల్వేశాఖరూ.10 లక్షలచొప్పున పరిహారం కూడా ప్రకటించింది.

**నిర్లక్ష్యం, నిర్వహణలోపం: రాహుల్‌గాంధీ**

రైల్వేశాఖ నిర్లక్ష్యంతోనే ఈ దుర్ఘటన జరిగిందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన చేసిన పోస్టులో తొక్కిసలాట తనను ఎంతో బాధించిందన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నిర్వహణలోపం, నిర్లక్ష్యంకారణంగానే అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థత వల్లనే ఈ దుర్ఘటన జరిగిందన్నారు. మరణించిన, గాయపడినవారి ఖచ్చితమైనగణాంకాలు తెలియచేయాలని, రద్దీ నియంత్రణకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కుంభమేళాకు రైల్వేశాఖ అదనపు ప్రత్యేక రైళ్లు ఎందుకు నడపలేదన్నారు. కాంగ్రెస్ అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేకూడా ఇవే ఆరోపణలు చేసారు. ఇది కేవలం ప్రభుత్వం, రైల్వేశాఖ అసమర్థత, నిర్లక్ష్యంవల్లనే జరిగిందని ఆరోపించారు.


## రైల్వే తొక్కిసలాటపై విచారణకు ద్విసభ్యకమిటీ ఏర్పాటు

**ఉత్తరరైల్వే ప్రకటన**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగి 18 మంది ప్రయాణీకులు మృతిచెందిన ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనపై దర్యాప్తుజరిపేందుకు ద్విసభ్య కమిటీని రైల్వేశాఖ ఏర్పాటుచేసింది. నార్తరన్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్‌నర్సింగ్ డియో, ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ కమిషనర్ పంకజ్‌గాంగ్వార్‌లతో ఈ కమిటీ ఏర్పాటుచేసినట్లురైల్వేశాఖ ప్రకటించింది. ఈ ఘటనపై ఈ కమిటీ అత్యున్నతస్థాయి విచా రణ జరుపుతుందని వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా రైల్వేస్టేషన్‌లోని విడియో ఫుటేజిలన్నీ భద్రంగా ఉంచాలని కమిటీ ఆదేశాలిచ్చింది. శనివారం రాత్రి పదిగంటలప్రాంతంలో ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో ఈఘటన జరిగిన సంగతి తెలిసిందే. 18 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో తీవ్రగాయాలపాలయ్యారు.

## ఇది రైల్వేశాఖ నిర్లక్ష్యం, వైఫల్యమే

### రైల్వేశాఖ మాజీ మంత్రి లాలూప్రసాద్ యాదవ్



**పాట్నా, ఫిబ్రవరి 16:** కుంభమేళా రద్దీనేపథ్యంలో ఢిల్లీ రైల్వేస్టేషన్‌లోజరిగిన తొక్కిసలాటపై రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ స్పందించారు. మహాకుంభమేళా అర్థరహితమని అన్నారు. రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాటకు రైల్వేనే కారణమని అన్నారు. రైల్వే మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కుంభమేళాకు వెళ్లేప్రయాణీకులతో ఢిల్లీ రైల్వేస్టేషన్ కిటకిటలాడింది. ఈనేపథ్యంలో శనివారం రాత్రి తొక్కిసలాట జరిగింది. 18 మంది మరణించి పలువురు గాయపడ్డారు. రైల్వే మాజీ మంత్రి కూడా అయిన లాలూప్రసాద్ యాదవ్ ఈఘటనపై స్పందించారు. కేంద్రంలోని బిజెపిపై మండిపడ్డారు. తొక్కిసలాట ఘటన చాలా బాధాకరం, కేంద్రప్రభుత్వం ఏర్పాట్లలో లోపాన్ని ఇది బయటపెట్టింద.ఇ ఈ సంఘటన తర్వాత రైల్వే మంత్రి రాజీనామా చేయాలి. ఇది రైల్వేపూర్తి వైఫల్యం అని విమర్శించారు. యుపిలోని ప్రయాగరాజ్‌కు పెద్దసంఖ్యలో జనవం వెళ్లడంపైనా స్పందిస్తూ కుంభమేళాకు అర్థంలేదు. ఇది అర్థరహితం అని అన్నారు.

## మృతులకు రూ.10 లక్షలచొప్పున పరిహారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** కుంభమేళాకు ప్రయాణీకులు పోటెత్తడంతో శనివారం న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 18 మంది మరణించగా అనేక మంది గాయపడ్డారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలుఇస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పగాయాలు అయినవారికి లక్ష ఇస్తామని ప్రకటించారు. మృతుల్లో బీహార్‌కు చెందిన తొమ్మిదిమంది, ఢిల్లీకి చెందిన ఎనిమిదిమంది, హర్యానాకు చెందిన ఒకరు ఉన్నారు. ప్రస్తుతం పరిస్థితిఅదుపులోఉందని అదనపు భద్రతా బలగాలను మొహరించినట్లు అధికారులు తెలిపారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం:** రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించడం బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢసానుభూతి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు అమె తన సోషల్‌మీడియా పోస్టులో పేర్కొన్నారు. యూపీ ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్‌సైతం విచారం వ్యక్తంచేసారు. రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ తొక్కిసలాట నేపథ్యంలో రద్దీని నివారించేందుకు నాలుగు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశామన్నారు. సంఘటన దురదృష్టకరమని భారీ సంఖ్యలో ప్రయాణీకుల రద్దీ ఒక్క సారిగా తోసుకురావడంవల్లనే ఇలా జరిగిందన్నారు.

## హిందూ సమాజం ఐక్యంగా ఉండాలి

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**కోల్‌కతా, ఫిబ్రవరి 16:** ప్రపంచంలోని వైవిధ్యాన్ని ప్రజలు ఆమోదించాల్సిన అవసరం ఉందని 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఉంటుందనే సత్యాన్ని హిందూ సమాజం విశ్వసిస్తోందన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని బర్ధమాన్‌లోని సాయ్ మైదానంలో జరిగిన ఆర్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో భాగవత్ మాట్లాడుతూ మనం కేవలం హిందూ సమాజంపైనే ఎందుకు దృష్టి పెడతామని ప్రజలు తరచుగా అడుగుతారని అన్నారు. దీనికి సమాధానంగా దేశంలో బాధ్యతాయుతమైన సమాజం ఏదన్నా ఉందంటే.. అది కేవలం హిందూ సమాజమేనని తాను చెబుతానని అన్నారు. హిందూ సమాజం మరింత ఐక్యంగా ఉండాలని మోహన్ భాగవత్ పునరుద్ఘాటించారు. మంచి సమయాల్లోనూ సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని దానికి సమాజయంలోని ప్రజల మధ్య ఐక్యత అవసరమని అన్నారు. ప్రజలు దేశాన్ని పాలించిన చక్రవర్తులు, మహారాజులను గుర్తు పెట్టుకోరని.. తండ్రి వాగ్దానాన్ని నెరవేర్చడానికి 14 యేళ్ల వనవాసం చేసిన రాజును గుర్తుంచుకుంటారని అన్నారు. 200 యేళ్ల పాటు మన దేశాన్ని పాలించిన బ్రిటిషు వారు దేశ ప్రజలను విడదీయాలని చూశారన్నారు. స్థానిక ప్రజలు దేశాన్ని పరిపాలించడానికి పనికిరారని ప్రచారం చేసి, భారత దేశ చరిత్రను బ్రిటిష్ పాలకులు వక్రీకరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బర్ధమాన్‌లో ఆరెస్సెస్ సమావేశం నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరగా మొదట పశ్చిమ బెంగాల్ పోలీసులు నిరాకరించారు. తర్వాత దీనిపై కోల్‌కతా హైకోర్టుకు వెళ్లి అనుమతులు పొందారు.

## బ్రెజిల్ రియో డీజెనీరోలో బ్రిక్స్ సదస్సు




**రియోడీజెనీరో(బ్రెజిల్), ఫిబ్రవరి 16:** ఐదు దేశాల కూటమి బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ఈసారి బ్రెజిల్ లోని రియో డీజెనీరోలో జరుగుతుందని అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. జులై 6,7 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనున్నట్లు బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వియెరా అన్నారు. బ్రిక్స్ దేశాల అభివృద్ధి సహకారం ప్రజల జీవితాలు మెరుగు పరిచేందుకు ఈ సదస్సుల్లో పలు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాది అక్టోబరులో రష్యాలోని కజన్ నగరం వేదిగా ఈసదస్సు జరగింది. ప్రధానినరేంద్రమోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అద్యక్షుడు జిన్‌పింగ్‌తో సహా పలువురు అధినేతలు వచ్చారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలోని పరిస్థితులు, ఉగ్రవాదం వంటి కీలక అంశాలపై దేశాల అధినేతలు చర్చలుజరిపారు. ఈ సమావేశంలోనే భారత్‌చైనాల సరిహద్దు వివాదంపై కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నారు. బ్రిక్స్ దేశాలు ఉమ్మడి పౌర కరెన్సీ రూపొందించడంపై దృష్టి సారించాలని పుతిన్ ఆసదస్సులో పిలుపునిచ్చారు. ప్రస్తుతం కూటమిలోని దేశాలు డిజిటల్ కరెన్సీ వాడుకునేందుకు భారత్‌తో కలిసి రష్యాపనిచేస్తుందన్నారు. ఈ ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తీవ్రంగా పరిగణిస్తూ డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని చెలామణీలోకి తెస్తే ఆదేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తామని హెచ్చరించారు.

## సిఇసి, సిబిఐ నియామకాల కమిటీలో సిజెఐ ఎందుకు?

### ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ అభ్యంతరం



**భోపాల్, ఫిబ్రవరి 16:** కార్యనిర్వాహక నియామకాల ప్రక్రియలో చీఫ్‌జస్టిస్ ఆఫ్ ఇండియా భాగస్వాములయ్యే వ్యవస్థపై ఉపరాష్ట్రపతి ధన్‌కడ్ విస్మయం వ్యక్తం చేసారు. భోపాల్‌లోని నేషనల్ జుడీషియల్ అకాడమీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మనదేశంలో ఏదైనా ప్రజాస్వామ్యంలో సిబిఐ డైరెక్టర్‌ఎంపిక వంటి కార్యనిర్వాహక నియామకాల ప్రక్రియలో చట్టప్రకారం సిజెఐ ఎలా పాల్గొంటారని, హేతుబద్ధత ఏంటి, దీనినిపునఃసమీక్షించాలి. కచ్చితంగా ఇది ప్రజాస్వామ్యంలో అమలుకాని అంశం. కార్యనిర్వాహక వ్యవస్థనియామకాల్లో సిజెఐను ఎలా భాగస్వామిచేస్తాం అని ధన్‌కడ్ ప్రశ్నించారు. అయితే ఎంపికలో సిజెఐ ఉండటం వల్ల నియామకాలు మెరుగ్గా ఉంటాయని సీనియర్‌న్యాయవాది షోయబ్ ఆలం అన్నారు. సిజైఐ ఉండాలని అప్పుడే న్యాబద్ధంగా జరుగుతుందని న్యాయవాది మోహిత్‌మాథుర్ అన్నారు. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామక ప్యానెల్‌నుంచి సిజెఐని తప్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అంశం ఇప్పటికే సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. సిబిఐ డైరెక్టర్ తోపాటు ఇతర నియామకాల ఎంపిక కమిటీలో సిజెఐ ఉండవద్దని సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది చెపుతూ జ్యూడిషియల్ ట్రిబ్యునళ్ల ద్వారా జరిగే నియామకాల్లో సిజెఐ ప్రమేయం ఉండవచ్చని అన్నారు. అయితే అధికశాతం సిజెఐ ఉంటేనే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

## ఇతర ప్రాజెక్టులకు మళ్లిస్తున్న ఆర్మీ ఆహారనిధులు!

### ఆర్మీ డాట్‌కామ్ సంచలన ఆరోపణలు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 16:** అమెరికా ఆర్మీ ఆహారం కోసం సైనికులనుంచి సేకరించిన నిధుల్లో అత్యధికశాతం ఇతర ప్రాజెక్టులకు మళ్లిస్తున్నట్లు ఆదేశ మిలిటరీ డాట్‌కామ్ తీవ్రస్థాయిలో విమర్శించింది. నిధుల్లో సగంకంటే తక్కువ మాత్రమే సైనికులభోజనాలకు వినియోగిస్తున్నట్లు వెల్లడించింది. వారి ఆహారంకోసం మొత్తం 225 మిలియన్ డాలర్లుసేకరించగా వాటిలో కేవలం 74 మిలియన్‌డాలర్లు మాత్రమే ఖర్చయిందని నివేదిక చూపించింది. బ్యారక్‌లలో ఉంటున్న ప్రతి సైనికుడి వేతనం నుంచి ప్రతినెలా 460 డాలర్లు కట్‌చేస్తారని, సిబ్బందికి ఆహారం అందించేందుకు ఈ నిబంధన విధించినట్లు అధికారి ఒకరు తెలిపారు. ఇందులో భాగంగా 2024లో దేశంలో పలుస్థావరాల్లోని సైనికులనుంచి 225 మిలియన్ డాలర్లు తీసుకున్నారని వాటిలో కనీసం 151 మిలియన్ డాలర్లు ఇతరప్రాజెక్టులకు మళ్లించారని మిలిటరీ డాట్‌కామ్ విశ్లేషించింది. వారినుంచి సేకరించిన వాస్తవనగదు మరింత అధికంగా ఉండే అవకాశం ఉన్నట్లు సందేహాలు వ్యక్తం చేసింది. జార్జియాలోని ఫోర్ట్ స్టీవర్ట్‌లో సైనికులనుంచి 17 మిలియన్ డాలర్లు వసూలుచేస్తే ఆ మొత్తంలో కేవలం 2.1 మిలియన్ డాలర్లు మాత్రమే ఖర్చు చేసినట్లు నివేదికలు తెలిపాయి. ఫుడ్‌కోసం కేటాయించిన నిధుల్లో సుమారు 87 శాతం ఇతర ప్రాజెక్టులకు మళ్లించినట్లు తెలిపాయి. సైనికుల ఆహారం నుంచి నిధులను దొంగిలిస్తూ సైనిక సంసిద్ధతను సాధించడం సాధ్యం కాదని రిపబ్లికన్స్ సభ్యుడు జుల్‌టోకుడ అన్నారు. సుమారు 151 మిలియన్ డాలర్లు సేకరించారని అవసరాలకు తగినట్లు మాత్రం ఆహారం అందించలేకపోయారన్నారు. సైనికులు ఆహార కొరతను ఎదుర్కొంటున్నారన్నారు. నాణ్యమైన ఆహారం అందడంలేదని అధికారులు కూడా ఫిర్యాదులు చేస్తున్నారు. ఉడికీ ఉడకని మాంసం, నాసిరకం కూరగాయలతో భోజనం పెడుతున్నట్లు తెలిపారు.

## నెపోలియన్‌తో పోల్చుకుంటూ ట్రూత్‌లో ట్రంప్ పోస్ట్!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 16:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి పాలనలో సంస్కరణల జోరును పెంచిన విషయం తెలిసిందే. నిత్యం పదులసంఖ్యలో కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేస్తున్నారు. వీటిలో అక్రమ వలసలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలు, ట్రాన్స్‌జెండర్లు, యుఎస్ సైన్యంలోపనిచేయకుండా నిషేధం, ప్రభుత్వ నియామకాలపై నిషేధం, క్యాపిటల్ హిల్ కేసుల్లో క్షమాబిక్ష, మస్క్ నేతృత్వం వహిస్తున్న డోజ్‌కు కీలకబాధ్యతలు ఇవ్వడం ఫెడరల్ వర్క్‌ఫోర్స్ తగ్గించేప్రయత్నాలు జన్మతఃవచ్చే పౌరసత్వం రద్దు వంటి అంశాలపై పలు కేసులు ఎదుర్కొంటున్నారు. యుఎస్ రాజ్యాంగానికి విరుద్ధంగా ఆయన ఈ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఇప్పటికే ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై తన సొంత మీడియా ట్రూత్‌లో ఆయన మాట్లాడుతూ తన దేశాన్ని రక్షించేవాడు ఎటువంటి చర్యలు తీసుకున్నా అది చట్టాల్ని ఉల్లంఘించినట్లు కాదని ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ చేసిన వ్యాఖ్యలను షేర్‌చేసారు. దీనితో ఆయన తన చర్యలను సమర్థించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఫ్రాన్స్‌ను నపోలియన్ పాలిస్తున్న వేళ తన నిరంకుశపాలనను సమర్థిస్తూ తరచూ ఆయన వ్యాఖ్యలుచేసారు. ట్రంప్‌నకు బద్ధవిరోధి అయిన కాలిఫోర్నియా సెనేటర్ ఆడమ్ షిఫ్ ఎక్స్‌వేదికగా స్పందిస్తూ అమెరికా అధ్యక్షుడు నిజమైన నియంతలా మాట్లాడారని అన్నారు. అంతర్జాతీయ కార్యక్రమాలకు యుఎస్‌ఎయిడ సంస్థ అందిస్తున్న నిధులను కూడా నిలిపి వేస్తున్నట్లు ట్రంప్ సర్కారు ప్రకటించింది. ఈ ఆదేశాలపై ఫెడరల్ జడ్జి అమీర్ ఆలీ తాజాగా తాత్కాలిక స్టే ఉత్తర్వులు ఇచ్చారు. తన ఉత్తర్వులు అమలుచేస్తున్నదీ లేనిదీ కూడా ఐదురోజుల్లో తెలపాలని ట్రంప్ సర్కారును ఆదేశించారు.

## ఆర్జేడి ఎమ్మెల్యే సోదరులు కిడ్నాప్ చేసి కొట్టారని జెడియునేత ఫిర్యాదు



**పాట్నా, ఫిబ్రవరి 16:** ఆర్జేడి ఎమ్మెల్యే ఆతడి సోదరులు తనను కిడ్నాప్‌చేసి కొట్టారని, బలవంతంగా మూత్రం తాగించారని జెడియునేత ఆరోపించారు. అంతేకాకుండా ఆయన ఇదే అంశాన్ని వివరిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీనితో ఆర్జేడి ఎమ్మెల్యేపై కేసు నమోదుచేసారు. అయితే ఈ ఆరోపణలను ఆయన ఖండించారు. బీహార్‌లోని పూర్ణియా జిల్లాలో ఈసంఘటన జరిగింది. అధికార జెడియుకు చెందిన బైసీబ్లాక్ ఉపాధ్యక్షుడు మహ్మద్ రెహాన్ ఫజల్, ఆర్జేడికి చెందిన బైసి ఎమ్మెల్యే సయ్యద్ రుక్నుదీన్ అహ్మద్‌లపై పలు ఆరోపణలుచేసారు. దళిత మహిళకు చెందిన భూవివాదంలో తనను కిడ్నాప్‌చేసినట్లు తెలిపారు. తనను బైక్‌పై ఎక్కించుకుని ఎమ్మెల్యే నివాసానికి తీసుకెళ్లి రాడ్లు కర్రలతో దారుణంగా కొట్టారని తాగేందుకు నీళ్లు అడిగితే బలవంతంగా మూత్రం తాగించారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదుచేసారు. తీవ్రంగా గాయపడిన జెడియు నేత మహ్మద్ రెహాన్‌ఫజల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తుచేసారు. సేకరించిన ఆధారాల మేరకు ఆర్జేడీ ఎమ్మెల్యే సయ్యద్ రుక్నుద్దీన్ ఆతడి ఐదుగురు సోదరులపై పలు సెక్షన్లకింద పూర్ణియా పోలీసులు కేసు నమోదు చేసారు. ఆర్జేడి ఎమ్మెల్యే అరెస్టుకోసం వారంట్‌జారీచేస్తామని ఎస్పీ చెప్పారు. జెడియు నేత మహ్మద్ రెహాన్ ఫజల్ ఆరోపణలను ఆర్జేడి సయ్యద్ రుక్నుద్దీన్ తోసిపుచ్చారు. ఈ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితం, నిరాధారమైనవని అన్నారు. తానుకూడా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసానని చెప్పారు. మజ్లిస్ పార్టీ నుంచి 2022లో ఆయన ఆర్జేడిలో చేరారు.

## అమెరికా మద్దతులేకుంటే మనుగడ కష్టమే..

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ




**క్యీవ్, ఫిబ్రవరి 16:** అమెరికా మద్దతు లేకుండా రష్యాదాడులను ఢీకొనడం ఉక్రెయిన్‌కు కష్టమేనని అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. అమెరికా రష్యా అధ్యక్షుల మధ్య ఇటీవలచోటుచేసుకున్న ఫోన్ సంభాషణ నేపథ్యంలో ఒక అంతర్జాతీయ వార్తాసంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో మాట్లాడుతూ అమెరికా మద్దతులేకుండా ఉక్రెయిన్‌మనుగడ చాలాకష్టం అసాధ్యం కూడా. వారి మద్దతు లేకుండా మేంజీవించే అవకాశాలు కూడా చాలా తక్కువ అని ఆయన అన్నారు. యుద్ధాన్ని ముగించాలని పుతిన్ కోరుకోవడం లేదన్నారు. విరామసమయంలో మరింతసిద్ధం కావడం, సైనిక బలగాల శిక్షణ, రష్యాపై విధించిన కొన్ని ఆంక్షలను తొలగింపచేసుకోవడంకోసం పలు ఒప్పందాలుచేసుకోవాలని ఆయన భావిస్తున్నట్లు చెప్పారు. మ్యూనిచ్‌లో జరిగిన భద్రతా సదస్సుల్లోమాట్లాడిన జెలెన్‌స్కీ ఐరోపాగురించి కీలక వ్యాఖ్యలుచేసారు. రష్యాతో ఐరోపాకు ప్రమాదం పొంచి ఉందని, ఐరోపా ఇప్పటికైనా మేలుకొని సొంతంగా సైన్యం సిద్ధంచేసుకోవాలనిసూచించారు. గతంలోలా ఐరోపాకు అమెరికా అండగా నిలవదన్న ఆయన త్వరలో ఐరోపాపై రష్యా దాడిచేసే అవకాశం ఉందన్నారు. మరోవైపు రష్యాతోట్రంప్ జరుపుతున్న చర్చల్లో ఉక్రెయిన్ భాగస్వామ్యం లేకపోవడంపై జెలెన్‌స్కీ అసంతృప్తి వ్యక్తంచేసారు. యుద్ధం ముగింపుకోసం తీవ్రప్రయత్నాలు చేస్తున్న డొనాల్డ్‌ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీలతో వేరువేరుగా సంప్రదింపులు జరిపారు. పుతిన్‌తో దాదాపు గంటన్నరపాటు చర్చలు జరిపినట్లు స్వయంగా తెలిపారు. నాటోలో ఉక్రెయిన్ చేరిక ఆచరణాత్మక సాధ్యం కాదని భావిస్తున్నట్లు చెప్పిన ట్రంప్ గతంలో కోల్పోయిన భూభాగాన్ని తిరిగిపొందే అవకాశం కూడా ఉక్రెయిన్‌కు లేదన్నారు.

## బాణాసంచా కర్మాగారంలో పేలుడు: ఇద్దరు మృతి



**ముంబై, ఫిబ్రవరి 16:** బాణసంచా కర్మాగారంలో పేలుడు జరిగి భవనం కూలిపోయింది. ఈ సంఘటనలో ఇద్దరు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసుకువచ్చేందుకు సహాయక చర్యలు చేపట్టారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఆదివారం కొత్వాల్‌బుడిలోని ఓ బాణసంచా కర్మాగారంలో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి అక్కడి బిల్డింగ్ కూలిపోయింది. శిథిలా కింద కొందరు చిక్కుకున్నారు. భయాందోళన చెందిన కార్మికులు అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. కాగా, ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## భారత్‌లో ఓటింగ్ పెంపునకు అమెరికా నిధులు

### 21 మిలియన్ డాలర్లు నిలిపివేసిన డోజ్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 16:** అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో వృథా వ్యయం కట్టడే లక్ష్యంగా రూపొందించిన డోజ్ (డిఓజిఈ) విభాగం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా వివిధ దేశాలకు అమెరికా అందించే నిధులకు కోత విధిస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లో జరిగే ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్లను రద్దు చేసినట్లు పేర్కొంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డోజ్) ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. డోజ్ విభాగం తాజా నిర్ణయంపై బిజెపి నేత అమిత్ మాలవీయ స్పందించారు. 'ఓటర్ల సంఖ్య పెంచేందుకు 21 మిలియన్ డాలర్లా? ఇది భారతదేశ ఎన్నికల ప్రక్రియలో ప్రత్యేక భాగంకాదు. దీని నుంచి ఎవరు లాభపడుతున్నారు? అధికార పార్టీ మాత్రం కాదు' అని మాలవీయ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

**బంగ్లాదేశ్‌కు 29 మిలియన్ డాలర్లు:** బంగ్లాదేశ్‌లో రాజకీయ స్థిరత్వాన్ని మెరుగుపరిచేందుకు అందిస్తున్న 29 మిలియన్ డాలర్లకు కూడా డోజ్ కోత విధించింది. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజీనామా తర్వాత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఇక నేపాల్, కంబోడియా, ఆసియా వంటి పలు దేశాలకు కూడా వివిధ రూపాల్లో అమెరికా అందించే సాయాన్ని నిలిపివేశారు.

17-2Pg6exHMNWJQE.qxd:17-2Pg6exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1



### నవ వధువుకు కట్నం వేధింపులు..

# 5 కోట్లు ఇచ్చినా తప్పని తిప్పలు


**విజయవాడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో కట్నం కోసం నవ వధువుకు వేధింపుల గురిచేస్తున్న ఘటన బయటపడింది. రూ.5 కోట్లు ఇచ్చినా. పెళ్లైన రెండు రోజులకే కట్నం వేధింపులు మొదలయ్యాయి. వేధింపులు తాళలేని వధువు భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. భర్త, మామపై ఐపీసీ సెక్షన్ 498ఎ వరకట్న నిషేద చట్టం సెక్షన్ 3,4 ల కింది కేసు నమోదు చేసి పోలీసులు కోర్టుకు హాజరుపరిచారు. తండ్రీ కొడుకులకు 14 రోజుల డిమాండ్ విధించి నెల్లూరు సెంట్రల్ జైలుకు పంపించారు. ఈ కేసును గమనిస్తే చెరుకూరి లక్ష్మణరావు విజయవాడ ఆర్టీసీలో కంట్రోలర్‌గా పనిచేస్తున్నారు. ఆయన కుమారుడు హేమంత్ అజయ్ అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. కర్ణాటక రాయచూర్‌లోని ఏక్లాస్పూర్ చౌదరీస్ కాలనీలో ఉండే వెలిసేటి ప్రసన్నకుమార్ చౌదరి పెద్ద ఆసామి ఆయన కుమార్తె లక్ష్మి కీర్తన చౌదరికి అజయ్‌తో పెళ్లి నిశ్చయించారు. కూతురు సుఖపడుతుందని వివాహానికి ముందు నగదు, స్థిరాస్థులు, బంగారం వెండి మొత్తం కలిపి సుమారు రూ.5 కోట్లు కట్నంగా ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ నెల 7న రాయచూర్‌లో కీర్తన, అజయ్ పెళ్లి ఘనంగా జరిగింది. ఈ నెల 9 న నిడమానూరులో ని ఓ ఫంక్షన్ హాల్లో రిసెప్షన్ కూడా ఘనంగా జరిగింది. వివాహం జరిగిన రెండు రోజులకు లక్ష్మి కీర్తన చౌదరికి కట్నం వేధింపులు మొదలయ్యాయి. మరో రూ.50 లక్షలు తేవాలని అజయ్, లక్ష్మణరావు ఆమె వత్తిడి తెచ్చారు. కట్నం కోసం నవ వధువును తండ్రి, కొడుకులు బంధించారు. ఆమె తప్పించుకుని భవానీపురం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపిన పోలీసులు నిందితు లపై. ఐపీసీ సెక్షన్ 498ఎ , వరకట్న నిషేధ చట్టం సెక్షన్లు 3,4 కింద కేసు నమోదు చేశారు. తండ్రి కొడుకులను కోర్టుకు హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించింది.



రైల్వే తెలుగు మీడియం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన దక్షిణ మధ్య రైల్వే తెలుగు మీడియం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఆనందోత్స హాలు,భావోద్వేగాల మధ్య జరిగింది. సా ధ్నిక రైల్వే తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో 1983-84విద్యా సంవత్స రంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు,నాలుగు దశాబ్దాలకు తమ అలనాటి బాల్య మిత్రులను కలుసుకొని అలనాటి తమ తీపి,మధుర జ్ఞాప కాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పి,తమ ఉన్నతికి పాఠశాల ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం వందశాతం ఉండేదని విద్యార్థుల హర్షద్వానాల మధ్య వెల్లడించారు. అయిన చెదరని బెదరని చెలిమే తమది..చెరగని తరగని స్నేహం తమది..జీవితమంతా విడదీయలేని వాడని వీడని బంధం తమది అంటూ ఆటపాటల్లో పోటీలే మరిచిపోయి చక్కగా ఒక్కటిగా తిరగలేదా అంటూ తమ ఉన్నతికి మూలకారణమైన తెలుగు మీడియం ఉన్నత పాఠశాలను కాలక్రమేణా రైల్వే యాజమాన్యం వ్యవస్థలో మార్పుల ప్రభావంతో 2021ఏప్రిల్ 30నుంచి మూసివేయడం పట్ల పలువురు విద్యార్థులు బరువెక్కిన వేదనాభరిత హృదయంతో భావోద్వేగానికి లోనుకావడం చూపరులను కంటతడి పెట్టించింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు డాక్టర్ జి.ఏ ఖాదీర్ జానీ,రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, సయ్యద్, బబ్లూ,కుమార కోటప్ప,ఖాదర్ వలీ,నౌషాద్, జఫ్రుల్లా ఖాన్‌లతో పాటు దేశ విదేశాలలో నివసిస్తున్న తమ సహవిద్యార్థులను కలుసుకుని ఆనందోత్స హాలతో గడిపారు. బతుకు తెరువుకై వెళ్తున్నాం మళ్లి ఎప్పుడో..ఎక్కడో. కలుసుకుందామంటూ టాటా చెప్పుకుంటూ కార్యమాన్ని ముగించారు.






ఐఐటి వేదికపై మాట్లాడిన వక్తలతో ప్రొఫెసర్ సత్యనారాయణ

# ఐఐటిలో సింపనీస్ ఆఫ్ సెరెండిపిటీ కార్యక్రమం

### హాజరైన పలువురు ప్రొఫెసర్లు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ఎంతో ఆసక్తిగా ఎదురుచూసినన టెడ్ మరియు ఈవెంట్, సింపనీస్ ఆఫ్ సెరెండిపిటీని నిర్వహించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రొపెసర్ సత్యనారాయణ ప్రారంభోపన్యాసంతో ప్రారంభమైంది. అనిశ్చితిని స్వీకరించే శక్తిని నొక్కిచెప్పడం ద్వారా ఈరోజుకోసం టోన్‌సెట్ చేశారు. ప్రముఖ వక్తలలో డాక్టర మారల్ యూజర్లు, ఇరాన్ జన్మించిన మోటార్‌బైకింగ్ ప్రపంచ రికార్డు హోల్డర్. ఆమె వేదికపైకి తన చైతన్యవంతమైన ఉనికిని తెచ్చిపెట్టింది. ప్యాషన్ డిజైనర్, ఆర్టిస్ట్, మార్కెటింగ్ ప్రొపెషనల్ మరియు మహిళల హక్కుల న్యాయవాది. ఆము మోటార్ సైకిల్‌లో ఆమె అసమానమైన వియాలుసాధించినందుకు 'క్వీన్ ఆఫ్ సూపర్‌బైక్స్ ఆఫ్ ఇండియా' బిరుదును పొందింది. మైండ్‌పై పట్టు సాధించడమే అతిపెద్ద సవాలని ఆమె నొక్కి చెప్పారు. బైకింగ్‌ను ఆమె ధ్యానం యొక్క రూపంగా అభివర్ణించారు.మరియు ఒకరి కలలను మార్గదర్శక కాంతిగా అనుసరించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఆమె ఆ కలల యొక్క తిరుగులేని అన్వేషణను ప్రొత్సహించింది. డాక్టర్ ధృవ్ ఛౌహాన్ పిజిషియన్ మరియు ఇండియన మెడికల్ అసోసియేషన్ కోఆర్డినేటర్ కూడా కీలక వక్తగా ఉన్నారు. వైద్యులకోసం సంస్కరణలను ప్రోత్స హించడంలో చురుగ్గా పాల్గొన్నాడు. ఆయన శక్తివంతమైన ఆయుధంగా మానవ మనస్సు గురించి మాట్లాడుతూ తన జీవిత అనుభవాల నుంచి అంతర్దృష్టులను పంచుకుంటూ మగ మానసిక ఆరోగ్యం యొక్క సహజశాంతి స్థితి మరియు మానవత్వం సృష్టించిన గందరగోళం మధ్య వ్యత్యాసాన్ని ప్రతిభింబించాడు. ఈఎస్‌డిఎస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు పీయూష్ సోమాని మొదటి తరం వ్యవస్థాపకుడిగా తన ప్రయాణం నుంచి అంతరదృష్టులను పంచుకున్నారు. ఇంగ్లీష్‌వేల్ సర్ అని పిలవబడే మిస్టర్ శివ్‌వాట్స్ కూడా ఫీచర్ చేసిన వక్తలలో ఉన్నారు. సివిల్ సర్వెంట్‌గా మారిన మాజీ డెంటిస్ట్ డాకర్టర్ తనూజైన్ వేదికను అలంకరించారు. కార్యక్రమానికి తిరుపతిలోని ఐఐటి విద్యార్థులు, వివిధ కళాశాలల నుంచి హాజరైన విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్ఫూర్తి దాయకమైన చర్చలు అర్ధవంతమైన చర్యలకు దారితీశాయి.





మంత్రి లోకేష్,ప్రభాస్‌లకు ఆహ్వాన పత్రికలు అందిస్తున్న ఎంఎల్ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి

# శివయ్య ఉత్సవాల్లో భాగస్వాములు కండి: ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి చరిత్రలో లేని విధంగా ఈ ఏడాది స్వామి అమ్మవార్లకు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రియే పట్టు వస్త్రాలను అందించుటకు రావటం ప్రాధాన్యత సంతరించుకకుంది. ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రంలో రెండు సార్లు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఒక సారి ఉన్నారు.అంతేకాక ఆయన సొంత జిల్లా. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న శ్రీకాళహస్తీశ్వరుడు వెలసిన దివ్యక్షేత్రం.1999 నుంచి శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలను అందించే సంప్రదాయాన్ని అప్పటి మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రవేశ పెట్టారు. ఆయన తనయుడు సాక్షాత్తు ముఖ్యమంత్రిచే అందించే ప్రయత్నంలో విజయం సాధించారని చెప్పవచ్చు.ఈ నెల 25న సాయంత్రం 4.30గంటలకు అందిస్తారని చెబుతున్నారు.

**లోకేష్, ప్రభాస్‌లకు ఆహ్వానం:**

యువ నాయకుడు సాంకేతిక శాఖ మంత్రి నారాలోకేష్ నెల్లూరుజిల్లా పర్యటనకు వచ్చినపుడు ఆయనకు రేణిగుంట విమానాశ్రయంల ఆహ్వానం అందించారు.అలాగే సుధీర్‌రెడ్డి స్నేహితుడు, శ్రీకాళహస్తిలో వ్యాపార సంబంధాలున్న సినీ నటులు యువతరం హిరో ప్రభాస్‌ను ఆహ్వానించారు.

# సామాన్యభక్తులకు రెండు క్యూలైన్లు ఏర్పాటు

### హోంశాఖ మంత్రి వంగల పూడి అనిత

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలలో సామాన్యభక్తులకు రెండుక్యూలైన్లలో సుదర్శనం కల్పించుటకు చర్యలు తీసుకున్నామని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగల పూడి అనిత అన్నారు. ఆదివారం హోంశాఖ మంత్రి ఆలయంలో సమగ్రంగా పరిశీలించారు.మార్పులు చేర్పులను పరిశీలించారు.ఈ శివరాత్రికి గతంలో ఒకే క్యూలైన్లో సామాన్యభక్తులకు అనుమతించే వారని ఈ సారి ఆ విధానాలకు స్వస్తి చెప్పామని మంత్రి అనిత ప్రకటించారు.గతం కన్నా భిన్నంగా కూటమి పాలనలో ధార్మిక కార్యక్రమాలు నిర్వహించుటకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. అందుకే తాము అన్ని శివాలయాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అనిత వివరించారు. శ్రీకాళహస్తిలో జరిగే ప్రధాన ఉత్స వాలు 5 రోజులలో వచ్చిన భక్తుల భద్రతకు పెద్ద పీట వేస్తున్నామని మంత్రి వివరించారు. వచ్చిన భక్తుల వాహనాలను పార్కింగ్‌కు 11 పాయింట్లు ఏర్పాటు చేసామన్నారు. అన్ని కూడా 700 మీటర్ల లోపలే ఉండేటట్లు వివరించారు. అలాగే భద్రత దృష్ట్యా అంబులెన్సు లు అందులో ఆక్సి జన్, వైద్యసిబ్బందిని నియ మిస్తున్నట్లు మంత్రి వివరించారు. మూడు డ్రోన్లను ఏర్పాటు చేసుకున్నామన్నారు. 450 సిసి కెమెరాలు పార్కింగ్‌ల వద్ద పోలీసులు,విచారణ కేంద్రాలు, సమాచార కేంద్రాలు ఏ ర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. భక్తులకు సుదర్శనంతో పాటు సత్వర దర్శనానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు మంత్రి అనిత వివరించారు. రాత్రి 2 గంటల నుంచి రెండవ రోజు కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు దర్శనాలకు అనుమతిస్తామన్నారు. గతం లో సామాన్య భక్తులకు ఒకే క్యూలైన్ ఏర్పాటు చేసేవారన్నారు. సుమారు 50వేల కుపైగా సామాన్యభక్తులు వస్తున్నట్లు ఆలయ రికార్డులను బట్టి తెలుస్తుందన్నారు.కాబట్టి రూ.50ల టిక్కె ట్లును రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.రెండు లైన్లలో సామాన్య భక్తుల్ని అను మతిస్తామన్నారు. ఇక రూ.200ల టిక్కెట్లును రూ.250 టిక్కెట్లుగా మార్చామన్నారు.

మిగిలిన టిక్కెట్లు యథాతథంగా ఉంటాయని మంత్రి అనిత వివరించారు. ఉత్స వాలు జరిగే 13రోజులు భక్తులకు ఉచిత లడ్డు, మహిళలకు జాకెట్,పసుపు కుంకుమ అందిం చుటకు నిర్ణయించినట్లు మంత్రి వివరించారు. చిన్నపిల్లలకు జియోట్యాగ్ ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలోశాసనసభ్యుడు బొజ్జల వెంకటసు ధీర్‌రెడ్డి, ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి, ఎఎస్‌పి రవి మనోహారాచారి, ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, డియ స్పి నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాయలంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనిత

### మంగంపేట బరైటీస్ ఖనిజం బల్క్ టెండర్లతో

# రాష్ట్ర ఖజానాకు రూ.967కోట్ల ఆదాయం

### ఎ.బి గ్రేడ్ టెండర్లు తెరిస్తే మరో 1300కోట్లు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాష్ట ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా కనీసం 5వేల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకొని అందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో 20శాతం నిధులు ఒక్క బరైటీస్ బల్క్ టెండర్లలోనే ఆదాయం లభించింది. ఉమ్మడి కడప జిల్లా ఓబుళవారి పల్లె మండలంలో ఏపీఎండీసీకి బరైటీస్ ఆదాయమే ప్రధాన వనరు. గత నెలాఖరున ఏపీఎండీసీ మంగంపేట ప్రాజెక్టులో కోటి మెట్రిక్ టన్నులు పైబడి నిల్వ ఉన్న లో గ్రేడ్(సీ+, డీ+, డబ్ల్యూ)లో ఖనిజానికి బల్క్ టెండర్లు నిర్వహించింది. ఈ టెండర్లలో ఎంప్రెడా, జింటెక్స్ కంపెనీలు పోటీ పడ్డాయి. అయితే ప్రతి ఏటా టెండర్లో ఖనిజం ఆర్డర్ దక్కించుకునే సంస్థలు 120కోట్లు ప్రతి సంవత్సరం ఎక్స్‌మైన్ ట్యాక్స్ కట్టాలని నిబంధన పెట్టారు. అంతేకాకుండా 24కోట్లు ఫెర్‌పార్మెన్స్ సెక్యూరిటి డిపాజిట్‌ను కూడ చెల్లించేలా శరతు పెట్టారు. దీంతో ఎంప్రెడా సంస్థ 60లక్షల టన్నుల బల్క్ టెండర్‌ను కైవసం చేసుకుంది. టన్ను 1198 రూపాయలు చొప్పున కొనుగోలు చేసేందుకు టెండర్‌లో కోడ్ చేసింది. దీంతో ఎంప్రెడాకే బరైటీస్ లో గ్రేడ్ బరైటీస్ ఖనిజం టెండర్ దక్కింది. ఒక మెట్రిక్ టన్ను 1198రూపాయలతో పాటు వివిధ ట్యాక్సు లు సినరేజ్ చార్జీ, సీజీఎస్టీ, ఎస్‌జీఎస్టీ ఇతర ట్యాక్స్ లతో కలిపి మెట్రిక్ టన్ను 1612రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. దీంతో 60లక్షల మెట్రిక్ టన్నుల లో గ్రేడ్ ఖనిజం బల్క్ టెండర్లు అయిదేళ్లలో విక్రయించేందుకు ఏపీఎండీసీ పిలిచిన టెండర్ల ద్వారా 967కోట్ల ఆదాయం ఏపీఎండీసీకి లభించనుందని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఎంప్రెడా సంస్థ ఏపీఎండీసీ నిబంధన మేరకు 120కోట్లు చెల్లించి అగ్రిమెంట్ కూడ కుదర్చుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా మంచి రోజు కావడంతో శనివారం నుంచే బల్క్ టెండర్లలలో భాగంగా లో గ్రేడ్ ఖనిజం తరలింపు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇకపోతే ఏపీఎండీసీ మరో 26లక్షల హై గ్రేడ్ బరైటీస్ ఖనిజం టెండర్లను కూడ తెరవాల్సి ఉంది. టెండర్ల ప్రక్రియ పూర్తి అయినా కోర్టు ఆదేశాలతో ఇంకా టెండర్ ఓపన్ చేయునట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఖజానాకి ఈ ఖనిజం ద్వారా 1300కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఈ నెలా ఖరులోగా హై గ్రేడ్ ఖనిజం టెండర్లు ఓపెన్ చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.



# పూలే దంపతుల ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, మంత్రి నారాయణ

**నెల్లూరు,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం:** జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని హర్యాన గవర్నర్ దత్తాత్రేయ, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణలు పేర్కొ న్నారు. హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయతో కలిసి మహాత్మ జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహానికి ఆవిష్కరించిన మంత్రి నారాయణ. బండారు ఈశ్వరమ్మ పొదుపు గ్రూపు వారి సౌజన్యంతో జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని పుప్పల వీదిలోని సత్రం బడి(యడ్లపల్లి వెంకటేశ్వర్లు నగర పాలక ఉన్నత పాఠశాల) ఆవరణలో ఏర్పాటు చేసిన పూలే దంపతుల విగ్రహాలను హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర పురపాలక శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దులన అజీజ్, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆర్డీఓ అనూష, భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, బీసీ సంఘ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు పొదుపు గ్రూపు సభ్యులు పాఠశాల విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికి గరవ్నర్ దత్తాత్రేయను, మంత్రి నారాయణను సత్క రించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి సారిగా మహిళలు చదువుకోవాలని సంకల్పించిన ఆదర్శమూర్తులు పూలే దంపతులు అని అన్నారు. పూలే దంపతుల విగ్రహాలను మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సమానత్వానికి పూలే దంపతులు ఎనలేని కృషి చేశారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నది ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తుందన్నారు. గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ పూలే దంపతుల విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశానికి ఎనలేని సేవలందించి ఆదర్శంగా నిలిచిన మహాత్మ పూలే రావు సావిత్రిబాయి పూలే దంపతులు అని అన్నారు. దేశ ప్రజల ఐక్యమత్యంతో సామాజిక న్యాయం సాధ్యమన్నారు.



ఆదివారం నెల్లూరులో జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాన్ని ఆవిష్కరించిన హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రే, మంత్రి నారాయణ

# హెల్త్ కార్డుపై వైద్య సేవలు ఎక్కడ?

### జెఎసి నేతలు కెవి.శివారెడ్డి, ఎ.విద్యాసాగర్

**విజయవాడ.ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులు, ఉపాధ్యాయ, పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలకై నిర్దేశింపబడిన హెల్త్ కార్డులు నిరర్థకంగా ఉన్నాయని జేఏసీ చైర్మన్ ఏపీ ఎన్జీజిఓ అసోసియేషన్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు కేవీ శివారెడ్డి తెలిపారు. విజయవాడ గాంధీనగర్లోని ఎన్జీ జిఓ హోమ్‌లో ఆదివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ ల్యాబ్ టెక్నీషియన్స్ రాష్ట్ర సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శివారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉన్నాయని గత ప్రభుత్వంలో ఉద్యోగులు సంబంధించిన ప్రతి విషయం పెండింగ్‌లో ఉన్నదని, కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఎన్జిజీవో రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి ఏ. విద్యాసాగర్ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్స్ జీవితకాలంలో ఒక్క ప్రమోషన్ కూడా నోచుకోలేదని కనీసం ఒక ప్రమోషన్ వచ్చేటట్లు ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయవలసినదని దీనిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం చేసేటట్లు ఎన్జీవో సంఘం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే 100 గ్రాఫ్ కి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. వేతన సవరణ కమిటీ ఏర్పాటు, పెండింగ్ లో ఉన్న డీఏ ల విడుదల, జిపిఎఫ్ సరెండర్ లీవ్ మరియు ఎపిజిఎల్ఐ బకాయిల చెల్లింపు వంటి అంశాలపై ఉద్యోగులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం దృష్టి సారించి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. లాప్ టెక్నీషియన్స్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు వేణు ప్రధాన కార్యదర్శి ఎంఎస్ మూర్తి ల్యాబ్ టెక్నీషియన్స్ మరియు కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ సంబంధించిన వివిధ సమస్యలను ఎన్జి జీవో జేఏసీ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్జిజీవో సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు దస్తగిరి రెడ్డి, జగదీశ్వరరావు, రంగారావు, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నాయకులు ఘంటా కిషోర్,శ్రీధర్‌బాబు, కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు అజయ్ కుమార్ ఫార్మసీ టెక్నీషియన్ అసోసియేషన్ నాయకులు శ్రీ రత్నాకర్ రాష్ట్రంలో 26జిల్లాలనుంచి రెగ్యులర్ ల్యాబ్ టెక్నీషియన్స్,కాంట్రాక్ట్‌ల్యాబ్ టెక్నీషియన్స్, ఔట్సోర్సింగ్‌ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.





ఆదివారం ఆంధ్రప్రదేశ్ ల్యాబ్ టెక్నీషియన్స్ రాష్ట్ర సమావేశంలో జేఏసీ నేత కేవీ శివారెడ్డి

# లైంగిక నేరాల నియంత్రణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు: డిజిపి హారీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలు చిన్నారులు, వృద్దులపై జరిగే లైంగిక నేరాల నియంత్రణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటుచేస్తున్నట్లు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రకటించారు. నేరగాళ్ల నుంచి ఎలాంటి ముప్పు ఎదురైనా వెంటనే ఘటనా స్థలానికి చేరుకునేలా సత్వర స్పందన దళాలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఆయా నేరాల నియంత్రణకు సంబంధించి పోలీసు చేపడుతున్న చర్యలు కార్యాచరణపై ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.అన్నమయ్య జిల్లాలో యువతిపై యాసిడ్ దాడి, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇటీవల హేయమైన నేరాలకు పాల్పడ్డవారికి జీవితఖైదు లేదా మరణశిక్ష విధించేలా పోలీ సు శాఖ పరంగా అన్ని చర్యలూ తీసుకుం టున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీ సుల సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్లు 100 లేదా 112కు కాల్‌చేయండి, పోలీసులు నిమిషాల్లో మీ వద్దకొచ్చి కాపాడతారు. నేరం జరిగే అవకాశ ముందని భావిస్తే ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేయొచ్చునన్నారు. ఇటీవల రాష్ట్రంలో హేయమైన నేరాలకు పాల్పడినవారిని గమనిస్తే 20-75 ఏళ్ల వయసు వారున్నారు.





# పసిప్రాయంలో ప్రసవిస్తూ.. పైలోకాలకు!

### పలమనేరులో అమానుషం..

**పలమనేరు,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** ఓ మైనర్ బాలిక పసిప్రాయంలో ప్రసవిస్తూ..పైలోకాలకు పోయిన అమానుష సంఘటన పలమనేరు రూరల్ మండలంలో చోటుచేసుకుంది.ఈ బాలిక గుట్టుచప్పుడు కాకుండా 9 నెలల గర్భాన్ని మోసింది. ఈ సంఘటన చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం,పలమనేరు రూరల్ మండలం టి.వడ్డూరు గ్రామంలో చోటు చేసుకుంది. పలమనేరు సిఐ నరసింహారాజు కథనం మేరకు టి.వడ్డూరు గ్రామానికి చెందిన ఓ బాలిక (15)పెంగరగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది.ఈ నేపథ్యంలో బాలిక గతవారం రోజుల క్రితం బంగారుపాళ్యం మండలం గుంతూరు గ్రామంలోని తన సోదరి ఇంటికి వెళ్లింది.అయితే శనివారం బాలిక మూర్ఛవచ్చి పడిపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్యులు బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా బాలిక 9నెలల గర్భిణీ అని పురిటినొప్పులు వస్తున్నాయని, బాలిక పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శనివారం రాత్రి బాలిక చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ మగబిడ్డకు జన్మనిచ్చి కోమాలోకి వెళ్లగా పుట్టిన బిడ్డ పరిస్థితి కూడా విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు.చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కోమాలో ఉన్న బాలిక ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు సిఐ తెలిపారు. దీనిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఆయన పేర్కొన్నారు.

# వేదోక్తంగా దుర్గమ్మ ఆలయంలో సంకటహార చతుర్ధి

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** దుర్గమ్మ వారి ఆలయంలో ఆదివారం సంకటహార చతుర్ది హోమం వేదోక్తంగా నిర్వహించారు. గణేశునికి పంచద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి దూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన సులోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక స్తోత్ర పారాయణలను నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకురాలు శైలజ తో పాటు పలు ప్రాంతాలకు చెందిన మహిళా భక్త బృందాలు పాల్గొని శ్రీ లలితా సహస్ర నామం, ఖడ్గమాల, తదితర శ్రీ అమ్మవారి స్తోత్రాలను భక్తితత్పరతతో పారాయణ చేశారు.



గణేశునికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకస్వాములు

# హారీశ్‌రావు పిఎ వంశీకృష్ణ అరెస్ట్

**హైదరాబాద్ (పంజగుట్ట), ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:** రాష్ట్ర రాజకీయాల్లో సంచ లనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పిఏ వంశీకృష్ణతోపాటు ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేయడంతోపాటు బెదరింపులకు పాల్పడిన ఆరోపణలతో వంశీకృష్ణతో పాటు సంతోష్‌కుమార్, పరశురాములును అదుపులోకి తీసుకున్నారు. చక్రధర్‌కు బెదరింపు కాల్స్, మెసేజ్‌లు చేస్తూ డబ్బులు వసూలుచేశారని ముగ్గురు నిందితులపై ఆరోపణలు ఉన్నాయి. కేసులో ఏ1గా హారీశ్ రావు,ఏ2గా రాధాకృష్ణన్‌రావుఉన్నారు. సిద్దిపేట జిల్లాలో చక్రధర్‌గౌడ్ ఎలాం టి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా వంశీకృష్ణ, సంతోష కుమార్, పరశురాములు కలిసి ఒక్రైతు గుర్తింపు కార్డులతో సిమ్ కార్డు కొనుగోలు చేసి బెదరింపులకు గురిచేస్తున్నారని ఆరోపణలున్నాయి. ఆరోగ్యశాఖ మంత్రిగా హారీశ్ రావు ఉన్నప్పుడు ఆయన పేషీలో వంశీకృష్ణ పనిచేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం 17 ఫిబ్రవరి 2025




## జనసేనలోకి 'కొల్లి'

సింహాచలంకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

శ్రీకనక మహాలక్ష్మి ఆలయ మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం సహా పార్టీలో చేరిన 39వ వార్డు నేతలు

- వార్త 8లో..



ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు అభినందనలు తెలిపిన అభిమానులు



ఎయిర్ పోర్టులో మంత్రి నారా లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన ఎంపీ శ్రీభరత్ మరియు కూటమి నాయకులు.



సింహాద్రినాధునికి బంగారు శఠగోపురంలు బహూకరణ

- మిగతా 8 లో..

# తండ్రే మహా నీచకుడు..!!

- కూతురు వరసైన కుమార్తె పై బాబాయి కీచక పర్వం
- ఆమెకు వివాహం అయిన వదలని కీచకుడు
- గర్భం దాల్చిన మహిళ
- విజయవాడ ఆస్పత్రిలో తండ్రి గా సంతకం
- మలేషియా తీసుకు వెళ్లి గుట్టు గా కిడ్నప్..!
- ఆమె ఆస్తుల సైతం దోచుకున్న ఘనుడు
- సీపీ శంఖబ్రత బాగ్చీ సీరియస్ చర్యలతో నిందితుడు కి అరదండలు



**విశాఖ క్రైం :ఫిబ్రవరి16 ప్రభాత వార్త**

ఇటీవలి కాలంలో వావివరసలు మంటకలిసిపోతున్నాయి. కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రే పశువుగా మారిపోయి కన్నబిడ్డల శీలాన్ని కాటేస్తున్నాడు. తాజాగా బాబాయి వరసైన వ్యక్తి కామంతో కళ్ళుమూసుకుని కూతురు వరసైన ఆమెను గర్భవతిని చేశాడు. ఈ విషయం బయటకు చెప్తే తనను చంపేస్తానని బెదిరించాడు. అంతటితో ఆగకుండా ఆమె వద్ద ఉన్న నగదు, నగలను దోచుకున్నాడు. ఆమెకు వివాహం అయిన సరే బలవంతం గా ఆమె పై అఘాయిత్యానికి పాల్పడేవాడు. అతని ద్వారా ఆమె గర్భవతి కావడం అనే విషయం అందరికి తెలిసిపోవడంతో ఆ భార్యాభర్తలు విడిపోయారు. ఆమె మళ్ళీ రెండో వివాహం చేసుకుంది. అప్పటికి కూడా ఆమె బాబాయి వదలకుండా ఆమెను లైంగికంగా వేధించడం మొదలుపెట్టాడు. అతని టార్చర్ ను భరించలేక ఆమె పోలీసులను ఆశ్రయించింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. విశాఖలోని పెందుర్తి ప్రాంతంలో ప్రహల్లాదపురం ఈ ఘటన చోటుచేసుకుంది. బాధిత మహిళ చిన్నతనంలోనే తన తల్లి చనిపోవడం,తండ్రి వేరే వివాహం చేసుకొని వదిలి వెళ్లిపోవడంతో అమ్మమ్మ తాతయ్యల వద్ద ఉండేది. ఆమె అమ్మమ్మ పులి జ్యోతి, తాత దేవేంద్రరావు ఆమెను పెంచి, చదివించారు. 2012 సంవత్సరంలో ఆమె తాతయ్య మరణించారు. అప్పటి నుంచి ఆమె తన అమ్మమ్మ తో కలిసి ఉంటుంది. దీని కారణంగా ఆమె అమ్మమ్మ తన పిన్నిని అంటే తన సొంత తల్లి చెల్లెలిని, ఆమె బాబాయిని వారి పైభాగంలో ఉండమని చెప్పడంతో వారు అప్పటి నుంచి అక్కడ వారికి తోడుగా ఉన్నారు. ఆమె పిన్ని ,ఆమె బాబాయిది కులాంతర వివాహం. 2012 సంవత్సరంలోనే ఆమె అమ్మమ్మ అనారోగ్యంతో మరణించింది. మరణం తరువాత, ఆమె పిన్ని, బాబాయి పెబ్బల్ రవికుమార్ ఆమెను తమ పైభాగంలో వారితో కలిసి ఉండమని చెప్పారు. ఆమెకు వారసత్వంగా వచ్చిన ఆస్తి, డబ్బు వాటాను ఆమె వద్దే ఉన్నట్లు బాబాయి గమనించాడు. 2013 సంవత్సరంలో బాబాయి ఆమెను నమ్మించి,చినముషిడివాడలోని విశాల్ మార్ట్ సమీపంలో ఒక స్థలాన్ని కొనుగోలు చేసి దానిని రిజిస్టర్ చేస్తానని రూ.13,50,000 లు ఆమె వద్ద నుంచి తీసుకున్నాడు. సర్వే నెం.182/2లో ఉన్న 216 చదరపు గజాల స్థలం ఆమెకు తప్పు సర్వే నంబర్ చూపించి తనను మోసం చేశాడని ఆమె గ్రహించింది. తర్వాత ఆమె తన బాబాయి రవి కుమార్‌ను మోసం గురించి ప్రశ్నించింది. ఇదిలా ఉండగా 2013 నుండి ఆమె బాబాయి రవి కుమార్ తన పిన్ని ఇంట్లో లేని సమయం చూసి అనేకసార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఆమె ఎవరికైనా లేదా ఆమె పిన్నికి చెప్పడానికి ప్రయత్నిస్తే ఆ సమయంలో ఈ రవి కుమార్ ఆమెను వేధించాడు. భౌతికంగా హింసించడం కూడా చేసేవాడు. ఆమెను చంపేస్తాను అని కూడా బెదిరించాడు.ఆమెకు వేరే మార్గం లేకపోవడంతో మానసికంగా బాధపడడం మొదలెట్టింది. తర్వాత ఆమె పిన్ని , బాబాయి తమ సమీప బంధువుతో ఆమెకు వివాహం చేశారు. ఆ తర్వాత ఆమె తన భర్తతో శ్రీకాకుళం వెళ్ళింది. వివాహం అయిన ఐదు నెలలకే ఆమె బాబాయ్, పిన్ని ఆమెకు, ఆమె భర్తకు మధ్య గొడవలు పెంచారు. ఆ తర్వాత వారు ఆమెను హైదరాబాద్ నుండి విశాఖపట్నం తీసుకువచ్చారు. మళ్ళీ, ఈ రవికుమార్ ఆమెపై నిరంతరం లైంగిక దాడి చేయడం

తరువాయి 8లో..

### విద్యావంతులైన లాయర్లు
# పార్టీకి అవసరం
### ఎమ్మెల్యే వంశీకృష్ణ




**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త :**

విద్యావంతులైన లాయర్ల సేవలు పార్టీకి ఎంతో అవసరమని జనసేన పార్టీ విశాఖపట్నం అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం విశాఖపట్నం లీగల్ సెల్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో లీగల్ సెల్ ముఖ్య సమావేశం జరిగింది. కార్యక్రమంలో అడిషనల్ అడ్వకేట్ జనరల్ సాంబశివ ప్రతాప్, ఎంఎస్ఎంఈ చైర్మన్ శివశంకర్ ని ఘనంగా సన్మానం జరిగింది. కార్యక్రమంలో పలువురు సభ్యులు లీగల్ విభాగం ను పటిష్టం చేయుటకు పలు సూచనలు సలహాల పై చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

తరువాయి 8లో..

# 'విశ్వ గురు' పేరూరి చిన్ని స్వామి
### భోగి లింగేశ్వర స్వామి ఆలయ అర్చకునికి అవార్డు

**అనకాపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త :**

పడిన కష్టానికి ఫలితం తప్పక ఉంటుంది. అనకాపల్లి శ్రీ భోగ లింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు పేరూరి చిన్ని స్వామి ని ఆదివారం హైదరాబాద్ లో వివేకానంద ఐకాన్ నేషనల్ అవార్డు సంస్థ " విశ్వ గురు" అవార్డు తో ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రధాన అర్చకులలో ఒకరైన చిన్ని స్వామి కి దేవీ దేవతామూర్తుల అలంకరణ విభాగంలో చేసిన విశేష కృషి కి ఈ అవార్డు దక్కింది. 27 సంవత్సరాలుగా అంకితభావంతో భగవంతుని సేవలో తరిస్తున్న చిన్ని స్వామి కి కీలకమైన విశ్వ గురు అవార్డు దక్కడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అందునా భగవంతుని సేవలో మమేకమైన అర్చకునికి అవార్డు దక్కడం భగవంతుని కరుణా కటాక్షంగానే చెప్పవచ్చు. దేవతాలంకరణ చేసి గంభీరమైన తన మంత్రోచ్చారణ తో చిన్ని స్వామి చేసే శివ పూజ అంటే భక్తులకు ఇష్టం.





అలాగే ఆధ్యాత్మికంగానే కాకుండా సామాజిక సేవ, గోసేవ లలో చిన్ని స్వామి విశేష కృషి చేశారు. 1996 నుంచి గో సేవ ద్వారా అనేకమంది కి ఉపాధి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వంచే

తరువాయి 8లో..

### ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో
# జీవించాలి..
### పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ



**జగదాంబ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**


: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో జీవించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాఙ్చీ అన్నారు. జాతీయ రహదారి పోర్ట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న శ్రీ లక్ష్మీ వినాయక ఆలయంలో శ్రీ గురుపాద సేవాసమితి నేతృత్వంలో సంకష్టహర చతుర్థి పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బాలానంద శివాచార్య స్వామి శైవ ఆగమ సాంప్రదాయంలో మంగళధ్వని వేదమంత్రములతో హెూమము వివిధ రకముల సుగంధ ద్రవ్యాలతో అభిషేకములు నిర్వహించి శ్రీలక్ష్మీ వినాయక మూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరించి పూజాధి కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్జిని సాంప్రదాయ రీతిలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ సన్నిధానంలో వారి పేరు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత భక్తులను

తరువాయి 8లో..

# వైద్య విద్యార్థులు భావితరాలకు ఆదర్శం కావాలి
### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త :**

ప్రథమ సంవత్సరం వైద్య విద్యార్థులు భావితరాల విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. విద్యతో పాటు సామాజకి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ శనివారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు. అనాటమీ విభాగంలోని బయోకెమిస్ట్రీ, హిస్టోలజీ ల్యాబ్, బోధనా తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో మాట్లాడుతూ సామాజిక సేవా క్లబ్, సాంస్కృతి కార్యక్రమాల క్లబ్, డ్రాయింగ్ క్లబ్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సూచించారు. వైద్య విద్యార్థులకు ఫోటో గ్రఫీ, వీడియో గ్రఫీలో ఆశక్తి ఉంటే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేద్దామన్నారు. క్లబ్బులు, సామాజిక సేవా కార్యాక్రమాలు నిర్వహణకు నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.



**భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి**

అనంతరం మెడికల్ కళాశాల నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులతో భవన నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. అదనపు వర్కర్ల ను నియమించి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సందర్శించి మురుగు కాలువల చర్యలు చేపట్టాలన్నారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై ఆరా తీసారు. ఏర్పాటు బ్లాక్1 ఏప్రిల్ లోను, బ్లాక్ 2 ఆగస్టు, బ్లాక్ 3 జూన్ నెలలో పూర్తి చేస్తామని ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. వసతి గృహాలను ఏప్రిల్ నెల నాటికి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వైద్య విద్యార్థినీ, విద్యార్థుల వసతి గృహాలను సిబ్బంది నివాస గృహాలను మే నెలలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నెట్ వర్కు కవరేజి, కాలేజీ బస్సులు ఆడిటోరియం, ఆట స్థలం ఏర్పాటు చేయాలని వైద్య విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. , ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డి. హేమలతా దేవి, వైస్ ప్రిన్సిపాల్ కె. లక్ష్మి కుమారి, ప్రొఫెసర్ డా. శిరీషా, ఈ ఈ అచ్చంనాయుడు, డి. ఇ.లు. జి.ఎస్. ఎన్. వర్మ, ఎ. ఫణికుమార్, జె. ఇ. సురేష్, డిజి ఎం, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న ఈపీడీసీఎల్ ఉద్యోగులు

### స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో
# ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలి
### పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్, సిఎండి, ఏపీఈపీడీసీఎల్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త :**

స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలని ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పోరేట్ కార్యాలయంలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఉద్యోగులందరి చేత సిఎండి పృథ్వీతేజ్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన పరిసరాల పరిశుభ్ర కార్యక్రమంలో సంస్థ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వి విజయలలిత, బి రామచంద్రప్రసాద్, సీజీఎం లు డి సుమన్ కళ్యాణి, జె శ్రీనివాసరావు, అచ్చి రవికుమార్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సింహాద్రినాధునికి బంగారు శఠగోపురంలు బహూకరణ

సింహాచలం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామికి 2 శఠరీలు సమర్పించారు. ఆదివారం ఉదయం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆరాధన కార్యక్రమములో పద్మ శ్రీ మధు పండిత దాస వారి సంస్థ సభ్యులతో కలసి స్వామివారిని దర్శించుకొని , స్వామివారికి బంగారు మలమాలతో తయారు చేయబడిన రొండు శఠగోపురం లను శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం సహా కార్యనిర్వహణ అధికారి ఆనంద కుమార్ ప్రధాన అర్చకులు శ్రీనివాస చార్యులు కి అందజేశారు. ఈ కార్యక్రమములో హరే కృష్ణ మూవ్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు అభినందనలు తెలిపిన అభిమానులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త :

టాటా ఐపీఎల్ - 2025 ట్వంటీ ట్వంటీ క్రికెట్ మ్యాచ్ లలో రెండు మ్యాచ్ లు విశాఖకు కేటాయించడం పట్ల క్రికెట్ అభిమానుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. మార్చి 24 న ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్, మార్చి 30 న ఢిల్లీ క్యాపిటల్స్, సన్ రైజర్స్ హైదారాబాద్ మ్యాచ్ లకు విశాఖ వేదిక కానున్నట్టు ఆదివారం షెడ్యూల్ ప్రకటించిన విషయం విదితమే. ఐపీఎల్ లో విశాఖకు మ్యాచ్ లను తీసుకురావడానికి కృషి చేసిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని, ఉపాధ్యక్షుడు పి.ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి సానా సతీష్ లకు ఔత్సాహిక క్రికెటర్లు, అభిమానులు అభినందనలు తెలియజేస్తున్నారు. మ్యాచ్ ల నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా చేసి, వీక్షకులకు ఇబ్బంది లేకుండా చూడాలని అసోసియేషన్ ను వారు కోరుతున్నారు.

# జనసేనలోకి 'కొల్లి'

**సింహాచలంకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

**శ్రీకనక మహాలక్ష్మి ఆలయ మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం సహా పార్టీలో చేరిన 39వ వార్డు నేతలు**

విశాఖపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త :

వైసీపీ మహిళా నేత, కనక మహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్పర్సన్ కొల్లి సింహాచలం ఆదివారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెకు నగర పార్టీ కార్యాలయంలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ గతంలో ఎలా ఉన్నా ఇప్పుడు మాత్రం జనసేనలో అందరికీ స్వేచ్ఛ ఉంటుందని, కూటమి పథకాల్ని అందరికీ చేర్చడంలో కొల్లి సింహాచలం, కార్పొరేటర్ సాధిక్ బాధ్యత వహించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో సింహాచలం కార్పొరేటర్ గా పోటీ చేస్తారని, గెలుస్తారని జోస్యం చెప్పారు. పార్టీకి రెండు కళ్లుగా సాధిక్, సింహాచలం... వీరిద్దరూ పనిచేయాలన్నారు. మాటలు తక్కువ పని ఎక్కువ అన్నట్టు ఉండాలన్నారు. కొల్లి సింహాచలం మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో వంశీకృష్ణ చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితురాలినై జనసేనలో చేరానన్నారు. 39వ వార్డుకు చెందిన జాలర్లు, శెట్టిబలిజ, వాడబలిజ, ముస్లిం మైనార్టీ నేతలంతా జనసేనలోకి తనతో పాటే వచ్చి చేరారన్నారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ జనసేన నేతలు హాజరై మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో నెల్లి సోమేశ్, కొల్లి శ్రీనుకుమార్, పోలవరపు అప్పలరాజు, దేముడు, సీ మెన్ శ్రీను, వేణు, గణేష్, సలీం, హాబీబా, నాని, పైడిరత్నం, పోలరాజు, బురద రాజు తదితరులతో పాటు జనసేన మైనార్టీ నాయకులు హీరా తదితరులు పాల్గొన్నారు.

# తండ్రే మహా నీచకుడు..!!

(7వ పేజీ నుంచి తరువాయి)

మొదలుపెట్టాడు. దాని కారణంగా, ఆమె 2016 సంవత్సరంలో గర్భం దాల్చింది. ఈ విషయం అందరికీ తెలిసిపోతుందని గమనించిన నిందితుడు రవికుమార్ ఆమెను మలేషియాకు తీసుకెళ్లి అక్కడ ఒక రూంలో లో బంధించి వచ్చేసినట్లు సమాచారం!దీనితో మిగిలిన బాధిత బందువులు ఈమె కనబడటం లేదని పెందుర్తి పోలీసులకు మిస్సింగ్ కేసు ఇచ్చారు.దీనితో బాధిత మహిళ నానా బాధలు పడి నిందితుడు రవికుమార్ ను బ్రతిమలకొని మళ్ళీ వారు ప్రసవ సమయంలో మలేషియా నుంచి ఆమెను విజయవాడకు తీసుకువచ్చారు. ప్రసవ సమయంలో ఈ రవికుమార్ తన కుమార్తె తండ్రి అని ఆసుపత్రిలో సంతకం చేయడం తో సమాజం సిగ్గు పడేలా చేసింది.ఆమె ఈ విషయాలన్నీ చెప్పడానికి పిన్ని ఇతర బంధువులతో చెప్పడానికి ప్రయత్నించింది, వారు ఆమెను అసభ్యకరమైన పదజాలంతో కులం పేరుతో దూషిస్తూ వేధించేవారు. బాబాయ్ రవికుమార్ ఆమెను మోసం చేసి, ఆమెను ఒక బిడ్డకు తల్లిని చేసి, ఆమె నుండి నగదు అలాగే 30 తులాల బంగారం కూడా బలవంతంగా తీసుకున్నారు. ఆమె ఈ విషయాలన్నీ ఎవరికైనా చెబితే, ఆమెను చంపేస్తానని పలుమార్లు బెదిరించాడు. తన బాబాయ్ చేసిన పనుల వల్ల ఈ క్రమంలోనే ఆమెకు అతని భర్తకు మధ్య విభేదాలు వచ్చి దూరమయ్యారు. ఇప్పుడు ఆమె రెండవ వివాహం చేసుకుని భర్తతో సంతోషంగా జీవిస్తోంది. మళ్ళీ తన బాబాయి అయిన పెబ్బిలి రవికుమార్ తనను టార్గెట్ చేసి లైంగికంగా వేధించేందుకు ప్రయత్నాలు చేస్తూ ఉండడంతో ఆమె విసుగు చెంది పోలీసులకు తన బాబాయి చేసిన అకృత్యాలపై ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు విజ్ఞప్తి చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ కేసు కు సంబంధించి పలువురు సాక్షులను విచారిస్తున్నారు.హైకోర్టు లో యాంటీస్పేట్రి బెయిల్ ఉండడంతో నిందితుడు ఏడాదిన్నర గా తప్పించు కొని తిరుగుతూ ఉన్నాడు.. ఈ కేసు విషయంలో పెందుర్తి పోలీసులు సవాల్ గా తీసుకోవడం తో ఎట్టకేలకు న్యాయస్థానం నిందితుడు బెయిల్ రద్దు చేసినట్లు తెలుస్తోంది. దీనితో పెందుర్తి పోలీసులు కీచుకుడి కి అరదండలు వేశారు.

# విద్యావంతులైన లాయర్లు పార్టీకి అవసరం

(7వ పేజీ నుంచి తరువాయి)

మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సభ్యులతోపాటు మరింత ఎక్కువ మంది సభ్యులతో త్వరలో భారీ సమావేశం ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా పార్టీకి అండగా ఉండాలని కోరారు . ఉన్నత విద్యావంతులైన లాయర్లు పార్టీకి ఎంతో ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో స్టేట్ లీగల్ కౌన్సిల్ అశ్విన్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్, వెస్ట్ ఇన్చార్జి ప్రశాంతి, ఉత్తరాంధ్ర లీగల్ సెల్ సుబ్రహ్మణ్యం, బార్ కౌన్సిల్ మెంబర్ రామ జోగేశ్వరరావు, వైజాగ్ బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ రేవతి , పలువురు లాయర్లు, వివిధ హోదాలో వున్న లీగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.

# 'విశ్వ గురు' పేరూరి చిన్ని స్వామి

(7వ పేజీ నుంచి తరువాయి)

ఉత్తమ పాడి రైతు అవార్డును కూడా సొంతం చేసుకున్నారు. అలాగే కొణతాల ఫణిభూషన్ శ్రీధర్ స్థాపించిన గ్రీన్ క్లబ్ లో సభ్యునిగా ఉంటూ ఎన్నో మొక్కలను నాటడం ద్వారా పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు పాటుపడ్డారు. అలాగే పార్కుల్లో, దేవాలయాలలో పక్షులకు నీటిని అందించడం, వాటి యోగక్షేమాలు చూడడం చిన్ని స్వామి దైనందిక కార్యక్రమం. కాగా చిన్ని స్వామి విశ్వ గురు అవార్డు పొందిన నేపథ్యంలో గవరపాలెం లో అన్ని వర్గాల నుంచి అభినందనల జల్లు కురుస్తుంది.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో జీవించాలి..

(7వ పేజీ నుంచి తరువాయి)

ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో జీవించాలన్నారు . ఆలయాలలో హైందవ ధర్మానికి సంబంధించిన ఇటువంటి వైదిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా లోక కళ్యాణం కలగడమే కాకుండా తద్వారా లోకం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు . అనంతరం శ్రీ గురుపాద సేవాసమితి సభ్యులు సంఖ్రభత బాగ్జిని స్వామివారి శేషమాల శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదములు అందజేసి కార్యక్రమానికి విచ్చేసిన నగర పోలీస్ కమిషనర్ కి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , శ్రీ గురుపాద సేవా సమితి సభ్యులు ఎంవి రమణ మూర్తి , పి వేణుగోపాల్ , డి ఎస్ వర్మ , రమణమూర్తి , మహిళా సేవకులు , భక్తులు , స్థానికులు , పరిసర ప్రాంత వాసులు , పాల్గొన్నారు

# బిఎంఎస్ యూనియన్ జాయింట్ సెక్రటరీగా చెల్లి బోయిన శేషు రామకృష్ణ

గాజువాక,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:



ఈస్ట్రన్ నేవల్ కమాండ్ యాదవ్ ఎంప్లాయ్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక పార్కు వద్ద ఆదివారం "వనభోజనం" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఇటీవల బి ఎం ఎస్ యూనియన్ జాయింట్ సెక్రటరీగా చెల్లి బోయిన శేషు రామకృష్ణ,యూనియన్ ఉపాధ్యక్షులుగా లోడగల శ్రీనివాస్ ఎంపికైన సందర్భంగా వారిని అసోసియేషన్ ప్రజలు గౌరవంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతిదులు సభ్యులు పాల్గొన్నారు.

# సిబ్బంది పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి సంఘటనలు

**పాడేరు ఎస్టీ అన్నాస్ స్కూల్**

**పాఠశాలలో జరిగిన సంఘటన పై సిబ్బంది పై ఆగ్రహం ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు**



పాడేరు,ఫిబ్రవరి16, ప్రభాతవార్త:

సోషల్ మీడియా సామాజిక మాధ్యమల్లో తెలుగులోకి వచ్చిన వీడియో పాడేరు ఎస్టీ అన్నాస్ స్కూల్ లో ఏడవ తరగతి చదువు తున్న విద్యార్థిని పదవ తరగతి విద్యార్థినిలు కొట్టడం జరిగిన సంఘటన సోషల్ మీడియాలో చూసి హుటాహుటిన శాసన సభ్యులు స్కూల్ లో ఆదివారం సందర్శించారు, పాఠశాల సిస్టర్స్ తో ఎమ్మెల్యే జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు పాఠశాల సిబ్బంది లోపాలు వల్లే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి అని మండి పడ్డారు, గిరిజన ప్రాంతం పాఠశాలల్లో తరచుగా రకరకాలు సంఘటనలు జరుగుతున్న కనీసం ప్రభుత్వం కానీ ప్రభుత్వ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం చాలా బాధాకరం అని అన్నారు,

# ముగిసిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

మాధవధార :ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



విశాఖలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ఆదివారంతో ముగిశాయి.ఈ సందర్భంగా ముగింపు వారోత్సవాల ర్యాలీను ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పెద్ద ఎత్తున నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ విచ్చేసి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఏటా చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. ద్విచక్రవాహనం నడిపేటపుడు హెల్మెట్, కారు నడిపేటపుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు.ఇంచార్జ్ డీటీసీ ఆర్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా జాతీయ రహదారి పైన, స్కూలు,కాలేజీలు,యూనివర్సిటీ లు ప్రభుత్వ కార్యాలయాలు,ప్రైవేట్ కార్యాలయాల్లో అవగాహన తరగతులు నిర్వహించడం జరిగిందని,రోడ్డు భద్రత అవగాహన లోపంతో ప్రతి ఏడాది ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని,రహదారి భద్రతపై ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ ర్యాలీలో రవాణా శాఖ, పోలీస్,ఇతర సిబ్బంది లో పాల్గొన్నారు.

## మార్చి 15న విశాఖలో

# నేషనల్ ఎక్స్లెంట్ అవార్డుల ప్రధానోత్సవం...

## ముఖ్య అతిథిగా సినీ నటి పాయల్ ముఖర్జీ




విశాఖపట్నం ( ప్రభాతవార్త):

వివిధ రంగాలకు సంబంధించిన ప్రముఖులను సత్కరించాలనే సదుద్దేశంతో మార్చి 15న విశాఖలోని ఉడా ఏరినాలో ఎఫ్టీపీసీ ఇండియా సిటిజన్ ఫోర్స్ ఎక్సలెన్స్ జాతీయ పురస్కారాలను ప్రధానం చేయనున్నట్టు సంస్థ వ్యవస్థాపకులు పి రమేష్ బాబు వెల్లడించారు. ఆదివారం మధ్యాహ్నం దస్పల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయస్థాయిలో విద్య, ఇతర రంగాల్లో ప్రముఖులను గుర్తించి సత్కరించి గౌరవించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తమ సంస్థ 12వ వార్షికోత్సవం అని, ప్రముఖులకు నేషనల్ ఎక్సెన్స్ అవార్డులు ఈ సందర్భంగా బహుకరిస్తున్నామన్నారు. అనకాపల్లిలోని 80 ఏళ్ల వృద్ధురాలు కేరళలో ప్రతిభ ప్రదర్శించి పోటీల్లో గెలుపొందారని, అటువంటి వారికి గుర్తింపు తీసుకురావడానికి తమ సంస్థ కృషి చేసిందని తెలిపారు. నేషనల్ ఎక్సెన్స్ అవార్డుల్లో మీడియా రంగంలో విశేష కృషి చేసిన వారికి కూడా అవార్డు అందజేయనున్నట్టు వెల్లడించారు. సినీ నటి పాయల్ ముఖర్జీ మాట్లాడుతూ తన సినీ కెరియర్ సౌత్ ఇండస్ట్రీలోనే ప్రారంభమైందని, దక్షిణాది సినిమాలంటే తనకి ఎంతో ఇష్టమన్నారు. అందరికీ ఇష్టమైన వైజాగ్ లో ఈవెంట్ జరగడం ఆనందంగా ఉందన్నారు. ఈ నేషనల్ ఎక్సెంట్ అవార్డుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సంస్థ ప్రధాన కార్యదర్శి, సినీ దర్శక నిర్మాత పాకలపాటి విజయ వర్మ మాట్లాడుతూ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఉచితపాస్ లు కావలసినవారు 6 3 0 9 7 0 8 1 7 7 నెంబర్ కి కాల్ చేయాల్సిందిగా తెలిపారు. సమావేశంలో జాగ చైతన్య కూడా పాల్గొన్నారు.

## విజయానందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన డి.ఈ.ఓ.ప్రేమకుమార్.



పద్మనాభం,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

మండలలో విజయానందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆదివారం సందర్శించిన జిల్లా విద్యా శాఖ అధికారి ప్రేమకుమార్ పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ త్వరలో జరగనున్న పది పరీక్షలకు ఎలా సిద్ధంకావాలని ఆయన వివరించారు. అలాగే ఎస్.ఎ. పరీక్షలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.

# అరకు క్వెస్ట్ లో గెలుపొందిన వారికి నగదు బహుమతి ప్రధానం



పాడేరు,ఫిబ్రవరి16, ప్రభాతవార్త:

జనవరి 31 నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు మూడు రోజులపాటు అరకులో జరిగిన అరకు చలి ఉత్సవ్ లో భాగంగా నిర్వహించిన ద గ్రేట్ అరకు క్వెస్ట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 50వేల రూపాయలు, రెండవ బహుమతిగా 30 వేల రూపాయలు, మూడవ బహుమతిగా 20 వేల రూపాయలు ప్రకటించిన విషయం విధితమే ఈ నేపథ్యంలో మొదటి బహుమతి పొందిన ధ్రువ అండ్ టీం (ధ్రువ, కరుణ్ కుమార్, లచ్చన్న దొర, మోహన్, ఆనంద్) కు 50వేల రూపాయల నగదును, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అందజేశారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ నగదు బహుమతి పొందిన ధ్రువ అండ్ టీమ్ కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రెండవ బహుమతి పొందిన మంగ తల్లి అండ్ టీం (వి జ్యోతి స్వరూప్, వి శివాజీ, పి మహాలక్ష్మి, రోజా రాణి) కు 30 వేల రూపాయల నగదు బహుమతిని కలెక్టర్ అందజేశారు. ఇక మూడవ బహుమతి పొందిన హెచ్ బి భాస్కర్ రెడ్డి అండ్ టీం (కే.గణేష్, మణి శంకర్, జి కాశీ విశ్వనాథ్, కే హరికృష్ణ) కు 20 వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. అదేవిధంగా బుర్ర గుహలు నుండి అరకు వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న సుంకరమట్ట పంచాయతీ గుమ్మ కోట, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న పెట్టెలి అజయ్ అనే విద్యార్థికి సైకిల్ మరియు కిట్ అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన మ్యూజియం క్యూరేటర్ వి మురళి, ఆయా బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జి ఎస్ యు మాజీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ బూడిదే సుమన్ ప్రథమ వర్ధంతి: పలువురు ఘన నివాళి:



పాడేరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:

అల్లూరి జిల్లా కేంద్రంలో గిరిజన విద్యార్థి సంఘ భవనంలో గిరిజన విద్యార్థి సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ సుమన్ ప్రథమ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వర్గీయ సుమన్ చిత్రపటానికి, అమరులైన కటారి కొండబాబు, కిలో సురేంద్ర,మజ్జి జైరాం సంస్మరణ సభను నిర్వహించారు.ఈసందర్భంగా స్వర్గీయ సుమన్ చిత్రపటానికి పలు సంఘాల ప్రతినిధులు పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యల సాధనకు కృషిచేసిన సుమన్ మరణం నేటితరం మరియు విద్యార్థి ఉద్యమాలకు తీరని లోటు.విద్యార్థి, ఆదివాసి లోకానికి సుమన్ చేసిన సేవలను స్మరించుకుంటూ సుమన్ ఆత్మ శాంతి చేకూరుస్తూ తన ఆశయాలను కొనసాగించడానికి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు నేతలు పిలుపు నిచ్చారు.నివాళులు అర్పించిన వారిలో ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రతినిధి పలాసి కృష్ణారావు, జేఏసీ కన్వీనర్ రామ దొర, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముఖి శేషాద్రి, ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజు బాబు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శతక బుల్లిబాబు, మల్లేష్ ,సద్దు ,సదానందం, భాస్కర్, కొండబాబు పలుల ప్రసాద్, అంజి రావు,కృష్ణవేణి , పద్మ ,కొండమ్మ, గీతాంజలి, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు, సురేష్ పూజారి కిషోర్, కామేష్, బాబీ,మాధవ్, చంటి ప్రభాకర్ గౌరీ శంకర్, సత్యనారాయణ ,శివ,ప్రవీణ్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యం పాలైన తోటి మెకానిక్‌కు ఆర్థికసాయం అందజేత



నర్సీపట్నం,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:

తమ తోటి మెకానిక్ అనారోగ్యం పాలవడంతో విజయ దుర్గా టూవీలర్స్ అసోసియేషన్ తరపున తోటి మెకానికలు అదుకునే ప్రయత్నం చేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డుకు చెందిన రెల్లి బాబ్లీ అనే మెకానిక్ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మతిస్థిమితం కోల్పోయాడు. మెకానిక్ గా జీవితం కొనసాగిస్తున్న బాబ్లికి తనకు వచ్చిన జబ్బుకు వైద్యం తలకు మించిన భారం అయింది. తన కష్టాన్ని తెలుసుకున్న తోటి మెకానిక్ లు విజయ్ దుర్గా టూ వీలర్స్ అసోసియేషన్ తరపున 70 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సొమ్మును ఆదివారం ఉదయం యూనియన్ అధ్యక్షుడు మాకెరెడ్డి అప్పారావు మిగతా సభ్యులు కలిసి ఖాళీ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి బాబ్జి ఎంతగానో కలిపి చేశాడని, ఇప్పుడు అతనికి కష్టం వచ్చిన సందర్భంలో మేమంతా అండగా నిలబడడం మా బాధ్యతగా భావించామన్నారు. ప్రస్తుతం మందులకు, హాస్పిటల్కు అయ్యే ఖర్చుల నిమిత్తం 70 వేల రూపాయలు ఇస్తున్నామని, మరింత మెరుగైన వైద్యం కోసం, మరింత సాయం చేయడానికి యూనియన్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఒక కుటుంబంగా కలిసి జీవనం సాగిస్తున్న యూనియన్ లో ఎవరికి కష్టం వచ్చినా స్పందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేపాడ చిరంజీవి, బెందాడ లోవ, ఎం.సత్తిబాబు, మార్గాన రవి, బండారు చిరంజీవి, మందపల్లి చిట్టిబాబు, కైసర్ల మూర్తి పాల్గొన్నారు.

# 22 నుండి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు

ఆరిలోవ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పెదగదిలి ప్రాంతంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం లో ఈనెల 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఆలయ అధ్యక్షులు కోల బంగారయ్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆలయంలో ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ అధ్యక్షులు మాట్లాడుతూ 22వ తేదీన ఉత్సవ మూర్తులు తిరువీధి పల్లకి, మేళ తాళాలు గరిడీలు తప్పెటగుళ్ళు కోలాటం తో ఊరేగింపు, 1001 బిందెల నీళ్లతో స్వామివారికి అభిషేకం జరగనున్నట్లు తెలిపారు. 23వ తేదీన శివపార్వతుల కళ్యాణం తో పాటు మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో సుమారు 3000 మందికిపైగా మహా అన్న సమారాధన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 26వ తేదీన మహాశివరాత్రి పురస్కరించుకొని ఉదయం 4 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ధూళి రఘు, చల్లా రాజు, పాల్తేరు శ్యామ్, బొట్టా రమణ, ఆలయ అర్చకులు దార్లపూడి లక్ష్మణ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I VUDUTHA RAMESH (OLD NAME) s/o UDATHA APPARAO DOOR NO. 8-3-14 Bheemunigummam, near railway station Anakapalli District 531032 BEARING PASSPORT no.N3978941 CHANGING MY NAME AS FALLOWS my old name (VUDUTHA RAMESH) New name as **(UDATHA RAMESH)**
(Ro.43114)

★ I VARA LAKSHMI VUDUTHA (OLD NAME) w/o APPARAO(LATE) DOOR NO. 8-3-14 Bheemunigummam, near railway station Anakapalli District 531032 CHANGING MY NAME AS FALLOWS my old mane (VARA LAKSHMI VUDUTHA) New name as **(UDATHA VARALAXMI)**
(Ro.No.43115)

★ I NOOKA LAKSHMI VUDUTHA (OLD NAME) w/o UDATHA RAMESH DOOR NO. 8-3-14 Bheemunigummam, near railway station Anakapalli District 531032 CHANGING MY NAME AS FALLOWS my name old (NOOKA LAKSHMI VUDUTHA) New name as **(SAMMANGI NOOKALAKSHMI)**
(Ro.No.43116)

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఘనంగా స్వామివారి కల్యాణ పందిరి రాట..!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ఈనెల 24 తేదీన కన్నుల వైభవంగా పట్నంలోని పలవెల వీధిలో జరిగే శ్రీ భావనఋషి స్వామివారి సూలాల సంబరం సందర్భంగా ఆదివారం ఉదయం 8-20 నిమిషాలకు పూజా కార్యక్రమాలు అనంతరం నక్కపల్లి పలివెల వీధివీధిలో పందిరి రాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి స్వామివారి కళ్యాణ మహోత్సవాలు చూసేందుకు దత్త ఎత్తైన భక్తులు వస్తారని ఉద్దేశంతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదెం రాజు గొడుగుల బంగార్రాజు గిడుతూరి నాగబాబు, బాబ్జి, గుతకాల రాజు, అప్పలరాజు, బాల, ఆర్. నారాయణ రావు, చిట్టెమ్మ ,సరోజినీ ,ప్రభావతి నాగ, కళ్యాణి తదితరులు ఉన్నారు.

## దుర్గాదేవి వినాయక ఆలయాల్లో వీసం ప్రత్యేక పూజలు



( నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని చందనాడ దుర్గాదేవి ఆలయం వార్షికోత్సవ , నక్కపల్లి పట్టణంలోని గాంధీనగర్ కాలనీ వద్ద ఉన్న వినాయకుని ఆలయ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ దర్శించుకున్నారు. సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు వైకాపా నాయకులు కొల్నాటి బుజ్జి ,గంటా తిరుపతిరావు, తల్లా భార్గవ్ లు ఉన్నారు.

## ప్రతి ఒక్క విద్యార్థిని ధైర్యంగా ఎదుర్కోవాలి: ఎస్సై సన్నిబాబు .!

( నక్కపల్లి, ప్రభాతవార్త)



ప్రతి ఒక్క విద్యార్థిని సైబర్ నేరాలు విషయంలో పూర్తిస్థాయిలో అవగాహన ఏర్పాటు చేసుకొని వాటి నుంచి ఎదుర్కొనేందుకు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నక్కపల్లి ఎస్సై సన్నీ బాబు పిలుపునిచ్చారు. సీఐ కె. కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం విద్యార్థినీలకు దిశ చట్టం ర్యాగింగ్ విషయంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఉమెన్స్ పోలీస్ వెహికల్ ప్రతి గ్రామం ప్రతిరోజు చేరుకుంటుందని పరిస్థితిలను తెలుసుకుంటారని చెప్పారు. ఈ మేరకు అక్కడున్న విద్యార్థినిలతో చట్టాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. ఎక్కడైనా ఎటువంటి సంఘటనలు ఎదురైన తక్షణమే సమాచారం అందజేయాలని ధైర్యంతో ఎదురుకోవాలని సూచించారు. మహిళ కానిస్టేబుల్ ఉన్నారు.

## సంఘ సేవకులు నవర నూకరాజు శర్మ పుట్టినరోజు వేడుకలు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



సంఘ సేవకులు నవర నూకరాజు శర్మ 75 వ జన్మదిన వేడుకలు పట్టణానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు అభిమానులు ఆదివారం నిర్వహించారు ఆయనకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ, ఉపసర్పంచ్ వీసం రాజు, జిల్లా ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు తదితరులు ఉన్నారు.

## వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి



(నక్కపల్లి, ప్రభాతవార్త )

ఆయా పీహెచ్సీల ఆధ్వర్యంలో0-5 సంవత్సరాలు చిన్నారులకు వేసే వాక్సినేషన్ కార్యక్రమాన్ని వేంపాడు నందు మండల ప్రత్యేక అధికారి ప్రసాద్, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఇంచార్జి ఈవో టి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు లు పరిశీలించి బాలింతలతో చిన్నారుల ఆరోగ్య విషయాలు పై మాట్లాడారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఎంహెచ్పి మాణికుమారి, ఏఎన్ఎం వెంకటలక్ష్మి ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన బూడి

కె. కోటపాడు (అనకాపల్లి), ఫిబ్రవరి 16, ప్రభాత వార్త :



కె కోటపాడు మండలం, దీక్షితుల అగ్రహారం గ్రామంలో ఆదివారం వేచలపు దేవుడమ్మ , సింహాచలం దంపతుల కుమారుడు మోహన్, ప్రసన్న కుమారిల వివాహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు హాజరై నవ వధూ వరువరులను ఆశీర్వదించారు. ఈ వివాహానికి బూడి ముత్యాల నాయుడుతో పాటుగా లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు, ఎంపీటీసీ గోపి, డి.అగ్రహారం సర్పంచ్ వేచలపు పైడం నాయుడు, కొరువాడ ఎంపీటీసీ అచ్చిబాబు తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న గంజాయి పట్టివేత



చోడవరం, జనవరి 16, ప్రభాతవార్త:

చోడవరం మండలం గౌరీపట్నం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ముందస్తు సమాచారం మేరకు ఏ ఎస్ ఐ పీ కేశవరావు కు ముందస్తు సమాచారం అందడంతో ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న నాలుగు కేజీల గంజాయిని పట్టుకున్నారు ఒడిస్సా నుండి కరీంనగర్ కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు బైక్ ను స్వాధీనం చేసుకున్నారు ఎస్సై జోగారావు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు పంపించారు.

## చోద్యం వ్యాయామ ఉపాధ్యాయుడు అరెస్ట్

గొలుగొండ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

చోద్యం హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయులు కుందూరు నూకరాజు పై ఫోక్ షో గట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు కృష్ణదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనపై అందిన ఫిర్యాదు పై గ్రామంలో విచారణ చేసి అనంతరం కేసు నమోదు చేశామన్నారు. అనంతరం నర్సీపట్నం కోర్టులో హాజరుపరచగా దించారని ఎస్ఐ అన్నారు.

## కోడిపందాలు శిబిరంపై పోలీసులు దాడి.!

( నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని చందనాడ గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్న శిబిరంపై నక్కపల్లి పోలీసులు దాడి చేశారు. ఆదివారం ఎస్సై సన్నీ బాబుకు అందిన సమాచారం మేరకు దాడి చేశారు. ఈ దాడి లో రెండు కోళ్లు, ముగ్గురు వ్యక్తులు వారి వద్ద నుంచి 1110 నగదు, స్వాధీనపరచుకొని కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.



## విశాఖ ఆర్డీవోను సాగనంపండి

### ప్రజాసంఘాల డిమాండ్



అనకాపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త :

తనకు లేని అధికారాలతో పత్రికా స్వేచ్ఛను హరించాలని చూస్తున్న విశాఖ ఆర్డీవో శ్రీలేఖ ను విశాఖ జిల్లా నుంచి సాగనంపాలని పలు ప్రజాసంఘాలు డిమాండ్ చేసాయి. లీడర్ పత్రిక కు విశాఖ ఆర్డీవో నోటీసులు పంపడం పై అనకాపల్లిలో పలు ప్రజాసంఘాలు ఆదివారం సీపీఎం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాస్తున్న లీడర్ పత్రిక పట్ల ఆర్డీవో తీరు అనుచితమని అన్నారు. పత్రికా యాజమాన్యానికి నోటీసులు పంపి పరోక్షంగా బెదిరింపులకు పాల్పడడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని, తక్షణమే నోటీసులు వెనక్కి తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తనకు లేని అధికారాలను ప్రదర్శించిన ఆర్డీవో పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు వార్తలు రాస్తే సదరు పత్రిక పై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు ఫిర్యాదు చేయాలని, లేకుంటే న్యాయ స్థానాలను ఆశ్రయించాలని అంతేకాని సర్వాధికారాలు తన చేతిలో ఉన్నట్లు నోటీసులు పంపడం సరైన చర్య కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు విల్లూరి పైడారావు, గుడాల సత్యనారాయణ ముదిరాజ్, కొణతాల హరినాథ్, బొడ్డేడ అప్పారావు, బొట్టు చిన్ని యాదవ్, సూదికొండ మాణిక్యాలరావు, ఆళ్ల ప్రవీణ్, వియ్యపు రాజు, కనిశెట్టి సురేష్ బాబు, వామపక్ష నాయకులు దొరబాబు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుహాసిని పూజ

అనకాపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:



నాగులాపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సుహాసిని పూజ ఘనంగా నిర్వహించారు. సుమారు 150 మంది బ్రాహ్మణ ముత్తయిదువులచే సుమంగళీ పూజ నిర్వహించారు. అత్యంత ఖర్చుతో కూడుకున్న ఈ పూజ లో పాల్గొనడానికి అనకాపల్లి, విశాఖ, విజయనగరం, తూర్పు గోదావరి జిల్లాల నుంచి మహిళలు వచ్చి పూజలో పాల్గొనడం విశేషం. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది. రాంబిల్లి రామలింగేశ్వరరావు, కన్యాకుమారి దంపతులు నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో అర్చకులు రాంబిల్లి అన్నపూర్ణేశ్వరరావు, కాకర కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతి రేక విధానాలను తిపికొట్టాలి

### వైసిపి జిల్లా అధ్యక్షుడు, పాడేరు ఎమ్మెల్యే విశేశ్వరరాజు



డుంబ్రిగుడ, రూరల్, పిబ్రవరి 16ప్రభాత వార్త :

కూటమిప్రభుత్వ ప్రజా వ్యతి రేక విధానాలను అరికట్టాలని వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే విశేశ్వరరాజు అన్నారు. ఆదివారం ఓ సుభాకర్యానికి వచ్చిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. మారుమూల ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోకుండా రెడ్ బుక్కు పాలన నడిపిస్తుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే చొక్కా పట్టుకుని నిలదీయాలని విద్యాశాఖ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గతంలో చెప్పిన మాటలను నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రభుత్వం గోరంగా విఫలమవుతుందని రానున్న కాలంలో జగన్మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయమని ఆయన అన్నారు. గ్రామాల్లో పథకాలు అమలు చేయకపోతే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పక తప్పదని ప్రజలు విమర్శిస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం ఎంపీ తనుజరాని మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటాను అన్న ప్రభుత్వం ఇప్పటివరకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని పథకాల అమలులో విఫలమవుతుందని ఆమె అన్నారు.సోవ్వా పంచాయతీ సాగిరివలస, కమలబంధ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆమె అన్నారు. అధికారం వచ్చి ఏడాదికావస్తున్న పథకాల అమలులో ఓటమి ప్రభుత్వం జాప్యం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, కుంభ రవిబాబు,ఉమ్మడి జిల్లా జెడ్పి చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్యే రేగ మత్యాలింగం,మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు చెట్టి వినయ్, ఎంపీపీలు ఈశ్వరి,శెట్టి నీలవేణి,జెడ్పిటిసి జానకమ్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ కుమార్,సింహచలం, వైసిపిలు శెట్టి ఆనందరావు,లలిత,వైసిపి నాయకులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ తల గురు నాయుడు పెళ్ళికొడుకు పెళ్ళికూతురులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## ప్రత్యేక అవసరాలు గల చిన్నారులను పాఠశాలలో చేర్చుకోవాలి.. జిల్లా ఏ. యం ఓ కె. భాస్కర్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



పాఠశాలల్లో చేరడానికి వచ్చే ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు ( దివ్యాంగులు) లను పాఠశాలల్లో చేర్చుకోవాలని ప్రత్యేక జీ వో విడుదల అయ్యిందని జిల్లా సర్వ శిక్షభియాన్ ఏ. యం. ఓ కె. భాస్కర్ అన్నారు. శనివారం లాగరాయి, సింగంపల్లి, రాజవొమ్మంగి కాంప్లెక్స్ సమావేశాలను అయన ఆకస్మికంగా వచ్చి పరిశీలించారు. సింగంపల్లి ఆశ్రమ పాఠశాలలో హెచ్. యం. సుబ్రమణ్యేశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ దివ్యాంగులను చేర్చుకోకపోతే వారు ప్రభుత్వం నుండి వచ్చే అనేక రాయితీలను కోల్పోతారని వివరించారు. జిల్లాలో ఉన్న 136 స్కూల్ క్యాంప్లెక్స్ లు 116 గా కుదింపు జరిగిందని తెలిపారు.. ప్రాథమిక పాఠశాల నుండి విద్యార్థులు ఉంటేనే మనమంతా ఉండేదని అన్నారు. మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణదొర మాట్లాడుతూ నెల వారి విద్యాప్రగతిపై వివరాలను యం. ఆర్. ఎఫ్ లో నింపి కాంప్లెక్స్ హెచ్.యమ్ కు ఇస్తే ఆ వివరాలను మండల విద్యాధికారి వారికి హెచ్. యం. పంపుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ. యం. ఓ కె. భాస్కర్, యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణ దొర, టి. సూరయ్యరెడ్డి, హెచ్. యం లు దేవుడు, సుబ్రహ్మణ్యేశ్వరి, శైలజ, రాజు, గోపాలకృష్ణ, సిఆర్పీలు మంగరాజు, విష్ణువర్ధన్, శ్రీనివాస్, సతీష్, ఆదినారాయణరెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త

జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా అడిషినల్ ఎస్. ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని అపి ఎక్కడ నుండి వెళుతున్నారో నమోదు చేసుకొన్నారు. రికార్డులు లేకుండా వాహనాలను నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని విజయ్ కుమార్ అవగాహనను కల్పించారు. జాతీయ రహదారి నిభందనలు ప్రకారం వాహన రాకపోకలు సాగించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆడిషినల్ ఎస్. ఐ విజయ్ కుమార్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, ఏ. పి. ఎస్. పి. సిబ్బంది విధులను నిర్వహించారు.

## నేలబావిలో పడి రైతు మృతి

నర్సీపట్నం,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:

నర్సీపట్నం మండలం వేములపూడి పంచాయతీ బంగారయ్య పేట గ్రామ శివారులో నేల బావిలో పడి చిటికెల అప్పలనాయుడు అనే రైతు ఆదివారం మఅతి చెందినట్లు నర్సీపట్నం రూరల్ ఎస్సై రాజారావు తెలిపారు. బావి వద్ద మోటార్ పంపుతో పొలాలకు నీళ్లు తోడుతూ ప్రమాదవశాత్తు నేల బావిలో పడి మఅతి చెందినట్లు చెప్పారు. భార్య చిటికెల రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వివరించారు.

## ఇంకుడు గుంటలతో భూగర్భజలాలు పరిరక్షణ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ప్రతీ ఇంటా ఇంకుడు గుంటలతో భూగర్భ జలాలు పరిరక్షణకు దోహ ధపడతాయని ఉపాధి హామీ ఏ. పి. ఓ రెడ్డిబాబు అన్నారు. సామూహిక ఇంకుడు గుంతలు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా 1,500 ఇంకుడు గుంటలను నిర్మించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసి ఉన్నారని ఏ పి. ఓ వెల్లడించారు. వాటిని అధికారులు ఆదేశాల మేరకు మండలంలో ఈరోజు సామూహిక ఇంకుడు గుంతలు త్రవ్వించుట జరిగిందన్నారు. మండలంలో 1,300 మంజూరు కాగా,200 కొత్త ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ వారికి పంపామన్నారు. 380 ఇంకుడు గుంటలు తవ్వించడం పూర్తి అయ్యిందని వెల్లడించారు. 1,500 ఇంకుడు గుంతలు మార్చి లోపల పూర్తి కావాలన్నారు. మండలంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంటలు అవసరమైన వారు వారి యొక్క వివరాలతో మా సిబ్బందికి తెలుపా లన్నారు . ఈ కార్యక్రమంలో ఈసీ రాజబాబు, డి ఎఫ్ టి వరలక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించండి.

### చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ న్యాయమూర్తి రోహిత్.



చింతపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.

కళాశాలలో ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ న్యాయమూర్తి రోహిత్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక బాలురు ,బాలికల ఆశ్రమ, ఏకలవ్య పాఠశాలలు, మరియు గురుకుల జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మమేకమయ్యారు. ఆశ్రమాల్లో త్రాగునీరు ,మరుగుదొడ్లు, గదుల్లో ఫ్యాన్లు, లైట్లు తదితర అన్ని సౌకర్యాలు ఉండాలన్నారు. కళాశాలలు ,పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే రోజువారి మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రహరీ గోడలు లేవని విద్యార్థులు న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యను అధికారులకు తెలియజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి కష్టాలు - పట్టించుకోని అధికారులు

### తక్షణమే అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి అదనపు నిధులు మంజూరు చేయాలి

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



మండలంలో మారుమూల ఆకులూరి గ్రామ రహదారి నిర్మాణానికి అల్లూరి జిల్లా కలెక్టర్ అదనపు నిధులు మంజూరు చేయాలని గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు, సర్పంచ్ కాకూరి బుజ్జిబాబు కోరారు. శనివారం ఆకులూరి గ్రామాన్ని సందర్శించి రహదారి పరిస్థితిని పరిశీలించారు. గ్రామంలో రహదారి మంజూరైనప్పటికీ రహదారి నిర్మాణ సామాగ్రి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోవడంతో గుత్తేదారుడు నిర్మాణం చేపట్టలేనంటూ మధ్యలోనే నిలిపివేయడంతో గ్రామానికి చేరుకోవాలంటే నరకంగా మారింది.గ్రామంలో పివిటిజి కుటుంబాలు నివాసముండడంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మంజూరైన పీఎం జన్మన్ గృహాలు నిర్మాణానికి గృహ నిర్మాణ సామగ్రిని తరలించలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు గృహాలు నిర్మించుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర అనారోగ్య పరిస్థితులలో ఆసుపత్రికి చేరుకోవాలంటే ఇబ్బందులు తప్పడం లేదని ప్రాణాలు అరచేతులో పెట్టుకుని కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదనపు నిధులు మంజూరు చేస్తేనే తప్ప రహదారి నిర్మాణం చేపట్టలేనని గుత్తేదారుడు చేతులెత్తేయడంతో రహదారి నిర్మాణ ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇప్పటికైనా అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి అదనపు నిధులు మంజూరు చేసి గ్రామంలో రహదారి నిర్మాణం పూర్తయ్యేలాగా చొరవ తీసుకోవాలని కోరారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.



హుకుంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

గిరిజన యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తును బంగారు బాటక మలచు కోవాలని డి ఎస్ పి సహబాజ్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం హుకుంపేట మండలం మారుమూల ప్రాంతమైన బూర్జ పంచాయతీ కేంద్రాలలో తమ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ నేపథ్యంలో యువతకు వాలీబాల్ కిట్టను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన యువత చెడు వ్యసనాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెడు అలవాట్ల నుండి వీడ నాడాలని కోరారు. గ్రామాలలో గంజాయి సాగు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే గంజాయి రవాణాకు సహకరించిన వారిపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన గంజాయి ముఠాకు సంబంధించిన వారు గిరిజన యువకులను మభ్యపెట్టి డబ్బు ఎరచూపి వారిని ఆయా మాటలతో గంజాయి రవాణా ముగ్గులో దింపుతున్నారని దానితో యువకులు గంజాయి రవాణా కు సహకరించి జైలులో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు విద్యార్థులు పార్ట్ టైం జాబులు ప్రైవేటు జాబులు చేయుటకు సిద్ధంగా ఉన్నవారు మహిళా పోలీసుల ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారికి వారి చదువుల అర్హతను బట్టి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాలను గిరిజన యువత అందిపుచ్చుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి ఐ సన్యాసినాయుడు ఎస్సై సురేష్ ఎంపీటీసీ హరి తదితరులు పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ పై అపోహలోద్దు - మాంస ప్రియులు నిరాశ చెందోద్దు

### జీకేవీది ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి అచ్యుత్

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



ఇటీవల సోషల్ మీడియా వేదికగా అధికంగా వైరల్ అవుతున్న బర్డ్ ఫ్లూపై వదంతులు అవాస్తవమని మాంస ప్రియులు అపోహలు వీడాలని జీకేవీది ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి అచ్యుత్ జనపరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన వీడియో రూపంలో కోళ్లకు వ్యాపిస్తున్న బర్డ్ ఫ్లూపై అనుమానాలను సందేశం రూపంలో విడుదల చేశారు.మానవులకు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందినట్లు పక్షి జాతులకు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతుంటాయని బర్డ్ ఫ్లూ అనేది కేవలం పక్షజాతులకు వ్యాప్తి చెందే వ్యాధి మాత్రమే అన్నారు.మాంసాన్ని తినటం వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని మాంస ప్రియులు అపోహలు వీడాలని సూచించారు.బర్డ్ ఫ్లూ లక్షణాలతో ప్రమాదం ఉండదని ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు.తగు జాగ్రత్తలతో ఎక్కువసేపు ఉడికించిన మాంసాన్ని తీసుకోవడం మంచిదన్నారు.

## మంత్రి నారా లోకేష్ కలిసిన మునగపాక మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు..




ఎలమంచిలి, ఫిబ్రవరి 16 , ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటీ మానవనుల విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు విశాఖపట్నం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో ప్రత్యేకంగా మునగపాక మండలం అభివృద్ధి పై స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ పూర్తి దృష్టి కేంద్రీకరించారని, పాదయాత్రలో మీరు హామీ ఇచ్చిన అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు విస్తరణ పనులు త్వరలోనే శంకుస్థాపనకు సిద్ధం అవుతున్నారని, ఆ రోడ్డు విస్తరణకు విధులు విషయంలో అన్ని విధాల ఎమ్మెల్యే అండగా ఉండాలని మంత్రి లోకేష్ ను కోరారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ను సన్మానించడానికి సిద్ధపడగా, పార్టీ కష్టకాలంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టకాలంలో మీరంతా పడిన కష్టం వల్లనే ఈరోజు కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిందని. మీలాంటి చురుకైన నాయకులు తప్పక పార్టీ అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. మంత్రం లోకేష్ తిరిగి దొడ్డి శ్రీనివాసరావును సాలువతో సత్కరించారు.

## ఉమా నీలకంటేశ్వర స్వామి వారి సమేత శ్రీ శ్రీ శ్రీ రాజ రాజేశ్వరి దేవి దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు:

### 24 వ తేదీ నుంచి 26 వ తేదీ వరకూ: ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు:

పాడేరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:



మహాశివరాత్రి సందర్భంగా పాడేరు అతి పురాతన శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి వారి సమేత శ్రీ శ్రీ శ్రీ రాజ రాజేశ్వరి దేవి దేవాలయంలో మహా శివరాత్రి మహోత్సవాలు ఈ నెల 24 వ తేదీ నుంచి 26 వ తేదీ వరకూ అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు పేర్కొన్నారు.ఈ నెల 24 నుంచి 26 వ తేదీ వరకూ ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులు రామం ఆద్వర్యంలో నిర్వహించనున్నామని అయన తెలిపారు.24 వ తేదీన ఉదయం ప్రత్యేక పూజకు,అభిషేకాలు,విఘ్నేశ్వర పూజా తదితర కార్యక్రమాలు,సాయంత్రం గిరిజనుల అరాద్యదేవత,మణ్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయం తరుపున స్వామి వారికి ఎంపి తనూజరాణి,ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు,మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,డా.తమర్భ నరసింగరావు,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,పద్మ శాలీ,కాపు,గవర, జంగమ,వాసవీ,వాసవీ హిల్స్,గ్రామ పెద్దలు సమక్షంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమం తో పాటు పార్వతీ పరమేశ్వరుల వార్షిక కళ్యాణం,25 వ తేదీన పార్వతీ పరమేశ్వరుల పల్లకీ సేవ ఊరేగింపు కార్య క్రమం,ఈ కార్యక్రమానికి ప్రసాదం వితరణ పాత్రికేయులు ముత్యాల మోహన్ రావు,టీచర్ సశ్య శ్యామల దంపతులు,26 వ తేదీన ప్రత్యేక పూజలు,ప్రసాద వితరణ ఉప్పల వెంకట రత్నం,వైదేహి దంపతులు అలాగే 26 వ తేదీ మధ్యాహ్నం ఆలయం ప్రాంగణంలో భారీ అన్న ప్రసాద కార్యక్రమం భక్తుల సహకారం తో నిర్వహించనున్నామనీ ధర్మా కర్త సింహాచలం నాయుడు తెలిపారు.26 వ తేదీ రాత్రి ఆలయంలో మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించనున్నామని అయన తెలిపారు.మహా శివరాత్రి మహోత్సవాలు ఆలయ కమిటీ మరియు ఆధ్యాత్మిక సేవా బృందం ఆద్వర్యంలో జరగనుందని ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు తెలిపారు.ఈ శివరాత్రి మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనీ సింహాచలం నాయుడు కోరారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

# అసలే మలుపు ఆపై ఆక్రమణ

చీపురుపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



చీపరుపల్లి పట్టణ శివార్లలోని లావేరు రోడ్డులో పుర్రేయవలస జంక్షన్ వద్ద భయంకరైన మలుపు ప్రాంతం అది. ఇదే ప్రాంతంలో పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత కూడా పడిన సంఘటనలు ఉన్నాయి. అటు వంటి మలుపు వద్ద ఆర్అండ్‌బి స్థలాన్ని యథేచ్ఛగా ఆక్రమించుకుని షాపులు నిర్మాణం జరుగుతున్నప్పటికీ సంబందిత అధికారులు చోద్యం చూస్తున్నారంటూ పలువురు ఆర్.అండ్.బి అధికారుల పనితీరుని దుయ్యబడుతున్నారు. చీపుర పల్లి లావేరు ప్రధాన రహదారికి ఆనుకుని కనీసం రెండు అడుగుల దూరం కూడా లేకుండా ఈ ప్రాంతంలో తాత్కాలిక పునాదులు ఏర్పాటు చేసుకుని ఒకరి తరువాత ఒకరు వరుసగా షాపులను నిర్మాణం జరుపుతుండటంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో పలుమార్లు ద్విచక్ర వాహనదారులు, కారులు, ఆటోలు ఇదే ప్రాంతంలో ప్రమాదాలకు గురికావడంతో ఆ రోడ్డులో ప్రయాణం చేసే పలువురు ఆక్రమణకు గురైన రహదారి కారణంగా ఏ క్షణంలో ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవన ఆదారం కోసం షాపులు ఏర్పాటు చేసుకుంటున్న వారు షాపులను రోడ్డు పక్కనే కనీసం రెండు అడుగుల దూరం కూడా లేకుండా నిర్మానం చేయడం వల్ల ఆర్అండ్‌బి స్థలం ఆ్కమణకు గురికావడం గమనార్హం. చీపురుపల్లి నుంచి సుభద్రాపురం రణస్థలం ఎక్కువగా ఉపయోగించడంతో నిత్యం భారీ వాహనాలు బస్సులు ఆటోలు రహదారి గుండా రాకపోకలు రద్దీగానే దర్శనం ఇస్తాయి. అంతేకాకుండా ఈ రహదారి గుండా నిత్యం కర్లాం ప్రాంతంలో గల వెంకటరమణ పౌల్ట్రీ, పత్తికాయవలస వద్దగల ఫుడ్ కార్పొరేషన్ గొడౌన్, పలు రైస్ మిల్లులు కల్యాణ మండపాలకు ఇతర వ్యాపార వాణిజ్య సంస్థలకు భారీ వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ఇదిలా ఉండగా మార్చి నె రెండు,మూడు నాలుగు తేదీల్లో చీపురుపల్లిలో జరగనున్న శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ఉత్సవాలు కూడా ఇదే ప్రధాన రహదారిలో జరగడం గమనార్హం. జాతర జరిగే మూడు రోజుల పాటు నిత్యం లక్షలాది మంది భక్తులతో ఈ రహదారి రద్దీగాను ఒడటం, భక్తులకు ప్రయాణీలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఇప్పటికే పోలీసులు, ఆర్.అండ్.బి అధికారులు చర్యలు చేపడుతుండటం విశేషం. జాతర సమయంలో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో రహదారి అక్రమణకు గురి కావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రహదారిని ఆ్కమించుకుని ఏ ఒక్కరూ షాపులను ఏర్పాటు చేయకూడదంటూ ఇప్పటికే డిఎస్పీ ఆదేశాలు జారీ చేయడం విశేసం. అయినప్పటికీ యథేచ్ఛగా రహదారిని ఆ్కమించి షాపులు నిర్మాణం చేసినప్పటికీ సంబందిత అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రాంతంలో ఏవైనా జరగకూడని ప్రమాదాలు జరిగితే ఎవరు బాద్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# మాకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

శృంగవరపుకోట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మాకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారికి ఆదివారం లక్కవరపుకోటలోని తన నివాసంలో ఎస్.కోట జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఒక వినతి పత్రం అందజేశారు. దాదాపు యాభై మంది న్యాయవాదులు కోర్టులో ఏన్నో ఏళ్ళుగా ప్రాక్టిస్ చేస్తూ జీవనోపాధి సాగిస్తున్నామని సుదీర్ఘంగా చాలా సమస్యలు ఎదుర్కొంటున్నామని ముఖ్యంగా మాకు ఎస్.కోట నివాసయోగ్యమైన గృహాలు లేవని మేము సొత గృహాలు నిర్మించుకుంటామని అందువల్ల మా న్యాయవాదుల అందరికీ ఒకే ఏరియాలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల ఎమ్మెల్యే కోళ్ళ పబ్లిక్ అకౌంట్స్ మెంబర్ (పిఎసి)గా ఎన్నికైన సందర్భంగా బారీ అసోసియేషన్ సభ్యుడు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అద్యక్షుడు జీ.ఎస్ నాయుడు, ఎస్.కోట కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి మస్కా కొట్టిన మహా ఘనుడు

సాలూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో గుమడాం పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 216/సిలో గల 3.83 సెంట్లు కలిగిన ప్రభుత్వ భూమిని ఆక్రమించి అలాగే షాపులు నిర్మించి గత ప్రభుత్వ మద్యం దుకాణాలకు అద్దెలకు ఇచ్చి లక్షలు స్వాహా చేసిన పి.బి శ్రీనివాసరావుపై తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశరావు, జనసేన నాయకుడు రేగు మహేశ్వరరావు డిమాండ్ చేశారు. వారు విలేకర్లతో మాట్లాడుతూ అక్రమదారుడు పి.బి.శ్రీనివాసరావు తండ్రి జగన్నాథరాజు పేరుతో సబ్‌రిజిష్టర్ డాక్యుమెంటు 608 నెంబర్‌తో 1983 సంవతసరంలో కొనుగోలు చేసిన భూమి ప్రభుత్వ భూమిగా నిర్ధారణ చేయడమైందన్నారు. అలాగే ఇది ఆక్రమించి పి.బి శ్రీనివాసరావుపై పోలీస్టేషన్లో చార్జీసీట్ ఓపెన్ చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమించి రెండుషాపులు నిర్మించి వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం దుకాణాలకు అద్దెకిచ్చిన ఘనడు పి.బి శ్రీనివాసరావుని రెవెన్యూ అధిధికారులు వెంటనే స్పందిచంఇ అతనిపై తగు చర్యలు తీసుకుంటారని కోరారు.

# కొండపాలెం వార్డు సభ్యులు, వైకాపా నేత పుక్కెళ్ళ కన్నుమూత

గరివిడి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



గరివిడి వైకాపా సీనియర్ నాయకుడు, కొండపాలెం (గరివిడి) మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు పుక్కెళ్ల నాగేశ్వరరావు ఆదివారం ఉదయం కన్నుమూశారు. ఆదివారం ఉదయం స్వల్ప అస్వస్థతకు లోనైన పుక్కెళ్లను ఆసుపత్రికి తరలించినప్పటికీ అధిక రక్తపోటుతో మృత్యువాత పడ్డారు. కొండపాలెం మేజర్ పంచాయతీలో నాలుగుసార్లు వార్డు సభ్యులుగా గెలుపొందిన నాగేశ్వరరావు ప్రజా సేవలో నిరంతరం తరించేవారు. శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్, జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావులకు రపదాన అనుచరునిగా కొనసాగే పుక్కెళ్ల గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో తరిస్తూ ఉన్నారు. చిరస్మరణీయ సేవలకు చిరునామాగా నిలచే నాగేశ్వరరావు మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. ఆయన ద్వారా సేవలు పొందిన గరివిడి వాసులు నాగేశ్వరరావు పార్దీవ దేహం వద్ద బోరున వలపించి సేవకుడు పరమపదించారని మదన పడ్డారు.

# 5వ తరగతి, ఇంటర్ ప్రవేశాల దరఖాస్తు గడువు మార్చి 6

## అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపాల్ ఉషారాణి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



నెల్లిమర్లలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వతరగతి, ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం (ఇంగ్లీషు మీడియం)ల్లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరు తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉషారాణి చెప్పారు. తన కార్యాలయంలో ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేందుకు మార్చి 6వ తేదీ చివరి తేదీ అని ఆమె చెప్పారు. హెచ్‌టిటిపిఎస్:/ఎపిబిఆర్ ఎజిసిఇటి. ఎపిసిఎఫ్ఎఫ్ఎస్.ఇన్ వైబ్‌సైట్‌లో దరఖాస్తులను ఆరోజు రాత్రి 12 గంటల లోగా సమర్పించాలని ఆమె వివరించారు. నెల్లిమర్ల గురుకుల విద్యాలయం ప్రత్యేకంగా గ్రామీణ, పేద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఒసి విద్యార్ధినులకు గొప్ప అవకాశమని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు 5వ తరగతిలో ప్రవేశానికి ఎస్,సి ఎస్‌టిలు 2012 సెప్టెంబరు 1, 2016 ఆగస్టు 31 తేదీల మధ్య జన్మించి ఉండాలని ఆమె స్పష్టం చేశారు. బిసి, ఒసి, బిసి సి విద్యార్థినులు 2014 సెప్టెంబరు 1, 2016 ఆగస్టు 31ల మధ్య జని ్మంచి ఉండాలని సూచించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి 2024-25లో పదో తరగతి రెగ్యులర్ పద్దతిలో చదివి ఉత్తీర్ణులై ఉండాలని అన్నారు. 2025 ఆగస్టు 31 నాటికి 17 సంవత్సరాలు మించరాదని తెలిపారు. 5, ఇంటర్ ప్రవేశాల రెండింటికి విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం లక్షకు మించరాదని తెలిపారు. వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. అలాగే పాఠశాల ప్రత్యేకతలను వివరించారు. విద్యార్థినులకు సెల్ ఫోన్ సంస్కృతి నుంచి దూరంగా ఉంచడం, క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, మంచి ఆరోగ్యం, మంచి జీవన శైలి నేర్చుకోవచ్చని అన్నారు. విలువలతో కూడిన విద్యను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన అందించనున్నట్లు ప్రిన్సిపాల్ ఉషారాణి వివరించారు.

# పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి

## రాత్రి పూట గ్రామాల్లో పర్యటిస్తున్న ఉపాధ్యాయులు

నెల్లిమర్ల,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మార్చి లో జరుగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రోజు వారీ బోధనతో పాటు ఆదివారాలు, శలవు దినాల్లో కూడా సబెక్టుల వారీగా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మండలంలోని తంగుడుబిల్లి పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులతో పాటు రాత్రి పూట కూడా గ్రామంలో పర్యటించి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారు చదువుతున్న తీరుపై ఆరా తీస్తున్నారు. ఆ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య, హిందీ ఉపాధ్యాయుడు డి.వి.కె ప్రసాద్ శనివారం రాత్రి గ్రామంలో పర్యటించి పదో తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి విద్యా ప్రమాణ స్థాయిని అంచనా వేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులతో మాటా ్లడి వారికి పరీక్షల ముందు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో తల్లిదండ్రులు ప్రధానంగా పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద తీసుకుని వారితో ఎక్కువ గంటల సమయం చదివించేలా చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య, హిందీ ఉపాధ్యాయుడు డివికె ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రొంగలి సత్యం పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు, డిఇఒ మాణిక్యం నాయుడు చేస్తున్న సూచనల ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

# అబ్బురపరిచిన తైక్వాండో ప్రదర్శన

గజపతినగరం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



గజపతినగరంలో పలు ప్రైవేటు పాఠశాలల్లో ఆదివారం బొబ్బిలి త్వైకాండో బృందం సుధాకర్ మాస్టర్ ఆధ్వర్యంలో ప్రదర్శించి తైక్వాండో విన్యాసాలు అబ్బురపరిచాయి. చిన్నారులు చేపట్టిన కొనిన విన్యాసాలు గగుర్పాటు కలిగించాయి. స్థానిక శ్రీకృష్ణ విద్యాపీఠ్, హర్షవర్ధన స్కూల్ విద్యార్థులు ఈ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని సుధాకర్ మాస్టర్ కోరారు. తైక్వాండో నేర్చుకోవాలని ఆసక్తిగల విద్యార్థులు 8919272530 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులు ఇష్టంతో చదవాలి.. కష్టంతో కాదు : కలెక్టర్

పార్వతీపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదోతరగతి విద్యార్థులు ఇష్టంతో చదవాలని, కష్టంతో కాదని, ఆ దిశగా విదా ్యర్థులను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్.ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా పదోతరగతి ఉత్తీర్ణత శాతంలో రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను కలెక్టర్ కోరారు. హై స్కూల్ మై ఫ్రైడ్‌పై హెచ్‌ఎం, టీచర్స్‌తో కలెక్టర్ ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పాఠ్యాంశాలపై ప్రతి విద్యార్థి సంపూర్ణ విజ్ఞానం కలిగి ఉండాలని ఆ విధంగా చేయడమే మై స్కూల్ మై ఫ్రెండ్ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పదోతరగతి చదివే విద్యార్థుల ఉత్తీర్ణతాశాతం పెంచడం కోసం దీనిని రూపొందించడం జరిగిందన్నారు. పదోతరగతికి పరిమితం కాకుండా మై స్కూల్ మై ఫ్రెండ్ ప్లస్‌గా రూపొదించి అన్ని తరగతుల విద్యార్థులకు పాఠ్యాంశాలలో సంపూర్ణ విజ్ఞానం కలిగేలా తీర్చిదిద్దడం, ఆటలు, వ్యాసరచనలు, చర్చలు, సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర తెలిపారు. సబ్జెక్టుల వారీగా ఎక్కడా టీచర్స్ కొరత లేకుండా సర్ధుబాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు బోదన విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు పదోతరగతతే పునాది అని, కాబట్టి విద్యార్థులు సబ్జెక్టులపై పూర్తి అవగాహన చేసుకుని, సందేహాలను నివృద్ధి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఉప మండల వద్యాశాఖాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చెయ్యాలి

చీపురుపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని అమరావతి జెఎసి జిల్లా ప్రదాన కార్యదర ఇశ పి.భానుమూర్తి కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విజయనగరం జిల్లా అద్యక్షుడు జి.మహేంద్రబాబు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో చీపురుపల్లి డివిజన్ సమావేశం జిల్లా అధ్యక్షుడు జి.మహేంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. డివిజన్ సమావేశంలో ముఖ్య అతిథిగా పి.భానుమూర్తి పాల్గొన్నారు. ఈ సమావేశంలో డివిజన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ, వార్షిక ఇంక్రిమెంట అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆప్కాప్ అనే సంస్థను తొలగిస్తున్నట్లు పత్రికల్లో రావడం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆప్కాస్ అనే సంస్థ తొలగిస్తే అంతకంటే మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఔట్‌సోర్సింగ్ ఉదో ్యగులకు సంబందించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ జిల్ల ప్రదాన కార్యదర్శి పి.శ్రీను, ఎల్.శ్రీనివాస్, ఎం.లక్ష్మణ్, ఆర్.సూర్యనారాయణ కనకరాజు, అదిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# భక్తులకు ఆద్యాత్మిక ప్రాంతం

## పర్యాటక కేంద్రం పుణ్యగిరి పుణ్యక్షేత్రం

శృంగవరపుకోట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలో ఉన్న శివాలయాల్లో ప్రసిద్ది పొందిన పుణ్యక్షేత్రం పుణ్యగిరి పుణ్యక్షేత్రం. ప్రకృతి ఒడి మధ్యన కొలువు దీరిన పుణ్యగిరి కొండ ప్రాంతంలో వెలసిన శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి పుణ్య క్షేత్రాన్ని పెద్ద చరిత్ర ఉంది. పూర్వం పాండవులు అరణ్య వాసం చేసే సమయంలో పుణ్యగిరి ప్రాంతంలో సందర్శించినట్లు చరిత్ర చెబుతుంది. అప్పుడు అర్జునుడు శివుని కోసం తపస్సు చేసిన ప్రాంతంగా ఈ ప్రదేశం కీర్తి పొందింది. ఆ సమయంలో అర్జునుడు పూజించిన శివుడును శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామిగా ప్రస్తుతం పూజలు అందుకుంటున్నాడని చరిత్ర ఉంది. ఇక పుణ్యగిరి పుణ్యక్షేత్ర విశిష్టత, చరిత్రను పూర్తిస్థాయిలో తెలుసుకోవాలంటే మాటల్లో చెప్పలేం తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఆ క్షేత్రాన్ని సందర్శించాల్సిందే. మరి ముందుగా పుణ్యగిరి చరిత్రను తెలుసుకోవాలంటే పుణ్యగిరి క్షేత్రానికి వెళ్ళే ప్రతీ భక్తుడు ముందుగా ఆలయ ప్రాంగణంలో ఉన్న పుట్టుదార వద్ద స్నానం ఆచరించాలి అక్కక గర్బాలయ దిగువన స్వయంభువుడైన శివునిని స్మరిస్తూ గోముఖం ద్వారా వస్తున్న గంగలో స్నానం ఆచరిస్తే పునీతులు అవుతారని భక్తులు నమ్మకం. ఇక స్నానం ఆచరించిన అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు. అదేవిధంగా ఆ ప్రాంతలంలోని దారగంగమ్మలోయ ఉంది. ఇక్కడ కొండ పాదం నుంచి నిత్యం జలధార ప్రవహిస్తూనే ఉంటుంది. భక్తులు ఈ లోయలో కూడా స్నానం ఆచరిస్తారు. ఇక ఆ ప్రాంత సమీపంలో కోటి లింగాల రేవు ఉంది. అక్కడ ఆస్తికులు నిమజ్జనానికి అనుకూలమైన ప్రాంతం. అక్కడ అస్తికులను నిమజ్జనం చేస్తే మరణించిన వారి ఆత్మ శాంతిస్తుందని పుణ్యం ప్రాప్తిస్తుందని అలాఏగ కాలక్రమేణా అస్తికులు శిలలుగా మారుతాయని పురాణగాద ఉంది. ఇలా చెప్పకుంటూ పోలే ఉమా కోటిలింగేశ్వర స్వామి క్షేత్రానికి పెద్ద చరిత్ర వినిపిస్తోంది. ఇక మరో విషయమేమింటే పుణ్యగిరి క్షేత్రం ఒకపక్క ఆద్యాత్మిక క్షేత్రం మరోపక్క పర్యటక కేంద్రంగా పిలువబడుతుంది. ప్రతి ఏడా మహాశివరాత్రి పర్వదినం అలాగే వేసవిలో పుణ్యగిరి క్షేత్రానికి ఇటు భక్తులు అటు పర్యాటకులు వేలాది సంఖ్యలో తరలి వస్తారని తెలుస్తుంది. విజయనగరం జిల్లా ఎస్.కోట పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్లు దూరంలోని కొండ ప్రాంతంలో పుణ్యగిరి పుణ్యక్షేత్రం ఉంది. శివరాత్రి పర్వదినాన భక్తులు పుణ్యగిరి ప్రాంతానికి చేరుకోవడానికి ప్రతీ యేటా ఎస్.కోట ఆర్టీసీ డిపో అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తారు. మరో వారం రోజుల్లో మహాశివరాత్రి పర్వదినం రానుంది. మరి ఇంకెందుకు ఆలస్యం భక్తులు పుణ్యగిరి క్షేత్రాన్ని సందరి ్శంచేందుకు ఇదే చక్కటి అవకాశం

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




శృంగవరపుకోట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

మండలంలోని బొడ్డవర గ్రామంలో వినాయక ఆలయం వద్ద బొడ్డవర వాసవిక్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరానికి పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నేత్ర క్షీణిత రోగులు తరలివచ్చారు. శిబిరానికి వచ్చిన రోగులకు వైద్యులు వైద్య పరీక్షల నిర్వహించి కొంతమందికి మందులు పంపినీ చేయగా మరికొంత మందికి చూపు మందగించడంతో శస్త్ర చికిత్సలు చేయాల్సి ఉండటంతో వారిని విశాఖలోని శంకర్ పౌండేషన్ ఆసుపత్రి వైద్యులు తరలించారు. ఈ కార్యక్రమంలో శంకర్ పౌండేషన్ వైద్యులు సిబ్బంది, వాసవి క్లబ్, వాసవి వనతి క్లబ్ సభ్యులు సుమారు వంద మంది రోగులు పాల్గొన్నారు.

# రక్తదాన సేవకుడు దుర్గాప్రసాద్‌కు ఘన సత్కారం



నెల్లిమర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట గ్రామానికి చెందిన సాధన యువజన సంఘం అధ్యక్షుడు, రక్తదాన శిబిరాల నిర్వాహకుడు, రక్తదాత పోలుబోతు దుర్గాప్రసాద్‌కు విజయనగరంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఘన సత్కారం జరిగింది. రక్తదానంపై సేవా కార్యక్రమాలు ప్రారంభించి 17 సంవత్సరాలు నిండిన సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పలు సంఘాలు సాధన యువజన సంఘం, ఆశ్రయ బ్లడ్ డోనర్స్‌క్లబ్, సహాయ్ స్ఫూర్తి,భగత్ సింగ్ హెల్పింగ్ హ్యాండ్స్ తదితర సంఘాల ప్రతినిధులు దుర్గాప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దుర్గాప్రసాద్ 65 వ సారి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్‌ను ఆశ్రయ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు బొడ్డేపల్లి.రామకృష్ణారావుతో పాటు పసుమర్తి వెంకటరమణ, కొత్తల శంకరరావు, గర్బాపు శ్రీను, రాధిక సురేష్, అవనాపు అప్పలరాజు,తుమ్మ అశోక్, కనకల బ్రమ్మేస్, బండారు సందీప్, మహారాజ బ్లడ్ బ్యాంకు వైద్యుడు డాక్టర్ గోపాలరెడ్డి, ఇన్‌చార్జ్ అప్పలనాయుడు తదితరులు అభినందించారు

# వేర్వేరు దాడుల్లో ఇద్దరు అరెస్టు



గజపతినగరం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సిఐ జె.జనార్ధనరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వేర్వేరు దాడుల్లో ఇద్దరు పట్టుబడగా, వారి వద్ద నుంచి 19 మద్యం సీసాలు స్వాదీనం చేసుకున్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జనార్ధనరావు అందించిన వివరాలు ప్రకారం మండలంలోని లింగాలవలస గ్రామంలో పది మద్యం సీపాలతో సారిక అప్పలనాయుడు పట్టుబడగా, మధుపాడ గ్రామంలో తొమ్మిది మద్యం సీసాలతో చుక్క అప్పయ్యమ్మ అనే మహిళ పట్టుబడ్డారు. ఈ ఇద్దరినీ అదుపులోకి తీసుకుని, కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్.ఐ కొండలరావు, హెచ్‌సిలు మహమ్మద్ జి.బాష , సి.హెచ్ లోకాభిరామ్, తదితరుల పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాతలకు రెడ్‌క్రాస్ సత్కారం



చీపురుపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మూఢనమ్మకాలను సేదించి 15 సంవత్సరాల క్రితం తన కుటుంబ సభ్యులతో మొట్టమొదటిసారిగా నేత్ర అవయవ దానాల పరతాలపైన సంతకాలు చేసిన చీపురుపల్లి మండలం నడిపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ మన్నెపురి సత్యానారాయణ సతీమణికి ఇండియన్ రెడ్‌క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్ జగన్మోహనరావు ఆదివారం నాడు స్వయంగా గ్రామానికి చేరుకుని సత్కరించారు. నేత్ర అవయవ దానాలపైన గ్రామస్తులను చైతన్య పరిచి రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మొత్తం గ్రామస్తుల అందరి చేత అవయదాన అంగీకార పరతాలపై సంతకాలు చేయించిన ఘన ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ టెక్నిషియన సుజాత, గ్రామ సర్పంచ్ ఎస్.పోలరాజు, ఎంపిటిసి ఆర్.ఆది నారాయణ, మాజీ సర్పంచ్ మన్న ప్రకాష్‌రామ్, గౌమ్ నాయుడు మానవీయత సంస్థ అద్యక్షుడు గోవిందరాజులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.


## మాస్టర్ శిక్షకులు ఆధ్వర్యంలో మహసింగిగూడలో బ్రహ్మాస్త్రం, అగ్ని అస్త్రం తయారీ




**కొత్తూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

కొత్తూరు మండలం మహసింగిగూడ గ్రామంలో కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్ సూర్యనారాయణ ఆద్వర్యంలో ఎన్ పి ఎం షాపు వద్ద 100 లీటర్ల బ్రహ్మాస్త్రం, 20 లీటర్ల అగ్ని అస్త్రం తయారీ చేయించటం జరిగిందని ఎంటి సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు ఆదివారం ప్రకటనలో వెల్లడించారు. ఇటీవల కాలంలో వంగ, మిరప, మొక్కజొన్న పంటలకు కాయ తొలిచే పురుగు నివారణ కొరకు ఈ కషాయం తయారీ చేయటం జరిగిందన్నారు. దీని వలన పురుగుల మందులు వాడకుండా తక్కువ ఖర్చుతో పురుగులను నివారించవచ్చని రైతులకు ఆయన అవగాహన కల్పించినట్లు ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ కషాయాలు రైతులకు నిత్యం ఎన్‌పిఎం షాపులో అందుబాటులో ఉంటాయని దీన్ని రైతులందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మాస్టర్ శిక్షకులు ఎస్ సూర్యనారాయణ, యూనిట్ ఇన్చార్జి చిన్నమ్మి,ఐసి ఆర్‌పిలు రమణమ్మ, మాధవి, స్వాతిలతో పాటు పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు హాజరయ్యారు.

## విద్యారంగ పరిరక్షణ కోసం విజయ గౌరిని గెలిపించండి : యూటీఎఫ్




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

రానున్న ఉత్తరాంధ్ర శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికలలో పోటీ చేయుచున్న కోరెడ్ల విజయ గౌరికి మద్దతుగా ఆదివారం సోంపేట మండలంలోని, ఎర్రముక్కాం, మామిడిపల్లి, రాజాం, శాసనాం, కొర్లాం, బారువ, పొత్రఖండ తదితర గ్రామాల్లో పర్యటించి ఉపాధ్యాయులను కలిసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లండ బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వాలు చేస్తున్న విద్యారంగ సంస్కరణల వలన పేద పిల్లలకు విద్య దూరమవుతుందని రానున్న రోజుల్లో అనేక పాఠశాలలో మూతపడే అవకాశం ఉందని ఇటువంటి సంస్కరణల వలన బడుగు బలహీన వర్గాల వారికి నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జిల్లా సహాధ్యక్షులు మాట్లాడుతూ రేపటి రోజున కొరెడ్ల విజయ గౌరి గెలిపించుకుంటే ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిల కోసం పోరాటాలు సాగిస్తానని తెలియజేశారు. రాష్ట్ర కౌన్సిలర్ పొందూరు అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి గానీ విధానాల్లో మార్పు రావడంలేదని ఆ విధానాలు పట్ల ఒక నిర్దిష్టమైన వైఖరి కలిగి ఉండేటటువంటి వ్యక్తి కోరెడ్ల విజయ గౌరి అని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి మురళి ప్రకాష్ మాట్లాడుతూ గత 30 ఏళ్ల ఉద్యమంలో ఉండేటటువంటి వ్యక్తి అనేక పోరాటాలు చేస్తూ అనేక ఉద్యమాలతో కలిసి నడిచినటువంటి వ్యక్తి కోరెడ్ల విజయ గౌరిని మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్ని విద్యాసంస్థల వారికి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబురావు, సోంపేట మండల ప్రధాన కార్యదర్శి గోరకల. దొరబాబు, జిల్లా కౌన్సిలర్ రవికుమార్, గోపాల్, లోకనాథం, గొరకల. నాగేశ్వరరావు, జేజేశ్వరరావు, త్రినాధ రావు, గోరకల, శ్రీనివాసరావు, పెద్దింటి. రమేష్, మూల శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం నేత్ర శిబిరం ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరం

### 65 మందికి ఉచిత కంటి పరీక్షలు



**రాజాం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి సత్యం మందిరంలో కంచర వీధి రాజాంలో కన్వీనర్ కొనపల బసవరాజు మరియు శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఆదివారం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో భాగంగా మొత్తం 65 మంది కంటి పరీక్షలు చేయించుకోగా అందులో 35 మందిని గుర్తించి వారికి శస్త్ర చికిత్సలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కొనపల బసవరాజు, పెంకి చైతన్య కుమార్, సత్య సాయి సేవా కమిటీ సభ్యులు వీరభద్రులు, శ్రీనివాసరావు, సాయి, వెంకటరావు, కార్తిక్, వెంకటేష్, మల్లేష్, ఆసుపత్రి సిబ్బంది జాక్షన్, ఉష, సాయికుమార్, సతీష్, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహపురంలో ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి సంబరాలు



**రాజాం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

రాజాం మండలం నరసింహపురం గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి, రాములు వారి సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు స్వాములువారిని దర్శించుకున్నారు. వందేళ్ళ నుంచి ఆనవాయితీగా రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ సంబరాలు గ్రామంలో నిర్వహిస్తారు. ఎక్కడెక్కడో స్థిరపడినవారంతా ఈ వేడుకలకు గ్రామానికి చేరుకుంటారు. ఈ సంబరాలు రెండేళ్లకొక్కసారి మూడు రోజులు పాటు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## గృహహింస కేసు నమోదు

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలంలో నౌపడ పంచాయితీ కూర్మనాధపురం గ్రామానికి చెందిన పరపటి సుమలతతన భర్త పై ఫిర్యాదు మేరకు గృహహింస చట్టం కింద కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై నారాయణస్వామి ఆదివారం తెలిపారు. తన భర్త పరపటి విద్యా సాగర్తనను చిత్ర హింసలు గురించేస్తున్నారని, ఇంట్లో బంధించి బెల్టుతో కొట్టి రక్తం వచ్చే గాయాలు చేశారని ఫిర్యాదులో భార్య సుమలత పేర్కొన్నది. దీంతో కేసు నమోదు చేసి విద్యా సాగర్‌ను రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

### వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం మండలం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. టెక్కలి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలు మంత్రికి విన్నవించుకోగా సంబంధిత అధికారులతో మాట్లాడి వీలున్నంత త్వరగా ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రధానంగా ప్రజలు నూతన నివాసాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, రహదారులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిధులు ఉన్నాయని, ఇప్పటికే నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

## ఎర్రన్నాయుడు ఘాటును సందర్శించిన కేంద్ర, రాష్ట్రమంత్రులు



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

కేంద్ర పౌరవిమానయానశాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులు తన కుటుంబసభ్యులతో కలిసి మండలం నిమ్మాడలోగల దివంగత నేత, మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు ఘాటును ఆదివారం సందర్శించారు. ఈనెల 23వ తేదీన ఎర్రన్నాయుడు 67వ జయంతి సందర్భంగా జరగనున్న ఏర్పాట్లు గూరి కుటుంబసభ్యులతో కలిసి చర్చించారు. వీరితో పాటు టిడిపి నాయకులు, కుటుంబసభ్యులు కింజరాపు హరివరప్రసాద్, కింజరాపు ప్రభాకర్‌రావు, మెండ దాసునాయుడు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

మండలం జాతీయరహదారిలో జర్జంగి సమీపంలో ఆదివారం జరిగిన సంఘటనలో తృటిలో పెద్ద ప్రమాధం తప్పింది. టెక్కలి నుంచి విశాఖపట్నం వెలుతున్న కారు అదుపుతప్పి డివైండర్ ఎక్కి ఊగిసిలాడుతున్న సమయంలో అదే రహదారిలో వెనుక నుంచి వేగంగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్ వేగాన్ని అదుపుచేసే సమయంలో కారుని స్వల్పంగా ఢ కొట్టింది. ప్రమాధంలో కారు ముందుబాగం నుజ్జుఅయినా కారులో ప్రమాణీకులకు ఎలాంటి ప్రమాధం జరగలేదు. కారులో వెలుతున్న వారు టెక్కలి విహానికి హాజరైన పురోహితులు, ఏది ఏమైనా ఎవ్వరికి ఎలాంటి ప్రమాధం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ మేరకు లారీని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తెలిపారు.

## గురుకుల ఆశ్రమ విద్యార్థులకు చికెన్ నిలుపుదల

**సీతంపేట, ఫిబ్రవరి16, ప్రభాతవార్త**

వారంలో మంగళవారం ఆదివారం రెండు రోజులు గురుకుల పాఠశాల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మెనూ కింద చికెన్ ఇస్తున్నారు అయితే ఇటీవల పలు జిల్లాలలో బ్రాయిలర్ లేయర్ కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి చోకి అనేక కోళ్లు మృతి చెందుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలో భాగంగా సంక్షేమ వసతి గృహాలకు చికెన్ నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సీతంపేట ఐటిడిఏ పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలలు గురుకుల రెసిడెన్షియల్ కస్తూరిబా పాఠశాలలు మినీ గురుకులాలు ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు చికెన్ నిలుపుదల చేశారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చిన వరకు చికెన్ పెట్టవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో విద్యార్థులకు చికెన్ ఇవ్వని పరిస్థితి నెల కొంది. అయితే చికెన్ షాపులు యధావిధిగా తమ వ్యాపార కొనసాగించినప్పటికీ పశుసంవర్ధక శాఖఅధికారులు ఎటువంటి పర్యవేక్షణ లేకుండా ఉండడంతో చికెన్ షాపుల యధావిధిగా తెరిచి అమ్మకాలు చేసుకున్నారు. అత్యధికంగా తుని ప్రాంతం నుంచి గురుకుల పాఠశాలకు వసతి గృహాలకు కోడి గుడ్లు సరఫరా జరుగుతున్నాయి. ఈ విషయమే డిడి వద్ద ప్రస్తావించగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో చికెన్ నిలుపుదల చేయడం జరిగిందని తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు చికెన్ నిలుపుదల ఉంటుందన్నారు.

## 100 డేస్ స్పెషల్ క్లాసును పరిశీలించిన ఎమ్మెల్యే



**జలుమూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త**

స్థానిక జలుమూరు ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థినీలును 100 డేస్ స్పెషల్ క్లాసులో భాగముగా ఫిజికల్ సైన్స్ జరిగినది, ఆ సందర్భముగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదివారం స్పెషల్ క్లాసును పరిశీలించారు. విద్యార్థినీల క్షేమ సమాచారం తెలుసుకొని, రాబోయే 10వ తరగతి పరీక్షలలో ప్రధమ శ్రేణులలో ఉత్తీర్ణుల అవ్వాలని కోరారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు ఇప్పిలి వేణు గోపాలరావు, సాంఘిక శాస్త్ర సహాయ ఉపాధ్యాయుని వసంతి, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అంతర్జాతీయ దేవాలయాల సదస్సు,

**టెక్కలి, ఫిబ్రవరి16, ప్రభాతవార్త**

దేవాలయ పరిపాలన, నిర్వహణకు అంకితమైన ప్రపంచంలోనే అతిపెద్ద సమావేశం అయిన ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ ఎక్స్‌పో (ఐటీసీఎక్స్) 2025 ఫిబ్రవరి 17-19 వరకు తిరుపతిలోని ఆశా కన్వెన్షన్స్‌లో జరుగనుందనీ ఐటిఎక్స్ నిర్వాహకులు చెప్పారు. టెంపుల్ కనెక్ట్ వ్యవస్థాపకుడు గిరేష్ కులకర్ణి మానస పుత్రిక అయిన ఐటీసీఎక్స్ 2025, అంత్యోదయ ప్రతిష్ఠాన్ సహకారంతో నిర్వహించబోయే కార్యక్రమంతో ప్రపంచవ్యాప్తంగా దేవాలయ పర్యావరణ వ్యవస్థలను నెట్‌వర్క్ చేయడానికి, బలోపేతం చేయడానికి మరియు ఆధునీకరించడానికి ఒక డైనమిక్ వేదికను అందిస్తూ, వారి గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని వేడుక జరుపుకుంటుందన్నారు. ఇది 58 దేశాలలో సుమారు 1581 భక్తి సంస్థల నుండి హైబ్రిడ్ భాగస్వామ్యాన్ని చూస్తుంది మరియు ఎక్స్‌పోలో 111కి పైగా స్పీకర్లు, 15 వర్క్‌షాప్‌లు నాలెడ్జ్ సెషన్‌లు, 60కి పైగా స్టాల్‌లను కలిగి ఉంటుందన్నారు. దేవాలయాల మహాకుంభ్' - ఐటీసీఎక్స్, టెంపుల్ కనెక్ట్ యొక్క ప్రధాన కార్యక్రమం- అనేక ఐపిలకు పేటెంట్ పొందిన ప్రముఖ సంస్థ, టెంపుల్ కనెక్ట్ భారతీయ సంతతికి చెందిన దేవాలయాల గురించి సమాచారాన్ని డాక్యుమెంట్ చేసి డిజిటలైజ్ చేస్తుందన్నారు.

శ్రీకాకుళం వార్త

## నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేస్తున్న జిల్లా పోలీసులు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా పెట్టి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేస్తున్న జిల్లా పోలీసులు. ఆదివారం శ్రీకాకుళం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు డచ్ బంగ్లా,కంపోస్టు కోలని,వాంబే కోలని, అరసవల్లి,దమ్మవిది, కిల్లిపాలెం, నాగావళి పొన్నాడ వంతెన తదితర ప్రాంతాలు,గ్రామీణ,పట్టణ చివర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్, పేకాట, జూదం తడితర నేరాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.పాడుపడిపోయిన బంగ్లాలు, నివాస గృహాలపై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వంటి వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం,పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఈవ్ టీజింగ్, ఇతర నేరాలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి వినియోగించిన పేకాట ఈవ్ టీజింగ్ తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కు పాల్పడినవారు పట్టుబడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

## శివరాత్రి సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

ఈ నెల ఫిబ్రవరి 26న బుధవారం జరుపుకునే శివరాత్రి పండుగ సందర్భంను పురస్కరించుకుని త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక శ్రీకాకుళం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా, టౌన్‌లోని లక్ష్మీ థియేటర్ చుట్టుప్రక్కల ఏరియాలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం, శివరాత్రి పండుగపై ప్రచారం చేయడం జరిగింది.

### శివరాత్రి పండుగ విశిష్టత..

శివలింగం పైన ఉన్న మూడు విభూతి రేఖలు జీవాత్మ ఆత్మ పరమాత్మలకు గుర్తు అని, ఆత్మను ఆరాధిస్తే జీవుడు మోక్షం పొందుతాడు అని, అందుకే మధ్యలో ఉండే విభూతి రేఖకు ఎర్రని బొట్టు పెడుతారు. మూడు ఆత్మల వివరణ తెలుసుకోవడం ఆధ్యాత్మికంలో ముఖ్యమైన విషయం.. శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానంను తెలియజేయడం అని అర్థం. అందుకే శివరాత్రిని మోక్ష రాత్రి అని అంటారు. కావున అందరూ మోక్షం పొందాలి అనేదే శివరాత్రి పండుగ ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక శ్రీకాకుళం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు సంతోష్ కుమార్, దుర్గారావు, వెంకటరావు, రామకృష్ణ, అప్పన్న, వాసుదేవరావు, లక్ష్మి, అప్పలనాయుడులు పాల్గొన్నారు.

## నల్ల బజారు తరలి పోతున్న పిడిఎస్ బియ్యం : చోద్యం చూస్తున్న అధికారులు






**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా సరఫరా అవుతున్న యథేచ్ఛగా నల్ల బజారుకు తరలిపోతున్నాయి. దీనిపై సరైన పర్యవేక్షణ కొరవడడంతో అక్రమార్కుల అడ్డ అదుపు లేకుండా పోతుంది.సంతబొమ్మాళి మండలం కేంద్రం తో పాటు తీర ప్రాంతంలో ఈ అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతున్నా పట్టించుకొనే నాధుడే కరువయ్యాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ రవాణా చేస్తున్న వ్యాపారులు రెవిన్యూ, పోలీసులు అధికారులకు ముడుపులు అందిస్తూ అడ్డగోలుగా వ్యాపారం చేస్తున్నారనే సర్వత్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.అప్పుడప్పుడు రెవిన్యూ అధికారులు కొంతమంది మీద 6ఏ కేసులు పెట్టి చేతులు దులుపు కుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే గత రాత్రి మండలంలోని మర్రిపాడు గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం ను కొంతమంది యువకులు పట్టుకొని రెవిన్యూ, పోకిసులకు సమాచారం అందించనా ఎవరూ అక్కడకి వెళ్లిన దాఖలాలు లేదు. ఈ తరుణంలో కొంతమంది రాజకీయ నాయకులు జోక్యంతో మరల ఆవ్యాన్‌ను యువకులు వదిలేసారు. కోటబొమ్మాళికి చెందిన ఒక వర్తకుడు తన వ్యానులో 40బస్తాలు పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం యువత గుర్తించి వ్యాన్, బియ్యం ఫోటోలు తీసి సామజిక మధ్యమాలో పెట్టారు. ఈ విషయాన్ని ఆర్ఐ ప్రసన్న, వీఆర్వో ఉమాపతికి, పోలీసులకు చెప్పిన పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సుమారు గంటకు పైగా పిడిఎఫ్ బియ్యాన్ని అడ్డుకున్నా అధికారులు ఎవరు రాకపోవడంతో వ్యాన్‌లో దర్జాగా వెళ్లిపోయారు.ఇప్పటికైనా రెవిన్యూ, అధికారులు, పోలీసులు చొరవ చూపి బియ్యం తరలిస్తున్న అక్రమార్కులు ద్రుష్టి సరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్న వారిపై న్యూసెన్స్ కేసులు

**వీరఘట్టం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



మండల కేంద్రం వీరఘట్టం లోని గౌడు వీధి, బార్నాల వీధి జంక్షన్‌లో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న వారిపై ఆదివారం న్యూసెన్స్ కేసులను నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై జి కళాధర్ విలేకరులకు తెలిపారు ఈ రెండు జంక్షన్లో ఎక్కువగా హోటల్లు, కాయగూర దుకాణాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఉండడంతో బైకులు, తోపుడు బళ్ళు ఎక్కడకక్కడే విడిచి పెట్టడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, దీన్ని గమనించి తమ సిబ్బందిచే ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు ఈ నేపథ్యంలో 15 మందిపై న్యూసెన్స్ కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు భవిష్యత్తులో ఇదే సమస్య ఎదురైతే మరిన్ని కేసులు నమోదు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సరిచేస్తామన్నారు ఈ రెండు జంక్షన్లో ఇకపై ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని ఆయన హెచ్చరించారు ఈ జంక్షన్లో అనునిత్యము తమ సిబ్బంది పర్యవేక్షణలో ఉంటారని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన సహించేది లేదని ఆయన అన్నారు.

## ట్రోఫీ గెలిచిన తొలి భారతీయురాలు


స్నేహ

'జెట్ విమానం 2,500 అడుగుల ఎత్తులో వేగంగా ప్రయాణిస్తోంది. అంతలో ఇంజిన్ వేగం తగ్గింది. ఏ క్షణంలోనైనా విమానం అదుపు తప్ప వచ్చు. ఆలోగా సురక్షితంగా ల్యాండ్ చేయాలి. పైలట్ దీన్ని సవాల్‌గా తీసుకుని రన్వే పైకి దింపగలిగింది'. అయితే ఇదంతా ఓ పోటీలో భాగమే. విపత్కర పరీక్షలో పైలట్ నైపుణ్యానికి ఇది. ఇందులో స్నేహ భాస్కరన్ విజేత మాత్రమే కాదు, ఈ ట్రోఫీని అందుకున్న తొలి భారతీయురాలు కూడా. 'అనుకొని ప్రమాదాలు ఎదురైనప్పుడు ఒత్తిడికి గురికాకుండా సరైన నిర్ణయం తీసుకుంటే విజయం మనదేన'ని చెప్పే స్నేహాభాస్కరంది చెన్నై. చిన్నప్పటి నుంచి ఆకాశంలో ఎగిరే విమానాలను చూడమంటే ఇష్టం. సైన్స్ పై ఆసక్తి, జెనెటిక్ ఇంజినీరింగ్ లో పట్టా తీసుకుంది. ఆపై కమర్షియల్ పైలట్ లైసెన్స్ కోసం 2023, జనవరి లో 'న్యూజిలాండ్ ఎయిర్‌లైన్ అకాడమీ'లో చేరింది. 'న్యూజిలాండ్‌లో 1963 నుంచి ఏటా ఈ అకాడమీ ఓ పోటీని నిర్వహిస్తోంది. ఇది పైలట్ ధైర్యసాహసాలు, నైపుణ్యానికి పరీక్ష ఈసారి మనదేశం తరపున తొలిసారిగా నేను బరి లోకి దిగాలనుకున్నాను. దీనికంటూ ప్రత్యేక శిక్షణ పొంది ఎంపికయ్యా. 2,500 అడుగుల ఎత్తులో జెట్ విమానాన్ని నడుపుతూ మనమే ఇంజిన్ను ఆఫ్ చేయాలి. వేగం తగ్గి విమానం అదుపు తప్పేలోపే దాన్ని సురక్షితంగా రన్‌వేపై మార్క్ చేసిన చోట ల్యాండ్ చేయాలి. అలా ఎమర్జెన్సీ సమయాల్లో మన నైపుణ్యాలను కలిగి ఉన్నారు. ఒత్తిడి ఎంత ఉన్నా మహిళల సమన్వయం చేయగలుగుతాం.

ఆ ఆత్మవిశ్వాసంతో ఈ పోటీలోకి దాదాపు 60 ఏళ్లుగా జరుపు కుంటున్న ఈ పోటీలో ఇప్పటివరకు మన దేశానికి చెందినవారు ఎవరూ లేరు. దీన్లో ట్రోఫీ అందుకోవడం గర్వంగా ఉంది' అని చెబుతున్న స్నేహ ధైర్యసాహసాలు అభినందనీయం కదూ. ▫

## గిరిపుత్రులకు వ్యాధులపై అవగాహన..

**సాంకేతికత అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లోనూ.. వచ్చిన వ్యాధి ఏంటి? దానికి ఎలాంటి చికిత్స తీసుకోవాలి? తదితర విషయాలపై అవగాహన లేక ప్రాణాలు కోల్పోతున్నారు గిరిజనులు. వాళ్ల ఈ పరిస్థితే తన పరిశోధనలకు కారణమంటున్నారు. డా.పరికపండ్ల శ్రీదేవి గిరిపుత్రులకు వచ్చే వ్యాధులపై అవగాహన కల్పిస్తూ.. వాటి నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్నారామె.**


శ్రీదేవి

శ్రీదేవి ఇప్పటికే ఇలాంటి చాలా ప్రాజెక్టుల్లో పనిచేశారు. సర్వైకల్ క్యాన్సర్,కొవిడ్‌లో గిరిజనులకు వాక్సినేషన్ అందించే జాతీయ ప్రాజెక్టులోనూ తనదైన పాత్ర పోషించారు ప్రస్తుతం నేషనల్ అలయన్స్ ఫర్ సికిల్‌సెల్ ఆర్గనైజేషన్స్ (ఎన్ఎఎస్సీవో) సలహా మండలి సభ్యురాలిగా కొనసాగుతున్నారు. చేతులూ, కాళ్లూ ఉబ్బడం, పసుపు రంగులోకి మారిపోవడం... తీవ్రమైన నొప్పులు, ఊపిరి. అందక చనిపోవడం. ఇవన్నీ సికెల్ వ్యాధి లక్షణాలు: ఇదంతా వైద్యులూ, కాస్తోకూస్తో వైద్యపరిజ్ఞానం ఉన్న వాళ్లకే తెలుసు కానీ, గిరిజనులు మాత్రం ఇది గాలిసోకడం... మంత్రం వేస్తే తగ్గిపోతుంది. పసరు పోస్తే చాలు... అనుకుం టారు. మధ్యప్రదేశ్‌లోని అమరకంటలో ఇందిరాగాంధీ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాల యంలో ప్రొఫెసర్‌గా చేరిన నాకు ఎదురైన అనుభవం అది అప్పుడే పరిశోధన చేయాలనుకున్నా మాది కరీంనగర్ దగ్గర బసంత్ నాన్న సత్యనారాయణ, దర్జీ. అమ్మ సరోజన గృహిణి. మేం ఆరుగురం సంతానం. ఐదుగురు అన్నయ్యలూ, నేనూ, నాన్న బట్టలు కుట్టి తెచ్చే డబ్బులే మాకు జీవనాధారం పస్తులున్న రోజులూ ఉన్నాయ్. ఈ పరిస్థితుల్నీ, మన జీవితాన్నీ చదువొక్కటే మారుస్తుంది అని చిన్న అన్నయ్య చెప్పేవాడు. అందుకే కష్టపడి చదివాను. ఆటలు ఏవైనా మొదటి స్థానంలో ఉండేదాన్ని పది డిస్టింక్షన్‌లో పాసయ్యాను. ఇంటలల్లో ఫ్రీ సిట్ వచ్చింది. డాక్టర్ అవ్వాలనుకున్నా.. ఆరోగ్యం సహకరించకపోవడంతో ఎంసెట్‌లో 5 వేల ర్యాంకు వచ్చింది. సంవత్సరం చదువు ఆపేసి ఇంట్లోనే ఉన్నా మూడో అన్నయ్య నరహరి ఇప్పుడు ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఆయన ప్రోత్సాహంతో డిగ్రీలో చేరా అది మొదలు వెనుదిరగలేదు. హైదరాబాద్‌లోనే జెనెటిక్స్‌లో పిజి, పోస్ట్ అక్టోరల్ పూర్తిచేశా. భయంతో వెనక్కి వచ్చేశారు.. అవగాహనతో సికెల్ సెల్కి అడ్డుకట్ట వేయొచ్చు. కానీ దీన్ని వ్యాధిగానే గుర్తించని వాళ్లకి చికిత్స. నిర్మూలన గురించి చెప్పడం సవాలుగా మారింది.



గిరిజనులు మమ్మల్ని దగ్గరికి కూడా రానిచ్చేవారు కాదు. దాంతో స్థానికుల్ని వారధిగా చేసుకున్నాం. వాళ్ల పండుగలు, పెళ్లిళ్లకు వెళ్లే వాళ్లం. వాళ్ళు మమ్మల్ని అంగీకరించడానికి సంవత్సరం పట్టింది. ఇంతా కష్టపడి వాళ్లని చికిత్సకి పంపిస్తే మందులిస్తే వాడేవారు కానీ, వ్యాధి తీవ్రత పెరిగి రక్తం ఎక్కించాల్సి వస్తే నిరాకరించేవాళ్ళు సూదితో రక్తం తీసి ఏం చేస్తారో ఏమో అని భయపడేవాళ్ళు. వాళ్లను ఒప్పించి ఆశా వర్కర్లను సహాయంగా ఇచ్చి అస్పత్రికి పంపించేవాళ్లం ఇలా ఐదేళ్ల దీనికి సంబంధించిన వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఐసీఎస్ఆర్‌కు పంపేవాళ్లు ఆరోగ్య పరిస్థితుల్లో వచ్చే మార్పులు, ఏ మందు వాడాలి. బ్లెడ్ ఫ్యూజన్ ఎప్పుడు చేయాలి. మందులకి వాళ్ల శరీరం ఎలా. స్పందిస్తుంది. వాటివల్ల ఏర్పడే దుష్ప్రభావాలు, గ్రౌండ్ లెవెల్లో నిర్మూలనకి ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు లాంటి చాలా విషయాల్ని పరిశోధనా పత్రాల్లో పొందుపర్చాను. ఇప్పుడు ఐసీఎస్ఆర్ ఆధ్వర్యంలో ఏడు రాష్ట్రాల్లో ఈ ప్రాజెక్ట్ అమల్లో ఉంది. ఆ ప్రాంతాల్లో ఉన్న చాలా విషయాలు మిగతా వాళ్లకి సోపానాలుగా మారాయి. విజయ నగరం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి బదిలీ అయింది ఇక్కడా అదే ప్రాజెక్టు నడుస్తోంది. దాంతో పరిశోధనలు కొనసాగించే అవకాశం వచ్చింది. ప్రస్తుతం అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు పరిసర ప్రాంతాల్లో పర్యటిస్తున్నా పార్వతీపురం మన్యంజిల్లా లోనూ ఈ వ్యాధి బాధితులు ఎక్కువే గన్నెల.. దనుగడ, బంగవర్తి తదితర ప్రాంత జనాభాలో ఒక శాతానికి పైనే వ్యాధి సోకిన వాళున్నారు. చిత్రికపై జనగాహన కల్పిస్తున్నా గతేడాది నుంచే సికెల్సెల్ వ్యాధిగ్రస్థులకి ప్రభుత్వం రూ.100లు పించను ఇస్తుం ది. దీనికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత వర్టిపికెట్లు ఎలా. అనుకోవాలి లాంటి అంశాల్ని వివరిస్తున్నాం. ▫

## పరికరాలు లేకుండా సంగీతం!



**ఆ అమ్మాయి మాటైనా పలకకుండా పాట పాడేస్తుంది. ఎలాంటి పరికరాలు లేకుండానే సంగీతం పలికిస్తుంది.** ఇది ఎలా సాధ్యమంటే పుణెకు చెందిన కృతి తొమ్మిదో తరగతి చదువుతుండగా స్కూల్లో వినూత్న సంగీత పోటీలు జరిగాయి, సంప్రదాయ వాయిద్యాలను ఉపయోగించకుండా. సంగీతాన్ని సృష్టించడం దీన్లో ప్రధానం పాత పైపులతో, పప్పులు నింపిన డబ్బాలతో... ఈతలో ప్రయత్నం చేశారు. ఆమె సీనియర్లు మాత్రం ఫ్లూట్, డ్రమ్స్.. లాంటి వాయిద్యాల సంచి వచ్చే శబ్దాలను నోటితోనే చేయడం చూసి ఆశ్చర్యపోయింది కృతి అలా చేయడాన్ని బీట్‌బాక్సింగ్ అంటారని తెలుసుకుంది. ఇంటి కెళ్లాక యూట్యూబ్‌లో ఆ తరహా వీడియోలను చూశాక ప్రయత్నించాలని పించింది. క్రమేణా అందులో నైపుణ్యం సంపాదిం చింది. ఇప్పుడు చాలా సినిమా పాటలకు తనదైన శైలిలో బీట్ బాక్సింగ్ చేస్తోందీమె. దైనందిన జీవితంలో ఎదురయ్యే సందర్భాల నుంచీ శబ్దాలను సృష్టిస్తుంది. వీడియోల్ని ఇన్‌స్టాలోపెట్టి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. రెండు లక్షలమందికి పైగా ఫాలోయర్లనూ సంపాదించింది. 'మనకు ఆనందాన్నిచ్చే పనిచేయడం ముఖ్యం. మొదట్లో కష్టంగా ఉన్నా ఆ ప్రయాణాన్ని ఆస్వాదిస్తాం. ఏదో ఒకరోజు పరిపూర్ణత సాధిస్తాం' అంటోంది 10 ఏళ్ల కృతి. ▫

## అందానికి మందారం ..

**మంచారు అనగానే గుర్తొచ్చేది ఒత్తైన పరులే ఈ పువ్వులు చర్మసంరక్షణకూ సాయనసతాయంటున్నారు. నిపుణులు** ఈ పువ్వుల్లోని నీ చిటమిన్ చర్మ నిగారింపుడకు సాయపడుతుంది. పొడివరం ఉన్నవాళ్లు ఈ మిశ్రమాన్ని పూతలా వేసుకుంటే పరిష్కారముంటుంది. వీటిల్లో ఉండే ఆల్ఫాహైడ్రల తొలగిస్తాయి. ప్రకాశవంతమైన చర్మం మీ సొంతమువుతుంది. ఇక, మందార పువ్వుల్లో




యాంటీ అక్రిమెంట్లూ ఎక్కువే ఇవి ఫ్రీ రాడికర్ఫ్సని తొలగించడంలో సాయపడతాయి సిగ్మెంటేషము నియంత్రిస్తాయిని మొటిమలు, నల్లటి మచ్చలతో బాధపడేవారు వీటి మిశ్రమాన్ని పూతలా వేసుకుంటే చక్కని ఫలితాలు వస్తాయి. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మొటిమల్ని అదుపుచేస్తాయి. మందార రేకు మిశ్రమాన్ని పెరుగు లేదా తేనెతో కలపండి ఆపై ముఖానికి పూతలా వేయండి. 15-30 నిమిషాలు ఉంచి గోరువెచ్చటి వీటితో కడిగేస్తే సరి. పువ్వు రేకల్ని ఎండలో పెట్టి పొడి చేసి వేడినీటిలో కలపాలి అది కాస్త చల్లారాక స్ప్రే బాటిల్లోకి వేసు కుని బొట్టు బొట్టుగా ఉప యోగించవచ్చు మందార పువ్వుల్ని ఎండబెట్టి పొడిగా చేసిన తర్వాత చాలు. ▫

## ఊహాల్లో తిప్పుతాయి..






ఉన్నచోటే ఉండాలంటే విసుగేస్తుంది. అందుకే వీలైనప్పుడల్లా ఎక్కడికైనా వెళ్తుంటాం. ఆయా ప్రాంతాల్లో దొరికే ఆహారం తిని ఆనందిస్తాం. 'టూరిజం డే' గా బస్సు, కారు, రైలు, పడవ, విమానం అనే తేడా లేకుండా పండ్లూ కూరగాయలతో వాహనాలను రూపొందించారు. ఇవి కదలకుంటేనేం.. మనసును ఊహల్లో తిప్పడం ఖాయం!









## జనరేషన్ బీటా జాగ్రత్తన

**జనరేషన్ పిల్లల పెంపకం లో తల్లిదండ్రులు మరిన్ని నైపుణ్యాలను పెంచు కోవాలంటున్నారు. నిపుణులు వీరి పెంపడంలో ఎదురయ్యే సవాళ్లను స్వీకరించ డానికి సంసిద్ధం కావాలని సూచిస్తున్నారు.**

..ఏఐ ఆధారిత పరికరాలు ప్రస్తుతం సర్వసాధారణ మయ్యాయి. దీంతో సాంకేతికత చుట్టూ సరిహద్దులను గీయడం తల్లిదండ్రులకు ఓ పెద్దసవాల్‌లాంటివి టెక్ వినియోగం అత్యంత అవసరం అనే యుగంలోకి ప్రస్తుతం ఉన్నాం అందుకే, స్క్రీన్లను నిషేదించడం కన్నా డిజిటల్ మీడియా ప్లాట్ఫామ్లపై సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించడమెలాగో నేర్పించాలి. నిజం, అబద్ధం మధ్య తేడాను గుర్తించడంలో సాయం చేయాలి. అలాగే ఫైబర్ సెక్యూరిటీ పట్ల అవగాహన పెంచాలి. వ్యక్తిగత సమాచారాన్ని బయటకు చెప్పడంవల్ల ఎదురయ్యే పరిణామాలను వివరించాలి.

తీవ్రతరమవుతున్న వాతావరణ మార్పుల సమస్యపై జెన్ బీటాకు అవగాహన కలిగించాలి. రీసైక్లింగ్, నీటి పొదుపు, అవసరమైనంత మేరకే వినియోగం వంటి పర్యావరణహిత అలవాట్లను నేర్పించాలి. తోట పెంపకాన్ని తల్లిదండ్రులు పాటిస్తూ పిల్లలను అనుసరించేలా చేయాలి. దీంతో పర్యావరణ పరిరక్షణపై బాధ్యత వస్తుంది. పర్యావరణ అనుకూలమైన ఉత్పత్తుల వినియోగంతో వ్యర్థాలు తగ్గించడంలో వారినీ భాగస్వాములను చేయాలి. వీరికి ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అత్యంత ముఖ్యం. మానసికారోగ్యానికి మూలమైన భావోద్వేగాలను సమన్వయం చేసుకోవడం, నియంత్రించుకోగలగడం తెలియాలి. వాళ్ల భావాల్ని వ్యక్తీకరించే అవకాశమివ్వాలి. అలాగే పెద్దవాళ్ళు కథలు చెప్పడం, వాళ్లతో చదివించడం, తమ అభిప్రాయాలను చెప్పించడం వంటివి వాళ్లకు అభ్యాసంలా మారతాయి. బావోద్వేగాలను సమన్వయం చేసుకోగలిగే సామర్థ్యం వాళ్లకు పెరుగుతుంది. పిల్లలను ప్రకృతితో మమేకమయ్యేలా చేయాలి. పార్కులో



నడక, కుటుంబ మంతా పర్యటక ప్రాంతాల కెళ్లడం, అవు ట్డోర్ అడ్వంచర్స వంటివి శారీరక శ్రమతో పాటు వాళ్లలో మానసి కారోగ్యాన్ని పెంపొం దించేలా చేస్తాయి. పలురకాల క్రీడల్లో ప్రవేశం కలిగేలా చేయాలి. వీటన్నింటితో తమ అభిప్రాయాలను చెప్పించ డం వంటివాళ్లకు అభ్యాసంలా మారతాయి. భావోద్వేగాలను సమన్వయం చేసుకోగలిగే సామర్థ్యం వాళ్లకు పెరుగుతుంది. పిల్లలను ప్రకృతితో మమేకమయ్యేలా చేయాలి.

పార్కులో నడక, కుటుంబమంతా పర్యటక ప్రాంతాలకెళ్లడం అవుట్‌డోర్ అడ్వంచర్స్ వంటివి శారీరకశ్రమతోపాటు వాళ్లలో మానసికారోగ్యాన్ని పెంపొందించేలా చేస్తాయి. పలురకాల క్రీడల్లో ప్రవేశం కలిగేలా చేయాలి. వీటన్నింటితో తమ చుట్టూ ఉన్న వాతావరణం, వ్యక్తులతో పిల్లలు అనుబంధాన్ని పెంచుకకుంటారు. దీంతో వారిలో మానవసంబంధాలూ మెరుగుపడతాయి. స్క్రీన్ సమయం తగ్గుతుంది. ▫

## నమ్మకం కోల్పోకూడదు

ఒక ధనికుడికి దైవభక్తి ఎక్కువ అతడో రోజు సొంత పడవలో సముద్రంలో ఒంటరిగా షికారుకి వెళ్లాడు. ఉవ్వెత్తున ఆటలు రావడంతో పడవ ధ్వంసమైంది. గబుక్కున సముద్రంలోకి దూకి, అతి కష్టంమీద ఒక ద్వీపానికి చేరుకున్నాడు.

!! ద్వీపంలో మనుషుల జాడ లేదు. చుట్టూ నీళ్ల తప్ప మరేం కనిపించలేదు. ధనికుడు మొదట బాధపడినా వెంటనే తేరుకుని, తనను మరణం నుంచి రక్షించిన భగవంతుడు,. తన ప్రాంతం చేరేందుకు కూడా దారి చూపిస్తాడు అనుకుని స్థిమితపడ్డాడు. ఒంటరిగా జీవిస్తూ, దొరికే పండ్లు, దుంపలూ తినడం అలవాటు చేసుకున్నాడు. కొంతకాలానికి అతడి ఆశలు నీరుగారినా దేవుడిపట్ల నమ్మకం మాత్రం తగ్గలేదు. బాధపడుతూనే ఓ గుడిసె నిర్మించాడు. తీరా పిడుగు పడి గుడిసె కాలిపోయింది. అతడు దుఃఖిస్తూ ఖిదేవుడా! నీకిది న్యాయమా, ఎన్ని కష్టాలేదురైనా నీపై విశ్వాసాన్ని కోల్పోలేదు. కానీ నువ్వెందుకు దయ చూపడంలేదు? అంటూ దుఃఖిం చాడు. అంతలో పడవ వచ్చింది. ఇద్దరు వ్యక్తులు పడవ దిగి ఖిమంటలు కనిపించడంతో ఎవరైనా ఇబ్బంది పడుతున్నారేమోనని రక్షించడానికి వచ్చాం మీరీ గుడిసెను కాల్చి ఉండకపోతే, ఇక్కడ మనిషి ఉన్నట్టు తెలియదుఖి అన్నారు. ధనకుడు పశ్చాత్తాపంతో ఖినన్ను రక్షించడానికే పిడుగు పడిందని గ్రహించలేకపోయాను. నువ్వు నా సహనాన్ని పరీక్షించావు. నేనందులో విఫలమయ్యాను నమ్మినవారిని నిశ్చయంగా కాపాడతావని మరోసారి నిరూపించావు. చన్ను మన్నించు ప్రభూ" అంటూ, నమస్కరించాడు. ఎంతటి కష్టంలోనూ దేవుడి మీద నమ్మకాన్ని కోల్పోకూడదు అంటూ ఓ గురువు చెప్పిన కథ

ఆధ్యాత్మకం

## తిల్ పీఠా

**కావలసినవి.** బియ్యం కప్పు, నల్ల నువ్వులు కప్పు, బెల్లం 2 కప్పులు, కొబ్బరి కోరు 2 టేబుల్ స్పూన్లు, సోంపు టేబుల్ స్పూన్లు

**తయారీ** బియ్యం నాలుగు గంటలు నానబెట్టి ఆ నీళ్లు వంపేయాలి. వాటిని వస్త్రం మీద ఆరబోసి.. తడి. పీల్చేసుకున్నాక రుబ్బాలి పిండి ఎంత మెత్తగా ఉంటే పీఠా అంత బాగా వస్తుంది. పిండిని ఒక పాత్రలోకి తీసి, పాలిథిన్ పేపరుతో చుట్టి.. ఓ గంట పక్కనుంచాలి. నువ్వులను వేయించాలి. వాటిలో సోంపూ, బెల్లం, కొబ్బరి కోరు జతచేసి బ్లెండ్ చేయాలి. కాలుతున్న పెనం మీద. చారుగరెటెడు బియ్యప్పిండి వేసి.. అదే గరిటెతో వెడల్పుగా పరిచినట్లు చేయాలి.



దాని మీద తగినంత స్టఫింగ్ వేయాలి. దోశల గట్టిపడిన పిండిని మెల్లగా రోల్ చేసి, పళ్లెంలోకి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేసుకోవాలి. అసోం వారి 'తిల్ పీఠా' పదిరోజులు నిలవనుంది. ▫

17-2-TERA PAGE 8.qxd:17-2-TERA PAGE 8.qxd 1/1/02 6:13 AM Page 1



# చాలా కాలం తరువాత ఓ మంచి పాత్రను చేశాననే సంతృప్తి కలిగింది: 'బ్రహ్మా ఆనందం' సక్సెస్ మీట్‌లో బ్రహ్మానందం




మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మా ఆనందం' అనే చిత్రం ఫిబ్రవరి 14న వచ్చింది. పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్యహోలక్కల్ కీలక పాత్రల్లో కనిపించారు. సావిత్రి, ఉమేష్ కుమార్ సమర్పణలో ఈ చిత్రాన్ని రాహుల్ యాదవ్ నక్కా నిర్మించగా.. నూతన దర్శకుడు నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో నేడు చిత్రయూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో

పద్మశ్రీ అవార్డ్ గ్రహీత డా.బ్రహ్మానందం మాట్లాడుతూ,'బ్రహ్మా ఆనందం' సినిమాను చూసిన వారంతా మా అబ్బాయి గురించే మాట్లాడుతున్నారు. మీ కన్నా.. మీ అబ్బాయి బాగా చేశాడని మెచ్చుకుంటూ ఉంటే తండ్రిగా నాకు చాలా సంతోషంగా అనిపించింది. కొత్త పాత్రలను చేయాలనే ఎప్పుడూ కోరుకుంటాను. నన్ను అభిమానించే ఆడియెన్స్‌కు ఏదైనా కొత్తగా అనిపించాలనే ఉద్దేశంలోనే సినిమాను చేస్తుంటాను. చాలా కాలం తరువాత ఓ మంచి సినిమాను, మంచి పాత్రను చేశాననే సంతృప్తి కలిగింది. ఆడియెన్స్‌ని థియేటర్లకు రప్పించే గొప్ప అంశాలేమీ ఇందులో లేవు. నేను, వెన్నెల కిషోర్, స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్, నా కొడుకు రాజా గౌతమ్‌లు మాత్రమే ఉన్నారు. మీరు చాలా రోజుల తరువాత కనిపిస్తున్నారు కదా? అందుకే థియేటర్లకు జనాలు వస్తున్నారు అని చాలా మంది చెబుతుంటే ఆనందంగా ఉంది. ఎప్పుడూ ఒకే రకమైన పాత్రలు కాకుండా రంగమార్తాండ లాంటి కారెక్టర్లు చేయాలని అనుకుంటున్నాను. డైరెక్టర్లే నన్ను కొత్తగా చూపించే ప్రయత్నం చేయాలి. నా మీద ప్రేమతో యంగ్ దర్శకులు వచ్చి.. ఒక్క రోజు పాత్ర ఉంది.. చేయండి సర్ అని అడుగుతుంటారు. అలా చేయడం వల్ల నాకు వచ్చిన నష్టం ఏమీ లేదు కదా?.. నేను ఆ పాత్ర చేస్తే వాళ్లకి ఉపయోగపడుతుంది కదా? అని నేను చిన్న పాత్రల్ని అయినా చేస్తున్నాను. నా కోసం ఇంత మంది థియేటర్‌కు వచ్చి సినిమా చూస్తున్నారు అని తెలిసి ఎంతో ఆనందమేస్తోంది అని అన్నారు.

హీరో రాజా గౌతమ్ మాట్లాడుతూ,'బ్రహ్మా ఆనందం' సినిమాను చూసిన వారంతా నా గురించి మాట్లాడుతున్నారు. మా నాన్న ఇంట్లోనూ నాతో పాటు సరదాగా ఉంటారు. స్క్రీన్ మీదకు వచ్చే సరికి మాత్రం చాలా సీరియస్‌గా ఉండేది. మా నాన్న ఎప్పుడూ కూడా మా మీద ఒత్తిడి పెంచలేదు. అలా ఎందుకు చేశావ్.. ఇలా ఎందుకు చేశావ్ అని కాకుండా.. అన్నీ మా నిర్ణయాలకే ఆయన వదిలేస్తుంటారు. మళ్లీ ఇప్పుడు రాహుల్‌తోనే ఓ సినిమాను చేస్తున్నాను. వైబ్ సినిమాలో మరింత కొత్తగా కనిపిస్తాను. మను తరువాత ధూత చేశాను. ఆ తరువాత బ్రేక్ అవుట్ చేశాను. మళ్లీ ఇప్పుడు ఈ మూవీని చేశాను. కంటిన్యూ పని అయితే చేస్తూనే ఉన్నాను. నేను పెట్టే ఎఫర్ట్స్‌ను మాత్రం నాన్న గమనిస్తూనే ఉంటారు అని అన్నారు.నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మాట్లాడుతూ,నేను నిర్మించిన గత చిత్రాలు మంచి మౌత్ టాక్‌తోనే హిట్ అయ్యాయి. ఈ మూవీకి మంచి మౌత్ టాక్ వచ్చింది. ఇప్పటి వరకు అన్ని చోట్లా షోలు ఫుల్ అవుతున్నాయి. మీడియా సహకారంతో ఇంకా ముందు వెళ్తుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

# హైదరాబాద్‌లో 'విశ్వంభర' చిరంజీవి ఇంట్రో సాంగ్ షూటింగ్



మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ సోషియో ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' సినిమా టీజర్ విడుదలైన తర్వాత హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి, ఈ సినిమా కోసం రూపొందించిన మెస్మరైజింగ్ వరల్డ్ కోసం ఓ అవగాహన కల్పించింది. ప్రతిష్టాత్మక యువి క్రియేషన్స్ బ్యానర్ పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ సినిమా గ్రేట్ విజువల్ వండర్‌గా రూపొందుతోంది.సినిమా ప్రొడక్షన్ పూర్తి కావస్తోంది, తాజా షెడ్యూల్‌లో చిరంజీవి ఇంట్రడక్షన్ సాంగ్ హైదరాబాద్ లోని శంకర్‌పల్లిలో ఒక అద్భుతమైన సెట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ పాట కోసం ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్ ఓ మ్యాసీవ్ సెట్‌ని రూపొందించారు.ఎంఎం కీరవాణి ఈ పాట కోసం పవర్ ఫుల్ మాస్ అంథమ్ కంపోజ్ చేయగా, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం రాశారు. ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ శోభి మాస్టర్ డ్యాన్స్ మూమెంట్స్‌ని పర్యవేక్షిస్తున్నారు. సాంగ్ షూట్ నుంచి విడుదలైన ఇమేజ్ చిరంజీవిని కూల్ అండ్ స్టైలిష్‌గా, షేడ్స్‌తో కారు దిగి షార్ప్ లుక్స్ తో ప్రజెంట్ చేస్తోంది. బ్లాక్‌బస్టర్ బింబిసారతో అద్భుతమైన అరంగేట్రం చేసిన దర్శకుడు వశిష్ట 'విశ్వంభర' కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. ఇది తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా భావిస్తాన్నారు. తన అభిమాన హీరో చిరంజీవితో కలిసి ఒక అద్భుతమైన ప్రపంచాన్ని సృష్టించారు, ఇది ఒక విజువల్ వండర్ అని హామీ ఇస్తోంది. అగ్రశ్రేణి విఎఫ్‌ఎస్ హైఆక్టేన్ యాక్షన్, ఎమోషన్స్ ఆకట్టుకునే డ్రామాను బ్లెండ్ చేస్తోంది. ఈ చిత్రంలో త్రిషకృష్ణన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు, కునాల్‌కపూర్ ఒక ముఖ్యమైన పాత్రను పోషించారు. సినిమాటోగ్రాఫర్ చోటా కె. నాయుడు అద్భుతమైన విజువల్స్ అందిస్తుండగా, లెజెండరీ ఎంఎం కీరవాణి ఈ ప్రాజెక్ట్‌కు సంగీతం సమకూరుస్తున్నారు.

# 'శంబాల' నుంచి అర్చన అయ్యర్ ఫస్ట్ లుక్ విడుదల..



విమర్శకుల ప్రశంసలు పొందిన కృష్ణమ్మ చిత్రంలో తన పాత్రతో అందరినీ ఆకట్టుకున్నారు అర్చన అయ్యర్. ప్రస్తుతం అర్చన అయ్యర్ సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్'లో ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం మేకర్లు ఈ చిత్రంలోని ఒక్కో క్యారెక్టర్‌ను రివీల్ చేస్తూ వస్తున్నారు. ఆది సాయికుమార్, స్వాసిక పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా అర్చన అయ్యర్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. దేవీ పాత్రలో అర్చన అయ్యర్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో అర్చన ఎరుపు చీరలో కనిపిస్తోంది. ఇంటెన్స్ ఎమోషన్స్‌ను పలికిస్తూ కనిపించింది. బ్యాక్ గ్రౌండ్‌లో పంట, గుడి, పక్షులు, దిష్టిబొమ్మ ఇలా అన్నీ కూడా చాలా క్యూరియాసిటీని పెంచేలా ఉన్నాయి. పోస్టర్లతోనే అందరిలోనూ ఆసక్తిని పెంచేస్తోంది చిత్రయూనిట్. యుగంధర్ ముని దర్శకత్వంలో షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రామిసింగ్ హీరో ఆది సాయికుమార్ జియో సైంటిస్ట్ పాత్రను పోషిస్తున్నారు. అత్యున్నత నిర్మాణం, సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో ఈ చిత్రం ఉండబోతోంది. ప్రత్యేకమైన కథ, గ్రిప్పింగ్ కథనం, హై స్టాండర్డ్స్ వీఎఫ్ఎక్స్‌తో ఆడియెన్స్‌కు గొప్ప అనుభూతిని అందించబోతున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది.

# 'బ్యూటీ' టీజర్ విడుదల..



వానరా సెల్యులాయిడ్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో ఆడియెన్స్‌ను మెప్పించబోతోంది. మైథలాజికల్ థ్రిల్లర్ త్రిబాణధారి బార్బారిక్ సినిమాతో త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. లవ్, యూత్ ఫుల్ ఎంటర్టైన్మెంట్‌ను అందించేందుకు మారుతి టీం ప్రొడక్ట్‌తో కలిసి బ్యూటీ చిత్రాన్ని నిర్మిస్తోంది. జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్, భలే ఉన్నాడే ఫేమ్ వర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు. అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కేఆర్ బన్సాల్ నిర్మించిన ఈ చిత్రంలో అంకిత్ కొయ్య,నీల ప్రాత ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాకు బి.ఎస్. రావు ఎగ్జిక్యూటివ్ నిర్మాత. రీసెంట్‌గా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ అందరిలోనూ ఈ సినిమా పట్ల ఆసక్తిని పెంచింది. ఇక వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ 'బ్యూటీ' బ్యూటీ టీజర్ మరింతగా ఆసక్తిని పెంచేసింది. బ్యూటీ టీజర్ ఎంతో బ్యూటీఫుల్‌గా, ఎంతో ప్లెజెంట్‌గా ఉంది. ఓ అందమైన ప్రేమ కథతో పాటు, మిడిల్ క్లాస్ ఎమోషన్స్‌ని కూడా చూపించబోతున్నా రనిపిస్తోంది. ఈ టీజర్‌లో అంకిత్ కొయ్య, నీల పాత్రలు.. తండ్రిగా నరేష్, తల్లిగా వాసుకి పాత్రల్ని కూడా చూపించారు.టీజర్ చూస్తుంటే ఓ స్కూటీ చుట్టూనే ఈ కథ తిరిగేలా ఉంది. స్కూటీ వచ్చాకా? ఏం జరుగుతుంది? అసలు హీరోయిన్ స్కూటీని ఎందుకు అడుగుతోంది..? ఆ స్కూటీ వచ్చాక హీరోయిన్‌లో వచ్చే మార్పులు ఏంటి? ఈ ప్రేమ కథలో ఎలాంటి ట్విస్టులు వస్తాయి.. అనే ఆసక్తికరమైన ప్రశ్నలు తలెత్తేలా టీజర్‌ను బ్యూటీఫుల్‌గా కట్ చేశారు. ఇక టీజర్‌లో విజువల్స్, ఆర్ఆర్ ఎంతో ఆహ్లాదకరంగా అనిపిస్తున్నాయి. లైఫ్‌లో నిన్ను ఇంకేం అడగను అనే డైలాగ్‌కు సినిమాలో చాలానే ఇంపార్టెన్స్ ఉందనిపిస్తోంది.

# 'హే చికితా' షూటింగ్ ప్రారంభం



అమరావతి మూవీ మేకర్స్, సుందరకాండ మోషన్ పిక్చర్స్ బ్యానర్ల పై ఎన్. అశోకఆర్ ఎన్ యస్, 'గరుడవేగ' అంజి కలిసి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న చిత్రం "హే చికితా". యువ దర్శకుడు ధన్‌రాజ్ లెక్కల, కథ, కథనం, దర్శకత్వంతో నూతన దర్శకుడుగా పరిచయం అవుతున్నాడు. ఈ చిత్రంలో వైఫ్ ఆఫ్ ఫేమ్ అబినవ్ మణికంట, దివిజ ప్రభాకర్, తన్మయి హీరో, హీరోయిన్లగా నటిస్తుండగా, 30సం. పృథ్వీ రాజ్, డైరెక్టర్ దేవి ప్రసాద్, ప్రభాకర్, డైరెక్టర్ వీర శంకర్, బలగం సుజాత, సాయినాయుడు, అశోక్‌వర్ధన్, నేత, సాయికౌశిక్, క్రాంతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇతర ముఖ్యమైన పాత్రలో మై విలేజ్ షో అంజి మామ, గంగవ్వ, రాజశేఖర్ నటిస్తున్నారు. ఈ మూవీ టైటిల్ ని డైరెక్టర్ అజయ్ భూపతి లాంచ్ చేశారు. అనుసూయ భరద్వాజ్, సాయిరాజేష్ ,వశిష్ట ఎన్ సింహా సోషల్ మీడియా వేదికగా రివిల్ చేశారు. అందరికీ వాలెంటైన్స్ డే విషెష్ తెలుపుతూ ఈ చిత్రం షూటింగ్ ఈ రోజు నుంచి ప్రారంభమైయింది. తెలంగాణ, ఆంధ్రాలోని పలు అద్భుతమైన లొకేషన్‌లో శర వేగంగా షూటింగ్ జరుపుకోనుంది. చరణ్ అర్జున్ అద్భుతమైన సంగీతాని అందించిన ఈ చిత్రానికి డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీగా 'గరుడవేగ' అంజి చేయునున్నారు. ఎడిటర్‌గా మధు పని చేస్తున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రవిందర్ బెక్కం. నటీనటులు: అబినవ్ మణికంట, దివిజ ప్రభాకర్, తన్మయి, 30సం. పృథ్వీ రాజ్, డైరెక్టర్ దేవి ప్రసాద్, ప్రభాకర్, డైరెక్టర్ వీరశంకర్, బలగం సుజాత, సాయి నాయుడు, అశోక్ వర్ధన్, నేత, సాయికౌశిక్, క్రాంతి, మై విలేజ్ షో అంజి మామ, గంగవ్వ, రాజశేఖర్ తదితరులు.



మృణాల్ ఠాకూర్

# ఘనంగా 'త్రికాల' ట్రైలర్ లాంచ్ ఈవెంట్..

రిత్విక్ వేట్సా సమర్పణలో రాధిక, శ్రీనివాస్ నిర్మాతలుగా శ్రీ సాయిదీప్ చాట్లా, వెంకట్ రమేష్ దాడి సహ నిర్మాతలుగా త్రికాల సినిమాను మణి తెల్లగూటి తెరకెక్కిస్తున్నారు. శ్రద్దా దాస్, మాస్టర్ మహేంద్రన్, అజయ్, సాహితి అవంచ, ఆమని, ప్రభాకర్, అంబటి అర్జున్, రౌడీ రోహిణి వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. 'త్రికాల' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను చిత్రయూనిట్ నేడు ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అజయ్ మాట్లాడుతూ, మణి నాకు రెండు, మూడేళ్ల క్రితం త్రికాల కథ చెప్పారు. బడ్జెట్ ఎక్కువ అయ్యేట్టుంది ఎలా చేస్తారో అనుకున్నా. ఇంత వరకు నాకు ఏం చూపించలేదు. నేరుగా ఇక్కడే ట్రైలర్‌ను చూశాను. అద్భుతంగా వచ్చింది. మహేంద్రన్ అందరి కంటే చాలా సీనియర్. మంచి చిత్రాన్ని తీశాం. క్వాలిటీ అద్భుతంగా ఉంది. ఈ సినిమాను అందరూ సపోర్ట్ చేయండి అని అన్నారు.అంబటి అర్జున్ మాట్లాడుతూ,త్రికాల ట్రైలర్ చూశాక అందరికీ ఈ మూవీ ఏంటో అర్థం అవుతుంది. మణి నమ్మకం మీద ఈ మూవీ కోసం నిర్మాతలు భారీగా ఖర్చు పెట్టారు. ఈ చిత్రం అద్భుతంగా వచ్చింది. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్ అని అన్నారు. మాస్టర్ మహేంద్రన్ మాట్లాడుతూ, మణి ఈ మూవీని అద్భుతంగా తీశాడు. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన మణికి థాంక్స్. అజయ్ చాలా మంచి యాక్టర్. ఆయన్నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. రవి వర్మతో పని చేయడం ఆనందంగా ఉంది. సాహితి



చాలా మంచి వ్యక్తి. శ్రద్దా దాస్ ప్రతీ విషయాన్ని ఎంతో నిశితంగా పరిశీలిస్తారు. మా సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. సమ్మర్‌లో మా సినిమా రాబోతోంది. అందరూ మా చిత్రాన్ని సపోర్ట్ చేయండి అని అన్నారు. రవివర్మ మాట్లాడుతూ. త్రికాల ట్రైలర్ చాలా బాగుంది. చిన్న పాత్రగా మొదలైనా సినిమా అంతా నన్ను వాడేశారు. సినిమా అద్భుతంగా వచ్చింది. మధ్యలో ఎన్ని సమస్యలు వచ్చినా కూడా చివరివరకు నిలబడి దర్శక, నిర్మాతలు సినిమాను నిలబెట్టారు. ఈ చిత్రానికి అందరి సపోర్ట్ ఉండాలి అని అన్నారు.

సాహితి మాట్లాడుతూ, త్రికాలలో నటించడం ఆనందంగా ఉంది. ఈ మూవీ ట్రైలర్ అద్భుతంగా వచ్చింది. సినిమా కూడా అంతే అద్భుతంగా ఉంటుంది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. థియేటర్లో మా సినిమాను చూసి ఆదరించండి అని అన్నారు.దర్శకుడు మణి మాట్లాడుతూ,అజయ్ ఈ కథను ముందుగా చెప్పాను. త్రికాల సినిమాటిక్ యూనివర్స్ అని ట్రైలర్‌లో పెట్టాం. అంబటి అర్జున్ ఒక్క రోజే షూటింగ్ చేశారు. అదేంటో ఫ్యూచర్‌లో తెలుస్తుంది. సాహితి పాత్రను ఎక్కువగా రివీల్ చేయకూడదని అనుకున్నా. రూప కారెక్టర్ సర్ ప్రైజింగ్‌గా ఉంటుంది. సెట్‌లో రవివర్మ ఎప్పుడూ ఇది జరుగుతుందా? అని కంగారు పడుతుండేవారు. మా నిర్మాతలు రాధిక, శ్రీనివాస్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డారు. అజయ్ మాకు ఈ ప్రయాణంలో అండగా నిలబడ్డారు. మా చిత్రం సమ్మర్‌లో రాబోతోందిఅన్నారు. నిర్మాత రాధిక మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లాలి అని, మన సూపర్ హీరోల్ని అందరికీ చూపించాలని త్రికాల సినిమాను తీశాం. బ్యాట్ మ్యాన్, సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్‌లా మన త్రికాల ఉంటుంది. టైంతో సంబంధం లేకుండా కాపాడేవాడే త్రికాల. ఇంకా త్రికాల గురించి తెలియాలంటే సినిమాను చూడాల్సిందే. మాకు మీడియా, ఆడియెన్స్ సపోర్ట్ ఇవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ, 'త్రికాల' మూవీకి సీజీ వర్క్ ఎక్కువగా అవసరం పడింది. అందుకే ఈ మూవీ లేట్ అవుతూ వచ్చింది. మన పురాణాల్లోనే హనుమాన్, భీమ్ వంటి సూపర్ హీరోలున్నారు. మనం ఓ ఫిక్షనల్ హీరోని సృష్టించాలని అనుకున్నాం. అలా పుట్టిందే ఈ త్రికాల. సమ్మర్‌లో ఈ మూవీని రిలీజ్ చేయబోతున్నామని అన్నారు.


# మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర' ప్రారంభం

ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా నిర్మాతలుగా నవ దళపతి సుధీర్ బాబు హీరోగా సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర' చిత్రం తెరకెక్కుతోంది. ఈ మూవీ పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో శనివారం నాడు జరిగాయి. ఈ కార్యక్రమానికి దర్శకుడు హరీష్ శంకర్, మైత్రీ నిర్మాత రవిశంకర్, దర్శకుడు వెంకీ అట్లూరి, దర్శకుడు మోహన ఇంద్రగంటి, శిల్పా శిరోధ్కర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

జీ స్టూడియోస్ సీఈవో ఉమేష్ కేఆర్ బన్సాల్ మాట్లాడుతూ,జీ స్టూడియోస్‌లో రూపొందుతోన్న జటాధర థ్రిల్లింగ్ సూపర్ నేచురల్‌గా ఉండబోతోంది. ఈ ప్రాజెక్ట్ కోసం మరోసారి ప్రేరణ అరోరాతో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. ప్రేక్షకులకు ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ని అందించే సినిమా ఇదిఅని అన్నారు.

జటాధర సినిమా కథ అనంత పద్మనాభ స్వామి ఆలయం చుట్టూ తిరుగుతుంది. అక్కడి సంపద, దాని చుట్టూ అల్లుకున్న వివాదాలు, నేపథ్యం, చరిత్ర ఇలా అనేక అంశాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. అక్కడి నిధిని మాత్రమే కాకుండా ఆలయ చరిత్ర, పురాణా కథల్ని కూడా చూపించబోతోన్నారు. ఈ సినిమాలో సుధీర్ బాబు కారెక్టర్ చాలా భిన్నంగా ఉండబోతోంది.

'జటాధర' యాక్షన్‌ప్యాక్డ్ ఎంటర్టైనర్‌గా ఆడియెన్స్ ముందుకు రానుంది. థ్రిల్లింగ్, మిస్టరీ అంశాలతో 'జటాధర'ను ఉత్కంఠభరితంగా ఉండేలా తెరకెక్కిస్తున్నారు. జటాధరలో నిధికోసం పోరాటంజరుగుతుంది. కానీ పోరాడాలంటే కొన్ని శాపాల్ని ఎదుర్కో వాల్సి ఉంటుంది. ఆ పోరాటం ఏంటి? ఈ శాపం ఏంటి? అని తెలియాలంటే ఇంకొన్ని నెలలు వేచి చూడాల్సిందే.



# మార్చి 7న సోనీ లివ్‌లోకి రాబోతోన్న 'రేఖా చిత్రమ్'



మలయాళ క్రైమ్, థ్రిల్లర్, మిస్టరీ చిత్రాలు ఎంత ఉత్కంఠగా సాగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రస్తుతం ఇలాంటి ఓ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'రేఖా చిత్రమ్' సోనీ లివ్‌లో రాబోతోంది. ఈ చిత్రానికి జోఫిన్ టి. చాకో దర్శకత్వం వహించారు. కావ్య ఫిల్మ్ కంపెనీపై వేణు కున్నప్పిల్లి నిర్మించిన ఈ చిత్రానికి థియేటర్లలో మంచి రెస్పాన్స్ వచ్చింది. మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 75 కోట్ల వసూళ్లను సాధించి రికార్డులు నెలకొల్పింది. మలక్కప్పర ప్రాంతంలో జరిగే ఘటనలు, పోలీసు ఇన్‌స్పెక్టర్ వివేక్‌ను కలవరపరిచే ఆత్మహత్య కేసు చుట్టూ ఈ కథ తిరుగుతుంది. అయితే ఆ కేసుని ఎంతకీ ఛేదించలేకపోతాడు. ఎటు వెళ్లినా కేసు ఓ కొలిక్కి రాదు. చివరకు ఈ కేసు. మరో కేసుకి లీడ్ ఇస్తుంది. సినిమా షూటింగ్, అందులో మిస్ అయిన ఓ వ్యక్తి.. పాతిపెట్టిన శవం దొరకడం వంటి ఘటనలతో ట్విస్టుల మీద ట్విస్టులు వస్తుంటాయి. గ్రిప్పింగ్ కథనం, ఊహించని మలుపులతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగే ఈ చిత్రం సోనీ లివ్‌లోకి మార్చి 7న రాబోతోంది. ఈ సందర్భంగా ఆసిఫ్ అలీ మాట్లాడుతూ, వివేక్ పాత్రకు జీవం పోయడం, ఆ కారెక్టర్‌కు న్యాయం చేయడం నాకు ఓ పెద్ద సవాలుగా అనిపించింది. ఇలాంటి పాత్రలు పోషించడం అంత సులభం కాదు. ప్రేక్షకుల అంచనాలు, ఊహకు అందకుండా ఈ చిత్రం సాగుతుంది. వాస్తవానికి, ఊహకు మధ్య ఆడియెన్స్ నిజాన్ని కనిపెట్టేందుకు ప్రయత్నిస్తూనే ఉంటారు. థియేటర్లలో మా సినిమాకు అద్భుతమైన స్పందన లభించింది. మార్చి 7న సోనీ లివ్‌లోకి మా చిత్రం రాబోతోంది. ఓటీటీ ఆడియెన్స్‌ని కూడా మా సినిమా మెప్పిస్తుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

## వాణిజ్యం

# బంగారం రుణాలపై కేంద్రం కొత్త రూల్స్

**ముంబై, ఫిబ్రవరి 16:** గోల్డ్ లోన్ చెల్లించలేని కారణంగా బ్యాంకులు ఇష్టారీతిన ప్రజల సొమ్మును వేలం వేయడానికి వీల్లేదని కేంద్రం ప్రకటన చేసింది. బంగారం వేలం వేసే విషయంలో బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు నిబంధనలు కచ్చితంగా పాటించాలని హెచ్చరించింది. కమర్షియల్ బ్యాంకులు సామాన్యుల సొమ్మును వేలం వేసే పక్షంలో కచ్చితంగా సమయంలో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు ఒకేలాంటి నియమాలుపాటించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ బ్యాంకులు ఆర్బీఐ పరిధిలోకి రాకున్నప్పటికీ బిడ్డింగ్ విషయంలో వీరు కచ్చితంగా నియమాలు పాటించాల్సి ఉంటుంది. ఇలా కస్టమర్లు తాకట్టు పెట్టిన బంగారం వేలం వేసే ముందు వారికి నోటీసులు పంపించాల్సి ఉంటుంది. ఆభరణాల లేదా ఎన్ ఎఫ్ బీసీ వేలానికి వెళ్లవలసివస్తుంది. కానీ దానిని కస్టమర్‌కు సరిగ్గా తెలియజేయాలి. ఈ ప్రక్రియలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. లేదంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ఆర్థిక శాఖ చర్యలు తీసుకుంటుంది. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలు, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు ఈ విషయంలో ఒకే విధమైన నిబంధనలను పాటించాల్సి ఉంటుంది.



ఆర్బీఐ నిబంధనలను పాటించి తీరాలనే రూల్స్ ఉన్నాయి. అయితే, కొందరు సాధారణ పాన్ షాపుల్లో తమ బంగారాన్ని తాకట్టు పెడుతుంటారు. అయితే వీరు ఎలాంటి రూల్స్ పాటించరు. కస్టమర్లకు గడువు ముగిసిన తర్వాత ఎలాంటి హెచ్చరికలు లేకుండా వారి బంగారాన్ని వేలం వేసేస్తుంటారు. ఇకపై ఎవరైనా ఇలా చేస్తున్నట్టు తేలితే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని కేంద్ర మంత్రి హెచ్చరించారు. లోక్ సభలో ప్రశ్నోత్తరాల సొమ్మును రుణ గ్రహీతలు తిరిగి చెల్లించడంలో విఫలమైతే బ్యాంకు

## 'ఇవి' స్కూటర్లదే హవా!

**ముంబై, ఫిబ్రవరి 16:** భారతీయ ద్విచక్ర వాహన మార్కెట్‌ను మోటర్ సైకిల్స్ విభాగంలో ఐసీఈ మోటార్ సైకిల్స్ శాసిస్తుంటే స్కూటర్ల విభాగాన్ని మాత్రం రెండేళ్ల నుంచి ఎలక్ట్రిక్ వాహనాలు శాసిస్తున్నాయి. ముఖ్యంగా యుటిలిటీ, విస్తృత శ్రేణి మోడల్స్‌పై పెరుగుతున్న ఆసక్తి నేపథ్యంలో ఈవీ స్కూటర్ల కొనుగోలును ఇష్టపడుతున్నారు. అయితే స్కూటర్ల వినియోగం విషయానికి వస్తే నిల్వ సామర్థ్యం వినియోగదారులు పరిశీలిస్తున్నారు. ప్రయాణ ప్రయోజనాల కోసం ఎలక్ట్రిక్ స్కూటర్‌లు అనువుగా ఉన్నా కుటుంబంతో బయటకు వెళ్లినప్పుడు వారి లగేజీ మెయిన్‌టెయిన్ చేయడానికి అండర్ సీట్ స్టోరేజీను కొనుగోలుదారులు చూస్తున్నారు. షాపింగ్ బ్యాగులు, ఇతర చిన్న బ్యాగులు, మొబైల్ ఫోన్ ఛార్జర్, ల్యాప్టాప్ మొదలైన వాటిని తీసుకెళ్లగల సామర్థ్యం ఉన్న స్కూటర్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా హెల్మెట్ సరిపోయేంత స్థలం ఉన్న స్కూటర్ల కోసం కొనుగోలుదారులు వెతుకుతున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్లో 30 లీటర్ల కంటే ఎక్కువ నిల్వ సామర్థ్యాన్ని అందించే ఎలక్ట్రిక్ స్కూటర్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఏథర్ 450 సిరీస్ ఎలక్ట్రిక్ స్కూటర్లతో విజయం సాధించిన తర్వాత ఏథర్‌కంపెనీ రిజ్టాను ఫ్యామిలీ స్కూటర్ పేరుతో రిచయం చేసింది. ఈ ఫ్యామిలీ స్కూటర్‌గురించి చెప్పుకుంటే ప్రాక్టికాలిటీ, యుటిలిటీ అంశాలు కొనుగోలు నిర్ణయాలలో కీలక పాత్ర పోషిస్తాయి. ఏథర్‌రిజ్టా 56 లీటర్ల భారీ నిల్వ సామర్థ్యాన్ని అందిస్తోంది. ఇందులో 34 లీటర్ల అండర్‌సీట్ స్టోరేజ్ ఉంటుంది, అయితే పెద్ద ఫ్రంట్ ఆప్రాన్ కూడా 22లీటర్ల నిల్వను అందిస్తుంది. ఆథర్ రిజ్టా ధర రూ.1.10 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఓలా ఎస్1 ప్రో ప్లస్ జెన్ 3 ఎలక్ట్రిక్ స్కూటర్ కొన్ని రోజుల క్రితం భారతదేశంలో లాంచ్ చేశారు. ఈ స్కూటర్ మెరుగైన పనితీరు, భద్రతా లక్షణాలతో ఆకట్టుకుంటుంది. ఓలా ఎస్1 ప్రో ప్లస్ 34 లీటర్ల అండర్ సీట్ స్టోరేజ్ సామర్థ్యాన్ని అందిస్తుంది. అలాగే ఈ ఎలక్ట్రిక్ వాహనం ముందు భాగంలో క్యూబీ హోల్స్‌తో రావడం వల్ల ఫోక్స్డ్ స్టోరేజ్ ఎంపికగా వస్తుంది. ఓలా ఎస్1 ప్రో ప్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.1.55 లక్షలు (ఎక్స్ షోరూమ్)గా ఉంది. బెంగళూరుకు చెందిన 'ఇవి' రివర్ ఇండీ ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక ప్రత్యేకమైన డిజైన్‌తో వస్తుంది.



## స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేలా ట్రాయ్ చర్యలు..

**ముంబై, ఫిబ్రవరి 16:** టెలికం వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి, అలాగే వినియోగదారుల భద్రతను పెంచడానికి టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నిబంధనలను సవరించింది. స్పామ్ కాల్స్ గుర్తింపును మెరుగుపరచడంతో పాటు టెలికం ఆపరేటర్లను జవాబుదారీగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ట్రాయ్ టెలికం కమర్షియల్ కమ్యూనికేషన్స్ కస్టమర్ ప్రిఫరెన్స్ రెగ్యులేషన్స్, 2018ను ఇటీవల సవరించారు. ముఖ్యంగా పది అంకెల ఫోన్ నెంబర్స్‌తో చేసే మోసాల అరికట్టేలా రూల్స్‌ను సవరించింది. ఈ సవరణలు నమోదుకాని టెలిమార్కెటర్ల (యూటీఎం)పై నిబంధనలను కఠినతరం చేస్తాయి. ముఖ్యంగా వినియోగదారుల ఫిర్యాదు మేరకు టెలికం కంపెనీలు వెంటనే చర్యలు తీసుకోవాల్సిందేనని ట్రాయ్ స్పష్టం చేసింది. ట్రాయ్ తాజా సవరణల ప్రకారం ప్రామాణిక 10 అంకెల మొబైల్ నంబర్ల ద్వారా వాణిజ్య వినియోగాన్ని పరిమితం చేసింది. టెలిమార్కెటర్లు నియమించిన నంబర్ల శ్రేణిని ఉపయోగించాల్సి ఉంటుంది. అలాగే '140' సిరీస్ ప్రమోషనల్ కాల్స్ కోసం, కొత్తగా కేటాయించిన '1600' సిరీస్ లావాదేవీలు, కాల్స్ సర్వీస్ కోసం ఉపయోగించాలి. అలాగే స్పామ్ కాల్స్‌కు వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసే ప్రక్రియను కూడా సరళీకరించారు. గతంలో



మూడు రోజుల్లోపు ఫిర్యాదు చేయాల్సి ఉంటే ఇప్పుడు దానిని ఏడు రోజులకు పెంచారు. గతంలో టెలికం ఆపరేటర్లు యూసీసీ ఫిర్యాదులపై 30 రోజుల్లోపు చర్య తీసుకోవాల్సి ఉండేది. ఇప్పుడు వారు 5 రోజుల్లోపు కచ్చితంగా ఫిర్యాదులను పరిష్కరించాలి. టెలికం కంపెనీలకు జరిమానా విధించే పరిమితిని ఏడు రోజుల్లో 10 ఫిర్యాదుల నుంచి 10 రోజుల్లోపుకేవలం ఐదు ఫిర్యాదులకు తగ్గించారు. ముఖ్యంగా టెలికం కంపెనీలు ఇప్పుడు వినియోగదారులు తమ మొబైల్ యాప్‌లు మరియు వెబ్‌సైట్‌లలో ఫిర్యాదునమోదు చేసే సౌకర్యాన్ని కూడా అందించాలని ట్రాయ్ స్పష్టం చేసింది.

## బీమాపై పెరుగుతున్న ధీమా..

**ముంబై, ఫిబ్రవరి 16:** ఇటీవల ఓ తెలుగు సినిమాలో చెప్పినట్టు రోడ్డు ప్రమాదం అంటే ఓ వ్యక్తి రోడ్డుపై పడడం కాదు. ఓ కుటుంబం రోడ్డున పడడం అని. ఇంటి పెద్ద లేకపోతే ఆ కుటుంబ పరిస్థితి ఎంత దుర్భరంగా ఉంటుందో? అందరికీ తెలుసు. ఇలాంటి సందర్భంలో వారికి భరోసా కల్పించేందుకు వివిధ బీమా పాలసీలు అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా వాహనం కొనుగోలు చేసినప్పుడే తప్పనిసరిగా ఇన్సూరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ క్లెయిమ్స్ చేసే వారి సంఖ్య పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. దేశంలో పెరిగిన డిజిటల్ విప్లవంతో మోటార్ బీమా విషయంలో ఆన్‌లైన్ క్లెయిమ్ సెటిల్మెంట్ పాలసీదారులకు అదనపు సౌకర్యాన్ని అందిస్తుంది. ఆన్‌లైన్ ప్రక్రియలో మీ స్మార్ట్‌ఫోన్‌లో కొన్ని క్లిక్‌లతో మీరు మీ వాహన ప్రమాద విషయాన్ని బీమా కంపెనీకు నివేదించవచ్చు. మీ వాహన, ప్రాణ నష్టం ఫోటోలు, మీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, మీ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చు. బీమా సంస్థలు కూడా మీ క్లెయిమ్ ను డిజిటల్‌గా ప్రాసెస్ చేస్తాయి. మిమ్మల్ని సమీపంలోని నెట్‌వర్క్ గ్యారేజీకి వెళ్లమని, మరమ్మతులు వెంటనే ప్రారంభించేలా బీమా కంపెనీలు ఇటీవల చర్యలు తీసుకుంటున్నాయి. భారత ప్రభుత్వం కూడా బీమా రంగంలో డిజిటలైజేషన్ ప్రయోజనాలను గుర్తించింది. 2024లో ఆన్‌లైన్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి అనేక నియంత్రణ కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. బీమా నియంత్రణ, అభివృద్ధి అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) బీమా సంస్థలు సజావుగా డిజిటల్ పరిష్కారాలను అందించాలని, వేగవంతమైన క్లెయిమ్ ప్రాసెసింగ్, కస్టమర్ సంతృప్తిని నిర్ధారించాలని మార్గదర్శకాలను రూపొందించింది. ఈ నిబంధనలు బీమా సంస్థలు డేటా విశ్లేషణలు, ఏఐ ఆధారిత సాధనాలను నష్ట అంచనా కోసం స్వీకరించడానికి, మానవ తప్పిదాలను మరింత తగ్గించడానికి మరియు పరిష్కారాలను వేగవంతం చేయడానికి ప్రోత్సహిస్తాయి. 2024లో మోటారు బీమాలో సంస్కరణలు సర్వే నివేదిక అందిన ఏడు రోజుల్లోపు క్లెయిమ్‌ల పరిష్కారాన్ని తప్పనిసరి చేయడంతో 24 గంటల్లోపు సర్వేయర్లను కేటాయించడం వంటివి ఉన్నాయి.



## నకిలీ కరెన్సీ ఉంటే ఇలా చేయాల్సిందే..లేదంటే ఏడేళ్ల జైలు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ఇటీవల ఢిల్లీ కోర్టు నకిలీ 2000 రూపాయల నోట్లను కలిగి ఉండడంతో పాటు ఉపయోగించిన ఇద్దరి వ్యక్తులకు శిక్ష ఖరారు చేసింది. ఐపీసీ సెక్షన్ 489 బి (నిజమైన, నకిలీ, నకిలీ కరెన్సీ నోట్లు, బ్యాంకు నోట్లను ఉపయోగించడం), సెక్షన్ 489 సి కింద కోర్టు చర్యలు తీసుకుంది. వీరిద్దరి నుంచి పోలీసులు 2000రూపాయల 29 నకిలీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ నోటును ముద్రించడం ఎంత నేరమో? అవి ఉన్నాయని తెలిసి వాటిని సైలెంట్‌గా చలామణి చేయడం కూడా అంతే నేరమని భారతీయ చట్టాల ద్వారా తెలుస్తుంది. భారతదేశంలో నకిలీ కరెన్సీని ఉపయోగించడం, తయారు చేయడం, చలామణి చేయడం లేదా కలిగి ఉండటం వంటి వాటిని తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తారు. నకిలీ నోటు తయారు చేసినా, చలామణి చేసినా భారత శిక్షాస్మృతి (ఐపీసీ) ప్రకారం పలు శిక్షలను విధించడంతో పాటు జరిమానా కూడా కట్టాల్సి ఉంటుంది. ఐపీసీ లోని సెక్షన్ 489 ఏ ప్రకారం నకిలీ నోట్లను తయారు చేస్తే జీవిత ఖైదు, 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. అలాగే సెక్షన్ 489 బీ ప్రకారం నకిలీ నోట్లను ఉపయోగించడం లేదా చలామణి చేయడానికి ప్రయత్నించినా జీవిత ఖైదు, 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. సెక్షన్ 489 సీపీ నకిలీ నోట్లు అని తెలిసి ఎవరైనా వ్యక్తి వాటిని వారి దగ్గరే ఉంచుకుంటే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. అలాగే సెక్షన్ 489డీ ప్రకారం నకిలీ నోట్లను ముద్రించడానికి పరికరాలు లేదా ప్లేట్లను తయారు చేయడం లేదా కలిగి ఉంటే దీనికి జీవిత ఖైదు లేదా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. అయితే సెక్షన్ 489 ఈ నిజమైన కరెన్సీ నోట్లను పోలిన ప్రకటనలు, పత్రాలు లేదా సామగ్రిని ముద్రిస్తే దీనికి 6 నెలల వరకు జైలు శిక్ష, జరిమానా రెండూ విధించవచ్చు. దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో నకిలీ నోట్లను ఉపయోగిస్తుంటే ఉగ్రవాద నిరోధక



చట్టాల (యుఎపిఎ, పిఎంఎల్ఎ) కింద కూడా చర్యలు తీసుకోవచ్చు. నకిలీ కరెన్సీకి సంబంధించిన కేసులను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)చట్టం, 1934 కింద దర్యాప్తు చేయవచ్చు. అనుకోకుండా మీ దగ్గర ఉన్న సొమ్ములో నకిలీ నోట్ వస్తే వెంటనే సమీపంలోని బ్యాంకు లేదా పోలీసులకు తెలియ జేయాల్సి ఉంటుంది. నకిలీ నోటును మరెవరికీ ఇవ్వడం, ఉపయోగించడం మానుకోవాలి. ఎందుకంటే ఇది కూడా నేరం. బ్యాంకు ఆ నకిలీ నోటును స్వాధీనం చేసుకుని పోలీసులకు, ఆర్‌బీఐకు తెలియజేస్తుంది.





## హాకీ ఫెడరేషన్ ప్రో లీగ్‌లో..

# ఇంగ్లండ్‌పై అమ్మాయిలు గెలుపు

### స్పెయిన్ చేతిలో ఓడిన అబ్బాయిలు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఎఫ్ఐహెచ్) మహిళల ప్రొ లీగ్‌లో భారత్ అమ్మాయిలు అదరగొట్టగా, పురుషుల ప్రొలీగ్‌లో భారత్ అబ్బాయిలు పేలవ ప్రదర్శన చేశారు. దీంతో హోరా హోరీ పోరులో అమ్మాయిలు విజయం సాధించగా, అబ్బాయిలు పరాజయం పాలయ్యారు. ఎఫ్ఐహెచ్ మహిళల ప్రొలీగ్‌లో భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. భారత అంచె పోటీల్లో భాగంగా భువనేశ్వర్‌లో హోరాహోరీగా సాగిన తొలి పోరులో భారత్ 3-2 పాయింట్ల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. కళింగ స్టేడియంలో జరిగిన పోరులో తమకన్నా మెరుగైన ర్యాంక్ ఉన్న ఇంగ్లండ్ జట్టుపై భారత్ స్ఫూర్తిదాయకమైన ప్రదర్శన కనబర్చింది. భారత్ తరఫున వైష్ణవి (6వ నిమిషంలో), దీపిక (25వ నిముషంలో) నవ్నీత్ కౌర్ (59వ నిముషంలో) తలా ఒక గోల్ చేశారు. వైష్ణవి, దీపిక పెనాల్టీ కార్నర్లను గోల్స్‌గా మలచగా, ఆట ఆఖరి నిమిషంలో అదిరిపోయే ఫీల్డ్ గోల్‌తో నవనీత్ జట్టుకు విజయాన్ని అందించింది. ఇంగ్లండ్ తరఫున డార్సీ బౌర్నె (12వ నిమిషంలో), ఫియానా క్రాక్లెస్ (58వ నిముషంలో) చెరో గోల్ కొట్టారు. ఎఫ్ఐహెచ్ ర్యాంకింగ్స్‌లో తొమ్మిదో స్థానంలో ఉన్న భారత్ వైష్ణవి గోల్‌తో తొలి క్వార్టర్లోనే ఖాతా తెరిచింది. అయితే కాసేపటికే ఏడో ర్యాంక్‌లో ఉన్న ఇంగ్లండ్ స్కోరు సమం చేసింది. రెండో క్వార్టర్లో దీపిక గోల్‌తో ఆధిక్యంలోకి వెళ్లిన భారత్ సునాయాసంగానే మ్యాచ్ గెలిచేలా కనిపించింది. ఈ క్రమంలో గోల్‌కీపర్ సవిత పూనియా కొన్ని చక్కటి సేవ్‌లతో ప్రత్యర్థికి స్కోరు చేసే అవకాశం ఇవ్వలేదు. చివర్లో ఇంగ్లండ్ స్కోరు సమం చేసినా, నిమిషం వ్యవధి లోనే మరో గోల్ కొట్టిన భారత్ విజయం సాధించింది. ఇక పురుషుల ప్రొ లీగ్ అంచె పోటీల్లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో హర్మన్ ప్రీత్ సింగ్ సారథ్యంలోని భారత్ 1-3 గోల్స్ తేడాతో స్పెయిన్ చేతిలో ఓడింది. దీంతో 2024 పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక పోరులో భారత జట్టు చేతిలో ఎదురైన పరాజయానికి స్పెయిన్ బదులు తీర్చుకున్నట్లయింది. భారత్ తరఫున సుఖ్‌జీత్ సింగ్ (25వ నిమిషంలో) ఏకైక గోల్ సాధించాడు. స్పెయిన్ తరఫున బోర్జా లాకల్లె (28వ నిమిషంలో), ఇగ్నాషియా కొబొస్ (38వ నిముషంలో), బ్రూనో అవిలా (56వ నిముషంలో) తలా ఒక గోల్ చేశారు. భారత జట్టు పదే పదే దాడులు చేసినా స్పెయిన్ రక్షణ పంక్తి సమర్థవంతంగా అడ్డుకుంది. తొలి క్వార్టర్లో ఇరు జట్లు ఎంత ప్రత్నించినా గోల్ చేయలేకపోయాయి. రెండో క్వార్టర్‌ను ఇరు జట్లు మరింత దూకుడుగా ప్రారంభించాయి. ఈ క్రమంలో సుఖ్‌జీత్ సింగ్ గోల్‌తో భారత్ ఆధిక్యంలోకి వెళ్లగా, మూడు నిమిషాల వ్యవధిలోనే గోల్ కొట్టిన స్పెయన్ స్కోరు సమం చేసింది. ఆ తర్వాత వరుసగా రెండు క్వార్టర్స్ లో ఒక్కో గోల్ బాదిన స్పెయిన్ మ్యాచ్‌ను చేజిక్కించుకుంది.



## ఇండియన్ సూపర్ లీగ్‌లో..

# చెన్నై రెండో విజయం

### 2-1తో పంజాబ్ చిత్తు

**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో చెన్నైయిన్ ఫుట్బాల్ క్లబ్ (ఎఫ్సీ) వరుసగా రెండో విజయం నమోదు చేసుకుంది. చెన్నైలో జరిగిన ఈ పోరులో చెన్నైయిన్ ఎఫ్సీ 2-1 గోల్స్ తేడాతో పంజాబ్ ఎఫ్సీపై విజయం సాధించింది. చెన్నైయిన్ జట్టు తరఫున విల్మార్ జోర్డాన్ గిల్ (19వ నిమిషంలో), డానియల్ చిమ చుకువా (84వ నిమిషంలో) చెరో గోల్ చేశారు. పంజాబ్ జట్టు తరఫున లూకా మాజ్సెన్ (48వ నిమిషంలో) ఏకైక గోల్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు చెరో 12 షాట్లు ఆడాయి. అందులో ఐదేసిసార్లు ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై దాడి చేశాయి. అయితే మ్యాచ్ ఆరంభంలోనే జోర్డాన్ గిల్ గోల్‌తోచెన్నైయిన్‌జట్టు ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత పంజాబ్ జట్టు స్కోరు సమం చేసినా మ్యాచ్ మరికాసేపట్లో ముగుస్తుందనగా, చెన్నైయిన్ మరో గోల్‌తో విజయం సాధించింది. తాజా సీజన్లో 21 మ్యాచ్‌లు ఆడిన చెన్నైయిన్ 6 విజయాలు, 9 పరాజయాలు, 6 డ్రాలతో 24 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో 10వ స్థానంలో ఉంది. మరో మ్యాచ్ మోహన్ బగాన్ జట్టు 3-0 గోల్స్ తేడాతో కేరళా బ్లాస్టర్స్‌పై గెలుపొందింది. జేమీ మెక్లారెన్ (18వ, 40వ నిమిషాల్లో) డబుల్ గోల్స్‌తో విజృంభించగా, అల్బర్టో రోడ్రిగో డ్రిజ్ (66వ నిమిషంలో) మరో గోల్ సాధించాడు. తాజా సీజన్‌లో 21 మ్యాచ్‌లు ఆడిన మోహన్ బగాన్ జట్టు 15 విజయాలు, 2 పరాజయాలు, 4 డ్రాలతో 49 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక టాప్‌లో సాగుతోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.